అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 19-7-2023



మోడీకి తప్పు.. ప్రజలకు ప్రగతి లేదు

- ఆయన్ని మళ్లీ గెలిపిస్తే దేశం నాశనమే..: అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు విజయ రాఘవన్

వివరాలు 5లో..

సంపుటి : 9 | సంచిక : 199 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50



దేశం కోసం..



బెంగళూరు సమావేశానికి హాజరైన పార్టీల మధ్య ఉన్న లౌకిక ప్రత్యామ్నాయ అవగాహన ఏదైతే ఉందో అది ఇండియా (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్)గా రూపుదిద్దుకుంది. ఇది ప్రధానమైనది. రాజ్యాంగ లౌకిక, ప్రజాతంత్ర లక్షణాలను దెబ్బతీసేందుకు మోడీ సర్కార్ పాల్పడుతున్న వినాశకర చర్యల నుంచి దేశాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ అధికారం నుంచి బీజేపీని గద్దె దించాల్సిందే. ఈ దిశగా అన్ని పార్టీలూ సహకరించుకోవాలని సమావేశంలో నిర్ణయించాం. - సీతారాం ఏచూరి

భారత్ గొంతు కోసం జరుగుతున్న పోరాటం



" ఇండియా అనే భావనపై దాడి జరుగుతోంది. కోట్లాది మంది భారతీయుల నుంచి ఇండియా గొంతును లాక్కొని నరేంద్ర మోడీ సన్నిహితులైన కొంతమంది వ్యాపారులకు అప్పగిస్తున్నారు. ఇది భారత్ గొంతు కోసం జరుగుతున్న పోరాటం. అందుకే ఇండియా పేరును ఖరారు చేశాం. ఎన్‌డీఏ వర్సెస్ ఇండియా, నరేంద్ర మోడీ వర్సెస్ ఇండియా, ఇండియా వర్సెస్ బీజేపీ సిద్ధాంతం మధ్య పోరాటం ఇది. ఒక సమూహంగా తాము భారత రాజ్యాంగాన్ని, ప్రజల గొంతును పరిరక్షిస్తున్నాం. భారత్ అనే భావనకు ఎదురు నిలబడితే ఎవరు గెలుస్తారో మనందరికీ తెలుసు" . దేశం పట్ల మన దృక్పథాన్ని వివరించే ఒక 'యాక్షన్ ప్లాన్'తో ముందుకు రావాలని మేము నిర్ణయం తీసుకున్నాం. నిరుద్యోగం విస్తరిస్తోంది. ధరలు పెరుగుతున్నాయి. దీని గురించే మా పోరాటం. భారతదేశ ఆలోచనను రక్షించడానికి సర్వశక్తులు ఒడ్డుతాం. వారు మన దేశంపై దాడి చేస్తున్నారు. దేశ సంపద కొందరి చేతుల్లోకి వెళుతోంది. "ఈ పోరాటం కేంద్రం, ప్రతిపక్షాల మధ్య కాదు. ఇది అణచివేయబడుతున్న భారతదేశం గొంతు కోసం జరుగుతున్న పోరాటం. అందుకే మేము ఇండియా పేరును ఎంచుకున్నాం" - రాహుల్ గాంధీ

I	ఇండియన్
N	నేషనల్
D	డెవలప్‌మెంటల్
I	ఇన్‌క్లూజివ్
A	అలయెన్స్

ఇండియా

ప్రతిపక్షాల కూటమి పేరు ఇదే...

- 26 పార్టీల ఏకగ్రీవ నిర్ణయం
- ముంబయిలో తదుపరి భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఒకే వేదికపైకి వచ్చిన ప్రతిపక్ష పార్టీలు తమ నూతన కూటమికి భారత జాతీయ అభివృద్ధి సమష్టి కూటమి ('ఇండియా') అనే పేరు ఖరారు చేశాయి. ఐ - ఇండియన్, ఎన్ - నేషనల్, డి - డెవలప్‌మెంట్, ఐ - ఇన్‌క్లూజివ్, ఎ - అలయెన్స్ (ఐఎన్‌డీఐఏ)గా వర్ణించాయి. బెంగళూరులో రెండు రోజుల పాటు జరిగిన ప్రతిపక్షాల సమావేశం మంగళవారం ముగిసింది. కూటమి పేరును ఇండియాగా 26 ప్రతిపక్ష పార్టీలు ఏకగ్రీవంగా నిర్ణయించాయి.

ఈ సమావేశంలో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఆప్, జేడీయూ, సీపీఐ(ఎం), సీపీఐ, ఆర్జేడీ, జేఎంఎం, ఎన్సీపీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), సమాజ్‌వాదీ పార్టీ, ఆర్ఎల్‌డీ, అప్నాదళ్ (కే), నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఆర్ఎస్‌పీ, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, ఎండీఎంకే, వీసీకే, కేఎండీకే, ఎంఎంకే, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస్ (ఎం), కేరళ కాంగ్రెస్ (జోసఫ్) పార్టీలు పాల్గొన్నాయి. అనంతరం ఏర్పాటు ...5లో

ఎన్డీఏ.. ఇండియాను చాలెంజ్ చేయగలదా?



మా కూటమిని ఇండియా అని పిలుస్తాం. ఇంగ్లీష్‌లో ఇండియా, భారత్ అని పిలవొచ్చు. ఎన్డీఏ, ఇండియా కూటమిని సవాలు చేయగలదా? మాతృభూమిని తాము ప్రేమిస్తాం. ఈ దేశ భక్తులం మేమే. దేశం కోసం, ప్రపంచం కోసం, రైతుల కోసం, అందరి కోసం ఉన్నాం. హిందూవులు, దళితులు, మైనార్టీలు, రైతులు, బెంగాల్, మణిపూర్‌కు బీజేపీతో ముప్పు పొంచి ఉన్నది. ప్రభుత్వాలను కొనడం, అమ్మడే బీజేపీ పని . -మమతా బెనర్జీ

ఉమ్మడి తీర్మానం

కుల గణనను అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. సమావేశ అనంతరం 26 పార్టీలు 'సామూహిక్ సంకల్ప్ (ఉమ్మడి తీర్మానం) విడుదల చేశాయి. "సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం చేయాలి. మొదటి దశగా, కుల గణనను అమలు చేయాలి" అని పార్టీలు తమ తీర్మానాన్ని "ఒ స్వరంతో" ఆమోదించాయి. "మైనారిటీలపై ద్వేషం, హింస" అలాగే "మహిళలు, దళితులు, గిరిజనులు, కాశ్మీరీ పండిట్లపై పెరుగుతున్న నేరాలను" ఓడించేందుకు తాము కలిసి ఒక వేదికపైకి వచ్చామని తీర్మానంలో ప్రతిపక్ష పార్టీలు నొక్కి చెప్పాయి. రాజ్యాంగంలో పొందుపరిచిన భారతదేశ ఆలోచనను కాపాడేందుకు పార్టీలు తమ దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశాయి. 'మన గణతంత్ర స్వరూపంపై బీజేపీ క్రమపద్ధతిలో తీవ్రంగా దాడి చేస్తోంది. దేశ చరిత్రలో మనం అత్యంత కీలకమైన దశలో ఉన్నాము. భారత రాజ్యాంగ పునాది స్తంభాలైన లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమాధికారం, సామాజిక న్యాయం, సమాఖ్యవాదం ఒక పద్ధతి ప్రకారంగా, భయానకంగా అణగదొక్కబడుతున్నాయి" అని విమర్శించాయి.

నవ భారతం కోసమే..



తొమ్మిదేండ్ల కితం భారతీయులు నరేంద్ర మోడీకి ఓటేయడంతో దేశానికి సేవ చేసే అవకాశం వచ్చింది. అయితే ఈ తొమ్మిదేండ్లలో ఒక్క రంగం కూడా పురోగతి సాధించలేదు. ఈ 26 పార్టీలు నవ భారతం కోసం కలలు కంటున్నాయి. - కేజ్రీవాల్

పీఎం పదవిపై కాంగ్రెస్‌కు ఆసక్తి లేదు



ప్రధాన మంత్రి పదవిపై కాంగ్రెస్ పార్టీకి ఆసక్తి లేదు. భారత దేశ ఆత్మ, రాజ్యాంగం, లౌకికవాదం, సాంఘిక న్యాయం, ప్రజాస్వామ్యాలను పరిరక్షించడంపై మాత్రమే మా పార్టీకి మక్కువ. రాష్ట్ర స్థాయిలో తమ మధ్య విభేదాలు ఉన్నాయి. అవి అధిగమించలేనంత పెద్ద విభేదాలు కావు. ప్రజలను కాపాడటం కోసం వాటిని పక్కన పెట్టవచ్చు. ఈ సమావేశానికి హాజరైన 26 పార్టీలకు తగినంత రాజకీయ బలం ఉన్నది. 11 రాష్ట్రాల్లో ఈ పార్టీలు అధికారంలో ఉన్నాయి. - ఖర్గే

పస్తుల్లో.. మిషన్ భగీరథ కార్మికులు

4 నెలలుగా జీతాల్లేవు

- పీఎఫ్, ఈఎస్ఐ, బీమా పట్టవు
- అడుగడుగునా శ్రమ దోపిడే..
- నేడు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముట్టడి



ప్రజల దాహార్తి తీర్చేందుకు మిషన్ భగీరథ కార్మికులు పస్తులుండీ పని చేస్తున్నారు. నాలుగు నెలలుగా ప్రభుత్వం జీతాలివ్వట్లేదు. రాత్రింబవళ్లూ పనిచేస్తున్నా పట్టుమని రూ.10వేల జీతమియ్యట్లేదు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ప్రమాద బీమా వంటి సదుపాయాలేవీలేవు. పండుగ రోజూ పనిచేయాల్సిందే.. లేదంటే జీతం కోత. ఏజెన్సీలు, ప్రభుత్వం కలిసి కార్మికుల్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలివ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పోరుబాట పట్టారు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటింటికీ రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలలు, రైతు వేదికలు, శ్మశానవాటికలకు కూడా మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేస్తున్నారు. నీటి శుద్ధి కేంద్రాల నుంచి పైప్‌లైన్ల ద్వారా ఓహెచ్‌ఆర్ఎస్ ట్యాంకులకు, అక్కడి నుంచి నల్లాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. నీటి శుద్ధి అయినప్పటి నుంచి నల్లాలకు సరఫరా అయ్యే వరకు కార్మికులదే కష్టం. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్మికులు వివిధ ...11లో

"నా లాంటి పరిస్థితి మరో కుటుంబానికి రాకూడదు'

"నా లాంటి పరిస్థితి మరో కుటుంబానికి రాకూడదు' ఇదీ..! మిషన్ భగీరథ కాంట్రాక్టు ఉద్యోగి పుష్పలత రాసిన సుసైడ్ నోట్ సారం. నల్గొండ జిల్లా పానగల్ నీటి శుద్ధి కేంద్రంలో పుష్పలత భర్త మహేష్ కాంట్రాక్టు కార్మికుడిగా పని చేశాడు. సరిపడా జీతం రాక, ఇచ్చే కొద్దిపాటి జీతమైనా నెలనెలా చేతికందక అప్పుల పాలయ్యాడు. కుటుంబం గడవడమే కష్టంగా మారడంతో అతను 2020 మార్చిలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. దాంతో మహేష్ పనిచేసిన ప్లాంట్‌లోనే పుష్పలతకు ఉద్యోగం ఇచ్చారు. ఆమెకు కూడా జీతం చాలకపోవడం, రెగ్యులర్‌గా రాకపోవడం, అనారోగ్యం పాలవ్వడంతో అప్పులు పెరిగి ఆత్మహత్య చేసుకుంది. ఇలా నాలుగేండ్లలో 8 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులందరిదీ ఇదే దయనీయమైన పరిస్థితి.



అంతా మోడీనే..

గజ మాలలు, గ్రూప్ ఫోటోలతో ఎన్డీఏ భేటీ

- 38 పార్టీలు హాజరు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

"పేరుకే ఎన్డీఏ భేటీ. అంతా మోడీయే... మోడీకి గజ మాల.... ఆయనను సత్కరించడంలోనే నేతలు తలమునకలు... ఆయనే నాయకుడు. అక్కడ ఎన్డీఏ కన్వీనర్ ఎవరో ఎవరికీ తెలియదు. అందరూ గ్రూప్ ఫోటో దిగారు" . బీజేపీ నేతృత్వంలోని ...5లో

అడ్డంగా చిక్కాడు...

సెక్స్ సంభాషణ చేస్తూ దొరికిపోయిన బీజేపీ నేత సోమయ్య

- మరాఠీ న్యూస్ ఛానల్‌లో వైరల్



న్యూఢిల్లీ : చెప్పేవి శ్రీరంగ నీతులు దూరేది...గుడిసెలు అన్న చందంగా ఉంది బీజేపీ నేతల తీరు. నైతికత, భారతీయత, సంస్కృతీ సంప్రదాయాల గురించి నిత్యం సుద్దులు చెప్పే ఆ పార్టీ నాయకులు ఆచరణలో ...11లో

గెస్ట్ లెక్చరర్లకు నిరాశ!

పాత వారిని కొనసాగించని ఇంటర్ విద్యాశాఖ

- కొత్తగా నియామకాలకు నోటిఫికేషన్ జారీ
- అర్హులందరూ దరఖాస్తు చేసేందుకు అవకాశం
- నేడు డీఐఈవో ఖాళీల జాబితా వెల్లడి
- ఈ నెల 24న దరఖాస్తులకు చివరి తేది



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత విద్యాసంవత్సరంలో పనిచేసిన గెస్ట్ లెక్చరర్లకు ఇంటర్ విద్యాశాఖ షాక్ ఇచ్చింది. ప్రస్తుత విద్యాసంవత్సరం (2023-24)లో వారిని కొనసాగించేందుకు నిరాకరించింది. కొత్తగా గెస్ట్ లెక్చరర్ల నియామకం కోసం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. దీంతో గతేడాది పనిచేసిన వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలోనూ గతంలో పనిచేసిన వారినే కొనసాగించాలని ఇంటర్ విద్యాశాఖను కోరుతున్నారు. అయితే హైకోర్టు ఆదేశాల ప్రకారం పాత వారిని నేరుగా కొనసాగించే అవకాశం లేదు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 2,255 మంది కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్ల పునరుద్ధరకు సంబంధించి ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ఈనెల ఏడో తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. వారిలో 449 మంది కాంట్రాక్టు, ముగ్గురు మినిమం టైంస్కేల్, 97 మంది పార్ట్‌టైం, ...5లో

బ్రిజ్ భూషణ్‌కు తాత్కాలిక బెయిలు


- రూ.25 వేల పూచీకత్తుతో ఢిల్లీకోర్టు మంజూరు
- పక్షపాతంగా వ్యవహరిస్తోన్న విచారణ కమిటీ : మహిళా రెజ్లర్లు



వివరాలు 11లో..

కేరళ మాజీ సీఎం ఊమెన్ చాందీ కన్నుమూత

- అనారోగ్యంతో చికిత్సపొందుతూ..


(ఫైల్)

బెంగళూరు: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ కన్నుమూశారు. 79 ఏండ్ల ఆయన గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. దీంతో బెంగళూరులోని ఓ ...11లో

మా గోస వినండి

మంత్రులు, ఎమ్మెల్యేలకు జీపీ కార్మికుల మొర

- క్యాంపు కార్యాలయాల ముట్టడి
- వర్షంలోనే భారీ నిరసన ర్యాలీలు
- పలుచోట్ల కార్మికులు, నేతల అరెస్ట్



నవతెలంగాణ- విలేకరులు

తమ సమస్యలు పరిష్కరించాలని, జీతాలు పెంచాలని.. సీఎం హామీని అమలు చేయాలంటూ 13 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించారు. తమ మొర ఆలకించాలని విన్నవించారు. ఈ సందర్భంగా పలుచోట్ల పోలీసులు కార్మికులు, సీఐటీయూ నాయకులను అరెస్టు చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించారు. జిల్లా పరిషత్ గ్రౌండ్‌లో నుంచి మంత్రి క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ...11లో

రాష్ట్రాలకు షాక్!

పేదల గృహాల కేటాయింపును రద్దు చేసిన కేంద్రం

- పీఎంఏవై-జే ఇండ్లన్నీ యూపీకే మళ్లింపు



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (పీఎంఏవై-జే) పథకం కింద పలు రాష్ట్రాలకు జరిపిన గృహ కేటాయింపులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. పన్నెండు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు జరిపిన 1.44 లక్షల గృహ కేటాయింపులను ఉపసంహరించుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది. పైగా వాటన్నింటినీ ఉత్తరప్రదేశ్‌కు అదనంగా కేటాయించింది. రాజకీయ ప్రయోజనాల కోసం లోక్‌సభ ఎన్నికలకు ముందే... అంటే 2024 మార్చి నాటికి ఈ పథకం కింద వివిధ రాష్ట్రాలలో పేదలకు 2.95 కోట్ల నివాస గృహాలు నిర్మించి ఇవ్వాలని మోడీ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే గడువు తేదీ అయిన జూన్ 30 లోగా నివాస గృహాలను మంజూరు చేయడంలో విఫలమయ్యాయన్న సాకు చూపి ఆయా రాష్ట్రాలకు జరిపిన కేటాయింపులను రద్దు చేసి ఆ నిధులన్నీ యూపీకి మళ్లించింది. పథకాన్ని పర్యవేక్షిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ విషయాన్ని ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు తెలియజేసింది. గుజరాత్, త్రిపుర, ఒడిషా, సిక్కిం, మేఘాలయ, మహారాష్ట్ర, అస్సాం, నాగాలాండ్, మిజోరం, తమిళనాడు, అండమాన్ నికోబార్ దీవులు, ...5లో

ప్లాస్టిక్‌పై జీఎస్‌టీని తగ్గించండి

- రాష్ట్ర ప్రభుత్వానికి పరిశ్రమల యాజమానుల సంఘం విజ్ఞప్తి
- డిసెంబర్ నుంచి ప్రోత్సాహకాలందిస్తాం : జయేష్ రంజన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్లాస్టిక్‌పై జీఎస్‌టీని 18శాతం నుంచి 12శాతానికి తగ్గించాలని తెలంగాణ, ఆంధ్రా ప్లాస్టిక్ తయారుదారుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేషన్ రంజన్ దృష్టికి ఈ విషయాన్ని ఆ సంఘం ప్రతినిధులు తీసుకెళ్లారు. ఈ విషయంపై ప్రభుత్వం తో చర్చించాలని సూచించారు. ఆగస్టులో హైటెక్స్‌లో జరగనున్న ఎక్స్‌పో కోసం సోమవారం రాత్రి ఐటీసీ కాకతీయలో పరిశ్రమల యజమానులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మ్యాను ఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఏఐపీఎంఏ) సౌత్ వైస్ ప్రెసిడెంట్ అనిల్‌రెడ్డి వెన్నమ్ మాట్లాడుతూ జీఎస్‌టీ తగ్గించాలని కోరారు. అనేక కారణాల వల్ల ప్లాస్టిక్ పరిశ్రమ తీవ్ర ఒత్తిడికి గురవుతన్నదన్నారు. అధిక పోటీ కారణంగా ప్లాస్టిక్ పరిశ్రమ చాలా తక్కువ మార్జిన్లతో నడుస్తున్నదని తెలిపారు. ఈ రంగంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయని, జీఎస్టీ అధిక రేటు వల్ల పెనుదెబ్బ పడుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ప్లాస్టిక్ పరిశ్రమ ఆహార ఉత్పత్తుల ప్యాకేజింగ్, గృహోపకరణాలు, భోజనం, టిఫిన్, పెన్సిల్ బాక్సుల వంటి రోజువారీ అవసరాలను అందిస్తున్నదని తెలిపారు. స్పందించిన జయేష్‌రంజన్ మాట్లాడుతూ జీఎస్‌టి కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావుతో ఈ విషయాన్ని చర్చిస్తానని హామీనిచ్చారు.

22, 23 తేదీల్లో బాహుబలి లాంటి ఎగ్జిబిషన్

- 100శాతం ప్లాస్టిక్ ఫ్రీ ప్రదర్శన
- సందర్శకులకు 5వేలకుపైగా మొక్కలు పంపిణీ : ప్రముఖ డిజైనర్ అస్మితా మార్వా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో (సిగ్నేచర్ ఈవెంట్, స్టైల్‌తత్వ, ఎడిషన్3, అన్ని ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్‌లలో బాహుబలి లాంటి) ఎగ్జిబిషన్‌ను ఈనెల 22, 23 తేదీలలో హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్టు అంతర్జాతీయ ప్రముఖ డిజైనర్ అస్మితా మార్వా అన్నారు. ఈ కార్యక్రమానికి మేయర్ విజయలక్ష్మి గద్వాల్, ఎఫ్‌ఎల్‌ఓ జాతీయ అధ్యక్షురాలు సుధాశివకుమార్ ప్రారంభించనున్నారని, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, అదనపు డీజీపీ శిఖా గోయెల్ హాజరు కానున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతరిస్తున్న తెలియా రుమాల్‌ను కళను ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. ఎఫ్‌ఎల్‌ఓ చైర్ పర్సన్ రీతూ షా మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ వంద శాతం ప్లాస్టిక్ రహితమని అన్నారు. ప్రవేశ రుసుము రూ.100 ఉంటుందని, 240 స్టాల్స్ ఉంటాయని తెలిపారు. సందర్శకులకు ఐదువేలకుపైగా మొక్కలను పంపిణీ చేయనున్నట్టు చెప్పారు.

ఎవరి మాటలో విని ఆగం కావొద్దు

క్షుద్ర రాజకీయాల వలలో చిక్కుకోవద్దు

- మన పారిశుద్ధ్య కార్మికులు దేశానికే ఆదర్శం
- దేశంలోనే అత్యధిక వేతనాలు మన కార్మికులకే
- క్వాలిఫైడ్ కార్మికులను ఏపీఎస్‌లుగా గుర్తించే అంశాన్ని పరిశీలిస్తున్నాం
- పంచాయతీ కార్మికులు తమ ఆందోళనలను విరమించాలి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మన పారిశుధ్య కార్మికులు దేశానికే ఆదర్శమనీ, దేశంలో ఎక్కడా లేని విధంగా అధిక వేతనాలు మన కార్మికులకే దక్కుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఎవరి మాటలో విని కార్మికులు ఆగం కావొద్దనీ, క్షుద్ర రాజకీయాల వలలో చిక్కుకోవద్దని సూచించారు. పంచాయతీ కార్మికులు తమ ఆందోళనలను వీడి వెంటనే విధుల్లో చేరాలని కోరారు. క్వాలిఫైడ్ కార్మికులను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించే అంశాన్ని రాష్ట్ర సర్కారు పరిశీలిస్తున్నదనీ, మనసున్న మహారాజైన సీఎం కేసీఆర్ వారి విషయంలో సమయానుకూలంగా సానుకూల నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. కార్మికులు తనకున్న మంచిపేరు చెడగొట్టుకోవద్దని హితవు పలికారు. మంగళవారం ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వాల హయాంలో పంచాయతీ కార్మికులకు రూ.500, వెయ్యి రూపాయలు కూడా లేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ అయ్యాక వారి వేతనాన్ని రూ.8,500కి పెంచారని తెలిపారు. ఇటీవల దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మరో వెయ్యి రూపాయలు పెంచిన ఘనత కూడా సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పారిశుధ్య కార్మికులను అవమానకరంగా చూస్తున్నారని విమర్శించారు. ఉత్తర ప్రదేశ్ లో రూ.5,200, ఆంధ్రప్రదేశ్‌లో రూ.6 వేలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో అసలు వేతనాలే ఇవ్వడం లేదనీ, గ్రామపంచాయతీల నుంచే ఇస్తున్నారని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో పెయిడ్ వర్కర్లుగా గుర్తిస్తూ కేవలం రూ.500 మాత్రమే ఇస్తున్నారని వివరించారు. కేరళలో కూడా సానిటేషన్ వర్కర్ల పేరుతో ఇంటింటికీ రూ.30 రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. అక్కడ ఒక వార్డులో పని చేసే కార్మికునికి నాలుగైదు వేల రూపాయలకు మించి దక్కడం లేదని పేర్కొన్నారు. దేశమంతా ఇలా ఉంటే, మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాలతో పారిశుధ్య కార్మికుల గౌరవాన్ని పెంచారని తెలిపారు. గ్రామాలను, పట్టణాలను స్వచ్ఛంగా మార్చి, దేశానికి ఆదర్శంగా నిలపడంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్ల పాత్ర అమోఘమని ప్రశంసించారు. పనికి మాలిన కొన్ని రాజకీయ పార్టీలు చేసే క్షుద్ర, స్వార్థ రాజకీయాల వలలో పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు పంచాయతీ కార్మికులకున్న పేరును చెడగొట్టుకునే విధంగా ధర్నాలు, ఆందోళనలకు దిగొద్దని కోరారు. కొందరు క్వాలిఫైడ్ కార్మికులను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తింపు, తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ దృష్టిలో అన్ని విషయాలున్నాయనీ, ఆయన స్పందించే వరకూ ఓపికగా ఉండాలని సూచించారు. వెంటనే ఆందోళనలు విరమించి విధుల్లో చేరాలని కోరారు.

పంచాయతీ సిబ్బందిని ఆగం చేయొద్దు

- వారిని ఆదుకోవాలి..సమస్యలను పరిష్కరించాలి
- చర్చలకు పిలవండి..సామరస్యంగా మాట్లాడుకుందాం : జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీ సిబ్బందిని ఆగం చేయొద్దనీ, వారి సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎన్.యజ్ఞనారాయణ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా పంచాయతీ సిబ్బంది వేతనాలను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తున్నదని మంత్రి చెప్పడంలో పాక్షిక సత్యమే ఉందని పేర్కొన్నారు. ఆయన తన వ్యాఖ్యలను పున:పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్మికులకు కర్నాటకలో ప్రభుత్వమే పారిశుధ్య కార్మికులకు రూ.16,950, బిల్ కలెక్టర్లకు రూ.16,250 చొప్పున కనీస వేతనాలను చెల్లిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మేజర్ పంచాయతీల్లో రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకు చెల్లిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఏపీలో మైనర్ పంచాయతీల్లో చెల్లిస్తున్న వేతనాలనే పరిగణనలోకి తీసుకున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రాంతంలోని మేజర్ పంచాయతీల్లో కార్మికులు రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు వేతనాలు పొందేవారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రమొచ్చాక పంచాయతీ కార్మికులకు గుండుగుత్తగా రూ.8,500 వేతనం నిర్ణయించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకుని 500 జనాభాకి ఒక కార్మికుడిని నియమించి రూ.8,500 ఇస్తున్నారనీ, ఇచ్చే ఆ అరకొర వేతనాన్ని కూడా కార్మికులు పంచుకోవాల్సి వస్తున్నదని వివరించారు. దీంతో వారికి ఐదారువేల రూపాయలకు మించి వేతనాలు దక్కడం లేదని వాపోయారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను ఇతర రాష్ట్రాలతో పోల్చడం సరిగాదని మంత్రికి సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులకు మన దగ్గర వేతనాలు పెరిగాయనీ, దానికి లేని పోలిక పంచాయతీ సిబ్బంది వేతనాలకు ఎందుకు? అని ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదనీ, ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్టుగానే వారికీ వేతనాలు అడుగుతున్నామని తెలిపారు. మల్టీపర్పస్ విధానం గురంచి ఆలోచించాలని కోరుతున్నామన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సామరస్యపూర్వకంగా చర్చలు జరుపకుండా క్షుద్ర రాజకీయాలతో పోల్చడం సరిగాదని పేర్కొన్నారు. ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హితవు పలికారు. సమ్మె విచ్ఛిన్నానికి పాల్పడితే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. జేఏసీని చర్చలకు పిలిచి వెంటనే సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని మంత్రిని కోరారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో యువపారిశ్రామిక వేత్తలు భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యూత్ అంబాసిడర్స్ ప్రోగ్రాం(వైఏపీ)లో భాగంగా ఆస్ట్రియా, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్, ఫిన్లాండ్, నెదర్లాండ్, బెల్జియం దేశాల్లోని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బిజినెస్ కుటుంబాలకు చెందిన 13 మంది యువ పారిశ్రామికవేత్తలు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో భేటి అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వ్యాపార అవకాశాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వ సంపదపై అధ్యయనం చేయడానికి 15 రోజుల పర్యటనలో భాగంగా వారు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చారిత్రక, వారసత్వ సంపద, వ్యాపార అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ఐటీ, ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ సహకారం లాంటి ప్రోత్సాహకాలు తదితర అంశాలను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వారికి వివరించారు.

బీఆర్‌ఎస్‌లో ఉంటే ఒక న్యాయం
వేరే పార్టీలోకి వెళితే మరో న్యాయమా?

భూ కబ్జా ఆరోపణలపై పొంగులేటి క్లారిటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్‌ఎస్‌లో ఉంటే ఒక న్యాయం...వేరే పార్టీలోకి వెళ్తే మరోక న్యాయమా? అని టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కండువాలు మార్చుకున్నాక ఎవరికి ఎంత భూమి వచ్చిందో బయట పడుతుందని తెలిపారు. తనలాంటి వ్యక్తి 21 గుంటల భూమి కబ్జా చేశానంటూ తనపై నింద మోపడం దారుణ మన్నారు. తమ కుటుంబ సభ్యులకు అక్కడ 130 ఎకరాల భూమి ఉందనీ, ఉద్దేశపూర్వకంగా కోర్టుకు సెలవులు చూసి తనను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. 14 ఏండ్ల నుంచి లేని సమస్యను ఇప్పుడేలా వచ్చిందని ప్రశ్నించారు. న్యాయస్థానం ద్వారా పోరాటం చేయనున్నట్టు తెలిపారు. పార్టీలో చేరిన తర్వాత మొదటిసారిగా ఆయన మంగళ వారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మార్యద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం పొంగులేటి విలేకర్లతో మాట్లాడారు. తన సోదరుడు ప్రసాదరెడ్డికి చెందిన ఎస్‌ఆర్‌గార్డెన్ ఫంక్షన్ హాల్‌పై ఎన్నెస్పీ, రెవెన్యూ అధికారులు సర్వే చేసి 21 గుంటలు ఎన్నెస్పీది అంటూ నిర్ధారించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే సిగ్నల్స్ వస్తు న్నాయనీ, అందుకే పార్టీపై బీఆర్‌ఎస్ నేతలు భయ పడుతున్నారని ఎద్దేవా చేశారు. పార్టీలో చేరిన కొద్ది రోజులకే తనపై నమ్మకంతో పదవి ఇచ్చి నందుకు ఆనందంగా ఉందన్నారు. పార్టీ సీనియ ర్లందరితో కలిసి పార్టీని అధికారంలోకి తేవడానికి కష్టపడ తానని తెలిపారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిదేండ్లలో ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు. కల్వకుంట్ల కుటుంబం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. స్కీములు ప్రకటించడం తప్పా నెరవేర్చలేదన్నారు. తెలంగాణ వచ్చి కల్వ కుంట్ల కుటుంబానికి తప్ప ఎవరికి మంచి జరగలేదని విమర్శించారు. కరెంట్ కనుక్కున్నదే కేసీఆర్ అనేలాగా చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజల నుంచి దోచుకున్న సొమ్మును వడ్డీతో సహా కట్టిస్తామన్నారు. కాంగ్రెస్ అభిమానులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన చెప్పారు. ఈనెల 20న కొల్లాపూర్ జరగాల్సిన బహిరంగ సభ వర్షాల కారణంగా వాయిదా వేసినట్టు టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి తెలిపారు. ఆ సభకు సంబంధించిన తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

వారంలో రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వండి

- లేదంటే ప్రగతిభవన్ ముట్టడిస్తాం : సీఎం కేసీఆర్‌కు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'వారం రోజుల్లో డీఎస్సీ నోటఫికేషన్ వేయండి.లేకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తాం' అని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో లక్షల మంది నిరుద్యోగులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. 2020 డిసెంబర్‌లో అసెంబ్లీ సాక్షిగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై ప్రకటన చేశారని గుర్తు చేశారు. అది ఇంతవరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో గత ఐదేండ్లుగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ జరగనే లేదని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో ఆరునెలలకు ఒకసారి టెట్, రెండేండ్లకోసారి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేవారని వివరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మాత్రం నిరుద్యోగం పెరిగిపోతోందని పేర్కొన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ల కోసం ఏండ్లకు ఏండ్లు ఎదురుచూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఆఖరికి డీఈడీ, బీఈడీ అభ్యర్థులు ధర్నాలతో రోడ్డెక్కే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కండ్లు తెరిచి నిరుద్యోగుల బాధలను తీర్చాలని కోరారు. ఎంతో వ్యయప్రయాసకొర్చి కోచింగ్ తీసుకుని ప్రిపేర్ అవుతున్న వారి ఆశలపై నీళ్లు చల్లొదని విజ్ఞప్తి చేశారు.

నోరు అదుపులో పెట్టుకో

- దాసోజు శ్రవణ్‌కు అయోధ్యరెడ్డి హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై అనవసర వ్యాఖ్యలు చేయకుండా నోరు అదుపులో పెట్టుకోవాలంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్‌ను హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దాసోజు తన నోటి దురుసుతో రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్, కేటీఆర్‌ను తిట్టలేదా? అని ప్రశ్నించారు. ప్రతి రోజు ఎవరో ఒకర్ని తిట్టకపోతే ఆయనకు నిద్రపట్టనట్టు ఉందని ఎద్దేవా చేశారు. ప్రజారాజ్యం, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలో చేరారనీ, ఇప్పుడు కారెక్కారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే సమయంలో మళ్లీ బీఆర్‌ఎస్‌లోకి వెళ్లి రేవంత్‌పై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బీఆర్‌ఎస్ నేతలు దాట వేస్తున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలను అడిగితే తప్పా? అని ప్రశ్నించారు. ఎంబీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినప్పటికీ పైసా కేటాయించలేదని విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్‌ను విమర్శించిన వారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని గుర్తు చేశారు.

గజ్వేల్ నుంచి భారీగా బీఎస్పీలో చేరికలు

- బీఎస్పీ అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో భారీగా చేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్డీకాపూల్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పలు జిల్లాల నుంచి పార్టీలోకి ప్రజలను ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో సీపీఐ, పీడీఎస్‌యూ, బీసీ యువజన సంఘాల నాయకులు పార్టీలో చేరారని పేర్కొన్నారు. బీఎస్పీ రోజురోజుకు ప్రజలతో మమేకమవుతున్నదని తెలిపారు.దీంతో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు భయపడుతున్నాయన్నాయని పేర్కొన్నారు. మీడియాతో తప్పుడు వార్తలు రాయించి, దుష్ప్రచారం చేస్తున్నారని ఆయా పార్టీలను విమర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు హైదరాబాద్‌లో ఉన్న సుమారు రూ. 30 వేల ఎకరాల భూమిని కబ్జా చేసి, కేసీఆర్ కుటుంబ సభ్యులు వేల కోట్లు అక్రమంగా సంపాదించారని విమర్శించారు. ఒక్కో గజానికి రూ. 1.5 లక్షల చొప్పున రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారని తెలిపారు. సికింద్రాబాద్,నాగర్ కర్నూల్,సంగారెడ్డి, తదితర నియోజకవర్గాల నుంచి అధికసంఖ్యలో బీఆర్‌ఎస్ నుంచి పార్టీలో చేరారని తెలిపారు. ఈ నెల 30న దేవరకొండ నియోజకవర్గంలో గిరిజన మహిళల రాజకీయ చైతన్య సదస్సును నిర్వహిస్తున్నామనీ,దానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, గుండెల ధర్మేందర్, అధికార ప్రతినిధి అరుణ క్వీన్, రాష్ట్ర మహిళా నాయకురాలు అనితా రెడ్డి, నిర్మల, సెక్రటరీ విజయ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నకిలీ వైద్యులు

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫేక్ డాక్టర్లు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- కేసులు నమోదు చేస్తున్నా ఆగని కేటుగాళ్లు



గ్రేటర్ హైదరాబాద్ నగరంలో నకిలీ డాక్టర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. అర్హత లేకుండానే వైద్యులుగా చెలామణి అవుతూ నాడి పట్టి రోగమేదో చెప్పేస్తున్నారు. కత్తెరపట్టి ఆపరేషన్లూ చేసేస్తున్నారు. మందులను సైతం ఇచ్చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గల్లీలు, బస్తీలు, కాలనీలు, సిటీ పరిసర ప్రాంతాల్లో అర్హత లేని క్లినిక్‌లను ఓపెన్ చేసి వైద్యం చేస్తున్నారు. అక్కడక్కడ పోలీసులు అరెస్టులు చేస్తున్నా.. కేటుగాళ్లు ఆగడం లేదు. సుమారు నెలకు నలుగురి వరకు పట్టుబడుతున్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరం వైద్యానికి పేరొందింది. ఇక్కడ నాణ్యమైన వైద్యం దొరుకుతుందనే ఆశతో తెలుగు రాష్ట్రాల ప్రజలు నగరంలోని హాస్పిటల్స్‌కు వస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఎవరు అసలు, ఎవరు నకిలీ డాక్టర్ అంటే కాస్త ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పది, ఇంటర్ చదివి ప్రయివేటు హాస్పిటల్స్ వార్డు బాయ్‌గా పని చేసిన వారు, బీఎస్సీ, బీజెడ్‌సీ వారు సైతం ఎంబీబీఎస్, ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులుగా ప్రచారం చేసుకుంటున్నారు. అనుమతుల్లేకుండానే క్లినిక్‌లు ఓపెన్ చేసేస్తూ విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్లు ఎక్కిస్తున్నారు. రోగం ఏదైనా సరే హైడోస్ యాంటీ బయాటిక్‌లు ఇచ్చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలా నకిలీ సర్టిఫికెట్లతో డాక్టర్ల అవతారం ఎత్తిన చాలా మంది వైద్యరంగంలో ఏండ్లుగా స్థిరపడి రూ.లక్షలు సంపాదిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ సర్టిఫికెట్లను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో గల్లీలు, బస్తీలు, సిటీ పరిసర ప్రాంతాల్లో చిన్నపాటి హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేసి వైద్యం చేస్తున్నారు. మరికొంత మంది ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఎంబీబీఎస్ పత్రాలను సృష్టిస్తున్నారు. దొరికితే దొంగ.. దొరక్కపోతే డాక్టర్ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. దాదాపు నెల రోజుల వ్యవధిలోనే నలుగురు నకిలీ డాక్టర్లను పోలీసులు అరెస్టు చేశారు.

పేదల బస్తీలు, శివారు ప్రాంతాలే టార్గెట్..

గ్రేటర్ శివారు ప్రాంతాలతోపాటు పాతబస్తీలో పేదలు ఎక్కువగా నివసించే బస్తీలను ఈ నకిలీ వైద్యులు టార్గెట్ చేసుకుంటున్నారు. ఆరోగ్యంపై కనీస అవగాహన లేని వీరు హైడోస్ యాంటీబయాటిక్, పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్లు, సిరప్‌లు ఇచ్చి అనుభవం ఉన్న వైద్యులుగా నమ్మిస్తున్నారు. తెలిసీ తెలియక ఇచ్చిన ఈ హైడోస్ మందుల వల్ల తాత్కాలికంగా నొప్పి నుంచి విముక్తి లభించినప్పటికీ.. భవిష్యత్‌లో తీవ్ర ప్రభావం చూపుతుంది. శరీంలోని కొన్ని అవయవాలపై ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉంది. పాతబస్తీ, ఎల్బీనగర్, కర్మన్‌ఘాట్, బీఎన్‌రెడ్డి నగర్, వనస్థలిపురం, నాగోలు, బండ్లగూడ, సరూర్‌నగర్, మీర్‌పేట్, నాదర్‌గుల్, బోడుప్పల్, ఉప్పల్, శివం రోడ్డు, శాలిబండ, నారపల్లి, కీసర మండలంలోని రాజీవ్ గృహకల్ప ఏరియా, కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ, నానక్‌రాంగూడ, కుషాయిగూడ కాప్రా వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఫేక్ వైద్యులు, క్లినిక్‌లు ఉంటున్నాయి.

క్రాస్ ప్రాక్టీస్‌తో వైద్యుడి అవతారం..

కర్నాటక, తమిళనాడు, ఢిల్లీ, మహారాష్ట్ర కేంద్రంగా పని చేస్తున్న పలు డీమ్డ్ వర్సిటీలు, కన్సల్టెన్సీల నుంచి సర్టిఫికెట్లు సృష్టిస్తున్నారు. నకిలీ ఎంబీబీఎస్, ఎండీ మెడికల్ కౌన్సిల్ సర్టిఫికెట్స్‌తోపాటు బీఈఎంఎస్ పత్రాలనూ ఏర్పాటు చేస్తున్నారు. రబ్బర్ స్టాంపులను సైతం తయారు చేయిస్తున్నారు. జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్టు, డెంటల్, గైనకాలజిస్టు అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మరికొందరు డాక్టర్ పట్టాతోపాటు జీహెచ్ఎంసీ, కార్మికశాఖ జారీ చేసినట్టు ట్రేడ్ లైసెన్స్, తదితర పత్రాలను సృష్టించి డాక్టర్లుగా చెప్పుకుంటున్నారు.

క్రాస్ ప్రాక్టీస్‌తో వైద్యుడి అవతారం..
కర్నాటక, తమిళనాడు, ఢిల్లీ, మహారాష్ట్ర కేంద్రంగా పని చేస్తున్న పలు డీమ్డ్ వర్సిటీ లు, కన్సల్టెన్సీల నుంచి సర్టిఫికెట్లు సృష్టిస్తున్నారు. నకిలీ ఎంబీబీఎస్, ఎండీ మెడికల్ కౌన్సిల్ సర్టిఫికెట్స్‌తోపాటు బీఈఎంఎస్ పత్రాలనూ ఏర్పాటు చేస్తున్నారు. రబ్బర్ స్టాంపులను సైతం తయారు చేయిస్తున్నారు. జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్టు, డెంటల్, గైనకాలజిస్టు అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మరికొందరు డాక్టర్ పట్టాతోపాటు జీహెచ్ఎంసీ, కార్మికశాఖ జారీ చేసినట్టు ట్రేడ్ లైసెన్స్, తదితర పత్రాలను సృష్టించి డాక్టర్లుగా చెప్పుకుంటున్నారు.

ఇటీవల పట్టుబడ్డ కొందరు నకిలీ వైద్యులే సాక్ష్యం..

ఫలక్‌నుమాకు చెందిన ఖాజా ముజమ్మిల్ మాసబ్ ట్యాంక్‌లోని 'మిస్వాక్ డెంటల్ హాస్పిటల్‌'లో అసిస్టెంట్‌గా 2006 నుంచి 2020 వరకు పని చేశారు. జీహెచ్ఎంసీ, కార్మికశాఖ జారీ చేసినట్టు నకిలీ ధృవపత్రాలను సృష్టించి .. శాలిబండలో 'ఆక్సిజన్ డెంటల్ క్లినిక్'లో డాక్టర్‌గా చెలామణి అవుతూ వస్తున్నాడు. అనుమానం వచ్చి పేషెంట్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అరెస్టు చేశారు. వరంగల్‌కు చెందిన గిరిలాల్ భార్య సురేఖ వాణితో కలిసి నకిలీ పత్రాలు సృష్టించి గిరిలాల్ ఫిజీషియన్‌గా, భార్య గైనకాలజిస్టుగా ప్రచారం చేసుకున్నారు. వీరు బోడుప్పల్, ఉప్పల్, శాలిబండ, శివం రోడ్డులో డాక్టర్లుగా చెలామణి అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేశారు.

లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు లైన్ క్లియర్

- అనుమతులు మంజూరు చేసి కేంద్ర వన్యప్రాణి బోర్డు
- రోడ్ల విస్తరణ, విద్యుత్ లైన్ల ప్రతిపాదనలకు ఆమోదం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణకు సంబంధించి పలు కారణాలతో పెండింగ్‌లోని 23 అభివృద్ధి పనులకు కేంద్ర వన్య ప్రాణి బోర్డు ఆమోదం తెలిపింది. మంగళవారం ఢిల్లీలో జరిగిన నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు సమావేశంలో ఈ మేరకు చర్చించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టుపై నిర్మించ తలపెట్టిన లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ (ఖానాపూర్ పరిధి) పథకానికి వైల్డ్ లైఫ్ బోర్డ్ అనుమతులిచ్చింది. 3.17 హెక్టార్ల అటవీ భూమిని ఈ ప్రాజెక్టు కోసం మళ్లించేందుకు కేంద్రం అంగీకారం తెలిపినట్టు సమావేశానికి హాజరైన అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్ తెలిపారు. దీనిలో పాటు తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో రోడ్ల నిర్మాణ, వెడల్పునకు సంబంధించిన 11 ప్రతిపాదనలకు, ఐదు పంచాయతీ రాజ్ రోడ్లకు, కుమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ డివిజన్‌లో విద్యుత్ లైన్ ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించిందని తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- చేర్యాలలో ప్రభుత్వ పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి: సైకిల్ యాత్రను ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, చేర్యాల పట్టణ కేంద్రంలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్‌యాత్రను మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో జెండా ఊపి నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రతి సంవత్సరం విద్యార్థులకు నాలుగు జతల దుస్తులను అందించాలని తెలిపారు.

ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, అద్దె భవనంలో నడిపిస్తున్న గురుకులాల సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి, సిద్దిపేట జిల్లా కేంద్రంలో లాకాలేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్, కార్యదర్శి దాసరి ప్రశాంత్, ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి, సహాయ కార్యదర్శి నాచారం శేఖర్, సంతోష్, జిల్లా కమిటీ నాయకులు సుద్దాల భాస్కర్, మధు, ప్రవీణ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెకు మున్సిపల్ కార్మికుల సంఘీభావం

- 20న రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు : తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తున్నట్టు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) తెలిపింది. వారికి మద్దతుగా ఈ నెల 20న రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చింది. సమ్మె శిబిరాల వద్దకెళ్లి సంఘీభావం తెలపాలని కోరింది. మంగళవారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలడుగు భాస్కర్, జనగాం రాజమల్లు ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామపంచాయతీల్లో ఏండ్ల పడాంతరం నుంచి పనిచేస్తున్న కార్మికుల్లో సామాజికంగా వెనుకబడిన దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన సామాజిక తరగతుల వారే అధికంగా ఉన్నారని పేర్కొన్నారు. నాలుగైదు వేల రూపాలయతో ఇల్లు గడవటం కష్టమవుతున్నదనీ, వేతనాలు పెంచాలని 13 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా రాష్ట్ర సర్కారు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా సమ్మెను విచ్ఛిన్నం చేసే దిశగా సర్కారు ప్రయత్నాలు చేయడాన్ని తప్పుబట్టారు. పంచాయతీలో పనిచేసే కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలనీ, ఆ లోపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎయిర్‌పోర్టులో ఇద్దరు విదేశీయుల అరెస్టు

నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన ఇద్దరు విదేశీయులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించా రు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బంగ్లాదేశ్ దేశానికి చెందిన మైత్రి బారువ, అంకోన్ బారువ.. రహస్యంగా భారతదేశంలోకి ప్రవేశించారు. ఇందులో మైత్రి బారువ బంగ్లాదేశ్ దేశం నుంచి కలకత్తాలోకి ప్రవేశించి.. సర్కార్‌రాజ్ అనే మారుపేరుతో నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి పాస్‌పోర్టు తీసుకున్నారు. మరో వ్యక్తి అంకోన్ బారువ.. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా త్రిపురలోని అగర్తలలో ప్రవేశించి.. దీపాంకర్ సర్కార్ అనే పేరుతో నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి పాస్‌పోర్టు, వీసా తీసుకున్నారు. వీరిద్దరూ వేరు వేరు ప్రాంతాల నుంచి దేశంలోకి వచ్చారు. హైదరాబాద్ నుంచి సులువుగా థాయిలాండ్ చేరుకోవాలన్న ఉద్దేశంతో నకిలీ పాస్‌పోర్టులతో వీసా దరఖాస్తు చేసుకున్నారు. ఆ వీసాతో హైదరాబాద్ మీదుగా థాయిలాండ్ వెళ్లడానికి హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చారు. ఏయిర్‌పోర్టులో ఇమ్మిగ్రేషన్ అధికారులు వారి పాస్‌పోర్టు, వీసాలను పరిశీలించగా.. అవి నకిలీవని తేలడంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకుని ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు వారిపై కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఎస్కీ'లో పీజీడీఎం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మూడు పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని 'ఎస్కీ' డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సీఐ)లోని స్కూల్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, జనరల్ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులలో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ 'ఇఆర్‌సీఐ.ఇడీయూ.ఇన్' లేదా 'ఇఆర్‌సీఐ హెచ్‌వైడీ. ఓఆర్‌జీ ద్వారా లేదా 98496 97342, 9490116179 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే...



నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

ఢిల్లీ రైతాంగ ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) డిమాండ్ చేసింది. రైతులకు అనుకూలంగా ప్రధాని ఫసల్ బీమా పథకాన్ని సవరించాలని కోరింది. రైతుల డిమాండ్ల సాధన కోసం మరో ఉద్యమాన్ని చేపట్టనున్నట్టు ప్రకటించింది. ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈనెల 31న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'రాష్ట్ర సదస్సు' నిర్వహించనున్నట్టు తెలిపింది. మంగళవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎం రాష్ట్ర నాయకులు పశ్యపద్మ, టి.సాగర్, రాయల చంద్రశేఖర్, వి.ప్రభాకర్, మండల వెంకన్న, మామిడాల బిక్షపతి, మస్కుల మట్టయ్య, నాగిరెడ్డి, ప్రమీల, జక్కుల వెంకటయ్య, ఆకుల పాపయ్య, బి.భాస్కర్, కె.కాంతయ్య, తూడారామ్ నాయక్, మూడ్ శోభన్, ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలనీ, విద్యుత్ సవరణ బిల్లు-2020ను రద్దు చేయాలనీ, రైతుల రుణాలను మాఫీ చేసి, రుణ విమోచన చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ఉద్యమ సమయంలో రైతులపై నమోదు చేసిన కేసును తక్షణమే ఎత్తి వేయాలన్నారు. ఎస్‌కేఎంను మరింత బలోపేతం చేసి, రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. ప్రధాని మోడీ రైతాంగానికి లిఖితపూర్వకంగా రాసిచ్చిన హామీలను అమలు చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని ఓడిస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి, రైతాంగ సమస్యలను పరిష్కరించేలా పోరాటం చేస్తామన్నారు. అర్హులైన పోడు రైతులందరికీ పట్టాలివ్వాలన్నారు. కౌలు రైతులను గుర్తించి, వారికి బ్యాంక్ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. రుణభారంతోనే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారనీ, అందుకే రుణ విమోచన చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్‌లోని లోపాలను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు, వ్యవసాయ, స్వచ్ఛంద సంస్థలు కూడా రాష్ట్ర సదస్సులో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగ డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాటం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా ఎస్‌కేఎంను విస్తరిస్తున్నామనీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల్లో కమిటీల నిర్మాణం చేపడుతామని తెలిపారు. రైతు ఉద్యమ సందర్భంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీలన్నీ అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

లేకుంటే మరో రైతాంగ ఉద్యమం

- ఈనెల 31న రాష్ట్ర సదస్సు : పోస్టర్ ఆవిష్కరణలో ఎస్‌కేఎం రాష్ట్ర నేతలు

ఎన్నికల కోడ్ లోపే టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయాలి

- సబితమ్మా.. మీ హామీ ఎక్కడ.. టీఆర్టీ ఇంకెప్పుడూ..: తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్
- విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన అభ్యర్థులు



నవతెలంగాణ- హిమాయత్‌నగర్

సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు 15 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వెంటనే ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు రామ్మోహన్ రావు, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం బీఈడీ, డీఈడీ అభ్యర్థులు, టీచర్స్, జేఏసీ నాయకులు హైదరాబాద్ సైఫాబాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని పెద్దఎత్తున ముట్టడించారు. ఈ క్రమంలో పోలీసులకు, అభ్యర్థులకు తీవ్ర వాగ్వాదం జరిగింది. పలువురు అభ్యర్థులు, జేఏసీ నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా నీల వెంకటేష్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం 15 వేల ఉపాధ్యాయ పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారని ప్రశ్నించారు. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీ మేరకు టీఆర్టీ నోటిఫికేషన్ ఇంకెప్పుడు జారీ చేస్తారన్నారు. టీఆర్టీకి ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి ఎన్నికల కోడ్ లోపే టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. టెట్‌తో పాటు టీఆర్టీ షెడ్యూల్ విడుదల చేయాలని, టెట్‌తో కాలయాపన చేయకుండా టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ అంటూ టీఆర్టీకి ముడిపెట్టొద్దన్నారు. 4 లక్షల మంది అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో విద్య ప్రమాణాలను మెరుగుపరిచి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ వేయకుండా.. 7 ఏండ్ల నుంచి టీచర్ల పోస్టులను భర్తీ చేయడం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల డీఎస్సీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలల్లో 2 వేలు, కస్తూర్బా పాఠశాలల్లో 1,500 టీచర్ పోస్టులు, 4 వేల కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేల పీఈటి, 5 వేల ఆర్ట్స్ క్రాఫ్ట్ అండ్ డ్రాయింగ్ టీచర్ పోస్టులు, 3 వేల లైబ్రేరియన్, 4 వేల జూనియర్ అసిస్టెంట్, 10 వేల అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో ఇంత పెద్ద మొత్తంలో టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ లోపే పలు శాఖల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలని, లేకపోతే నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి పెద్దఎత్తున ప్రగతి భవన్, రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నేతలు మల్లేష్ యాదవ్, భాస్కర్ ప్రజాపతి, పలు జిల్లాల నుంచి బీఈడి, డీఈడి అభ్యర్థులు, టీచర్స్ పాల్గొన్నారు.

డీఎంఈ కార్యాలయం ముందు డాక్టర్ల ఆందోళన

- కౌన్సెలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్
- 900 పోస్టులకు 180 ఖాళీలే చూపించడంపై ఆగ్రహం
- నిలిచిన ప్రమోషన్ల ప్రక్రియ
- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్న డీఎంఈ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

హైదరాబాద్ కోఠిలోని డీఎంఈ ఆఫీస్ ముందు వైద్యులు ఆందోళనకు దిగారు. కొత్తగా ప్రకటించిన వైద్య కళాశాలలు సహా మొత్తం 900 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ కేవలం 180 ఖాళీలే చూపించి పోస్టింగ్ ఇచ్చిన చోటికి వెళ్లాలనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్ ప్రక్రియను హైదరాబాద్‌లోని కోఠి డీఎంఈ కార్యాలయంలో మంగళవారం నిర్వహించాలని నిర్ణయించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ఖాళీలను చూపించిన తర్వాతే కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించాలని వైద్యులు పట్టుబట్టారు. జీఓ 273 ప్రకారం ఎన్ఎంసీ గైడ్‌లైన్స్ మేరకు పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వివిధ జిల్లాల నుంచి వచ్చిన వైద్యులు నిరసనకు దిగారు. దాంతో కౌన్సెలింగ్ ప్రక్రియ రసాభాసగా మారి నిలిచిపోయింది. అయితే, తాము కౌన్సెలింగ్ కోసమే వచ్చామని, కానీ ఖాళీల సంఖ్య. ప్రాంతాలను చూపించకుండా అధికారులు తమకు నచ్చిన చోట పోస్టింగ్ వేసి వెళ్లండి లేకుంటే మానేయండి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని వైద్యులు ఆరోపించారు. కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని డీఎంఈ ఆడిటోరియంలో బైటాయించారు కౌన్సెలింగ్ ప్రక్రియపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దాంతో ఈ విషయంపై ప్రభుత్వంతో చర్చించి అన్ని అసోసియేట్ ప్రొఫెసర్ ఖాళీలను చూపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని డీఎంఈ హామీ ఇచ్చినట్టు డాక్టర్ అన్వర్, డాక్టర్ జలగం తిరుపతిరావు, డాక్టర్ కిరణ్ ప్రకాష్ తెలిపారు. ఆందోళన కార్యక్రమంలో డాక్టర్ బొంగు రమేష్, డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ నరహరి, డాక్టర్ శేఖర్, డాక్టర్ ప్రతిభాలక్ష్మి, డాక్టర్ సిద్దిపేట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో రోడ్ల అప్‌గ్రేడేషన్

14 ఎన్‌హెచ్ ప్రతిపాదనలకు మోక్షమేది !?

- తొక్కిపెట్టిన కేంద్రం
- రాష్ట్రాభివృద్ధికి విఘాతం
- పలుసార్లు లేఖలు రాసినా గడ్కరీ శాఖ మౌనం
- అసహనంలో కేసీఆర్ సర్కారు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో మౌలికసదుపాయాల కల్పనను మెరుగుపరిచేందుకు చేపట్టిన రోడ్లఅప్‌గ్రేడేషన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం తొక్కిపట్టింది. పలు ప్రతిపాదనలను పంపినా పెండింగ్‌లోనే పెట్టింది. గత ఏడాది క్రితం రాష్ట్రానికి చెందిన 14 రోడ్లను జాతీయ రహదారులుగా మార్చాలంటూ 2022, జులై ఏడున పంపిన ప్రతిపాదనలను మోడీ సర్కారు పక్కనబెట్టింది. అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి అవసరమైన అన్ని నివేదికలు ఇచ్చినా నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నది. దీంతో రోడ్ల అనుసంధానం ద్వారా రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం ఆమడదూరంలోనే ఉంటున్నది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖలో గత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రతిపాదనలు పెండింగ్‌లోనే ఉండటం గమనార్హం.

ఉద్దేశం

రాష్ట్రంలోని దాదాపు 15 నుంచి 20 జిల్లాలకు అవసరమైన కనెక్టివిటీని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా కేంద్రాలు, పారిశ్రామిక వాడలు, టూరిజం, అంతరాష్ట్ర అనుసంధానం, దేవాలయాలకు రోడ్లను కనెక్ట్ చేయడం ద్వారా ఆర్థిక ప్రయోజనాలను పొందడంతో పాటు అభివృద్ధికి మరింత అవకాశం కలుగుతుంది. తద్వారా అన్ని రకాలుగా ఉపయోగం జరగనుంది.

14 రోడ్లు..1656 కిమీ

రాష్ట్రంలోని దాదాపు 20 జిల్లాల్లో 14 రోడ్లను జాతీయ రహదారులు(ఎన్‌హెచ్)గా అప్‌గ్రేడ్ చేయాలని కేసీఆర్ సర్కారు కేంద్రాన్ని కోరింది. ఇందుకుగాను అలైన్‌మెంట్‌తో పాటు ఫిజిబులిటీ నివేదికలు సైతం కేంద్రానికి పంపారు. ఈమేరకు రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి, కేంద్ర ఉపరితల రవాణా శాఖకు మూడు, నాలుగుసార్లు లేఖలు రాశారు. అయినా పట్టించుకోలేదు. పంపిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను అధ్యయనం చేసి, రోడ్లను అప్‌గ్రేడ్ చేయాలా ? వద్దా ? అనే సంగతి తేల్చడానికి కేంద్రానికి మనసొప్పడం లేదు. వీటి మంజూరుకుగాను అసెంబ్లీతోపాటు ఇతర చోట్లా చర్చ జరిగింది. అయినా కేంద్రానికి చీమ కుట్టినట్టయినా లేదు. కేంద్ర మంత్రి నితీన్ గడ్కరీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి సైతం అలక్ష్యంగా ఉన్నట్టు సమాచారం. ఎంతసేపూ రాజకీయా రొచ్చు మినహా ప్రజలకు మేలు చేసే ఉద్దేశ్యం లేకపోవడం పట్ల ఆందోళన, ఆవేదన వ్యక్తమవుతున్నది. దీంతో కేసీఆర్ సర్కారు అసహనం వ్యక్తం చేస్తున్నది. రొచ్చు విమర్శలు మినహా ఆచరణాత్మక పనులు చేయడం లేదనే విమర్శలు వస్తుండటం తెలిసిందే.

రోడ్డు పేరు	దూరం(కి.మీలలో)
చౌటుప్పల్ -ఆమనగల్-షాద్‌నగర్-సంగారెడ్డి	182
కరీంనగర్-సిరిసిల్ల-కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం	165
వనపర్తి-కొత్తకోట-గద్వాల-మంత్రాలయం	110
ఎర్రవల్లి ఎక్స్ రోడ్-గద్వాల-రాయ్‌చూర్	67
మన్నేగూడ-వికారాబాద్-తాండూరు-జహీరాబాద్-బీదర్	133.9
మరికల్-నారాయణపేట-రామసముద్రం	63
జగిత్యాల్-పెద్దపల్లి-కల్వశ్రీరాంపూర్-కిష్టంపేట్-కల్వపల్లి-మోరంచపల్లి-రామప్పటెంపుల్-జంగలపల్లి	164
సారపాక-ఏటూరీనాగారం	93
పుల్లూరు-ఆలంపూర్-జెట్‌ప్రోల్-పెంటవెళ్ల-కొల్లాపూర్ లింగాల్..అచ్చంపేట్-డిండి-దేవరకొండ-మల్లేపల్లి-నల్లగొండ	225.1
దుద్దెడ-కొమ్రంవెళ్ల-యాదగిరిగుట్ట-రాయిగిరి క్రాస్‌రోడ్	63
జగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం	100
సిరిసిల్ల-వేములవాడ-కోరుట్ల-ఎక్స్‌టెన్షన్	65
భూత్‌పూర్-నాగర్‌కర్నూల్-మన్ననూర్-మద్దిమడుగు-గంగాలకుంట-సిరిగిరిపాడు	165.5
కరీంనగర్-రాయపట్నం	60



మంజీరకు కొత్త నీరు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి నిజామాబాద్ జిల్లా సాలూర వద్ద మంజీర నదికి కొత్త నీరు వచ్చి చేరుతుంది. స్వల్పంగా నీరు చేరడంతో వర్షపునీటితో మంజీరా కళకళలాడుతుంది. మంజీరలో నీరు చేరడంతో సాలూర ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీటికి ఇబ్బందులు తొలగినట్లయింది. అంతేకాక, పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండటంతో వరి నాట్లు ఊపందుకున్నాయి.

నవతెలంగాణ-బోధన్

సంపాదకీయం

పాలకులే నేరస్థులైతే..?

'**జ**నం ఏమనుకున్నా పరవాలేదు... నేనొక హత్యచేశాను' అని అదురూ బెదురూ లేకుండా మీడియా ముందే ఒప్పుకున్న ఘనుడు బ్రిజ్‌భూషన్ సింగ్. చట్టం చెవులు, కండ్లు, నోరు అన్నీ మూసుకుందేమో... అతని మీద ఇంతవరకు ఈగ కూడా వాల్లేదు. సరికదా, నేరచరిత నేతలకు పొర్లుదండాలు పెట్టే అతిగొప్ప ప్రజాస్వామ్యంలో బ్రిజ్‌భూషన్ పార్లమెంటు

> నేరచరిత్ర ఉన్నవారిని చట్టసభల్లోకి పంపడం బీజేపీకే చెల్లింది. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు ప్రభుత్వాలూ నేరచరితకు ఆనవాళ్లుగా నిలిచాయిప్పుడు. చట్టాలను చట్టుబండలు చేశారు. కోర్టులను లెక్కచేయరు. హక్కుల కార్యకర్తలను అడ్రస్‌లేకుండా చేస్తారు. తమ అవినీతి, అక్రమాలను ప్రశ్నించే, బయటకుతీసే జర్నలిస్టులను జైల్లోపెడతారు. గెలుపుకోసం ఎంతకైనా దిగజారే బీజేపీ, నేడు దేశంలో ప్రజాస్వామ్యం మూలాలను దెబ్బతీసేపనిలో నిమగ్నమైంది.

సభ్యుడు కాగలిగాడు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు ఏకంగా ఆరుసార్లు ఏంపీగా అధికారపక్షం బీజేపీ సభ్యుడిగా భారత ప్రజాస్వామ్యాలయాన్ని పావనం చేస్తున్నాడు. ఇది కాషాయ కమలం పార్టీ అవినీతి, నేరమయ పాలనకు నిలువుటద్దం.

'మా అమ్మాయి మానసిక ప్రశాంతతకు పూర్తిగా దూరమైంది. తాను మళ్లీ మామూలు మనిషి కాలేదు. అతడి వేధింపులు ఆమెను వెంటాడుతూనే ఉన్నాయి' అని బ్రిజ్‌భూషన్‌పై ఢిల్లీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఓ మైనర్ క్రీడాకారిణి తండ్రి వాపోయారు. పొట్ట, నాభి, ఛాతి భాగాల్లో చేతులు వేస్తూ, బట్టలు లాగుతూ, బలవంతంగా కౌగిలించుకుంటూ బ్రిజ్‌భూషన్ పరమఘోరంగా ప్రవర్తించేవాడని మరో ఆరుగురు మహిళా రెజ్లర్లు సాక్ష్యాలతో సహా తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. అసమాన క్రీడానైపుణ్యాలతో త్రివర్ణ పతాకం గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన ఛాంపియన్లకు దక్కే ప్రతిఫలం ఇదా? సుప్రీంకోర్టు ఆదేశిస్తే తప్ప ఎఫ్ఐఆర్ కూడా నమోదుకానంతగా బీజేపీ ఏలుబడి దేశంలో, ఆయా రాష్ట్రాల్లో సాగుతున్నది. తొమ్మిదేండ్ల మోడీ పాలన, యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, మణిపూర్, త్రిపుర, రాజస్థాన్ రాష్ట్రాల్లో సాగుతున్న వారి అనుచరగణం పరిపాలన మేడి పండును తలపిస్తున్నది. అవినీతి, నేరమయంగా మారింది. బీజేపీ నేతలతోపాటు ఆ ప్రభుత్వాలూ నేడు దేశ ప్రజాస్వామ్యానికి కళంకాన్ని తెచ్చిపెట్టాయి. ఆదర్శపాలనను అందిస్తామని ఎప్పటికప్పుడు ప్రజలను మభ్యపెట్టే కమలనాధుల చరిత, తాజా ఏడీఆర్, ఎన్ఈసీ, ఎన్సీఆర్బీ



నివేదికలు బట్టబయలుచేశాయి. ఒక్కో ఎన్నికల్లో ఒక్కో నినాదాన్ని భుజాని కెత్తుకోవడం బీజేపీకి వెన్నతోపెట్టిన విద్య. దేశంలో దాదాపు 4,001మంది ఎమ్మెల్యేలు ఉంటే అందులో 1,777మంది అంటే 44శాతం నేరస్థులేనని ఏడీఆర్ రిపోర్టు పేర్కొనడం అవమానకరం. అందులో బీజేపీ ఎమ్మెల్యేలే 479మంది ఉండటం సిగ్గుచేటు. ఇంకేంకావాలి, వారి మసకబారిన అవినీతి, నేరమయ పాలనకు రుజువు.

నేరచరిత్ర ఉన్నవారిని చట్టసభల్లోకి పంపడం బీజేపీకే చెల్లింది. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు ప్రభుత్వాలూ నేరచరితకు ఆనవాళ్లుగా నిలిచాయిప్పుడు. చట్టాలను చట్టుబండలు చేశారు. కోర్టులను లెక్కచేయరు. హక్కుల కార్యకర్తలను అడ్రస్‌లేకుండా చేస్తారు. తమ అవినీతి, అక్రమాలను ప్రశ్నించే, బయటకుతీసే జర్నలిస్టులను జైల్లోపెడతారు. గెలుపుకోసం ఎంతకైనా దిగజారే బీజేపీ, నేడు దేశంలో ప్రజాస్వామ్యం మూలాలను దెబ్బతీసేపనిలో నిమగ్నమైంది. యోగీ సర్కారు దాదాపు ఐదువేల హత్యలతో దేశంలో ప్రథమస్థానంలో ఉండగా, నేనేమీ తక్కువ కాదంటూ మధ్యప్రదేశ్‌లోని శివరాజ్‌సింగ్ చౌహాన్ సర్కారు లైంగికదాడుల్లో అదేస్థానాన్ని సొంతం చేసుకున్నట్టు ఏడీఆర్ రిపోర్టు. కిడ్నాపులు, దళితులపై దాడుల్లోనూ ఉత్తరప్రదేశ్‌దే పైచేయి. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అనే తరహాలో బీజేపీ, తమ రాష్ట్రాల్లో పరిపాలనను వెలగబెడుతున్నది. తీవ్రమైన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్న నేతలకూ టిక్కెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఇందులో ఐదేండ్ల కంటే ఎక్కువకాలం శిక్షపడ్డవారే అధికంగా ఉన్నారంటే ఆశ్చర్యమేమీ కాదు. ఎలాంటి విచారణ లేకుండానే దాదాపు పదివేల మందిని అధికారికంగానే ఎన్‌కౌంటర్ల ద్వారా ఫినిష్ చేసి ఆటవికపాలనకు తెరతీశారు యోగి. గుజరాత్‌లో దాదాపు 40వేల మంది మహిళలు గల్లంతయ్యారనే ఎన్సీఆర్బీ రిపోర్టుకు సమాధానమేది? అలాగే బిల్కిస్‌బానో కేసు ఇంకా సమాజం మరిచిపోలేదు. మణిపూర్‌లో హింసకూ బీజేపీయే కారణం. ఆ రాష్ట్రంలో హింసను ఆపాలంటూ యూరోపియన్ యూనియన్ కోరడం గమనార్హం. మళ్లీ ఎన్నికలొస్తున్న వేళ, మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యూహారచనకు పూనుకుంది.

రాజ్యాంగానికి విలువనివ్వరు. న్యాయవ్యవస్థ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నారు. సీఆర్పీసీ, ఐపీసీ బుట్టదాఖలవుతున్నది. పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ప్రభుత్వాలను కూల్చేయడం ఆ పార్టీ నయా ఫాసిస్ట్ సంస్కృతి. పాలకులే నేరస్థులైతే, ప్రజలకు రక్షణేది? ప్రజాస్వామ్యానికి మనుగడేది? ఎవరు అవునన్నా... కాదన్నా, బీజేపీ నేర రాజకీయ కబంధహస్తాల్లో భారతావని విలవిల్లాడుతున్న మాట వాస్తవం.

ఉక్రెయిన్‌కు క్లస్టర్ బాంబులు దిగుమతి చేసిన అమెరికా!

శాంతి నెలకొనాల్సిన చోట మరింత అశాంతి తలెత్తేలా జోబైడెన్ సర్కార్ ఉక్రెయిన్‌కు క్లస్టర్ బాంబులు పంపింది. సంక్షోభాన్ని మరింత తీవ్రతరం కావించేందుకు, రష్యా మీద మరిన్ని ఆంక్షలతో నష్టపరిచేందుకు నాటో కూటమి పూనుకుంది. దానికి ప్రతిగా దాడులను మరింత తీవ్రం చేయడంతో పాటు, ఉక్రెయిన్ నుంచి నల్లసముద్రం ద్వారా జరుగుతున్న ధాన్య ఎగుమతుల ఒప్పందం నుంచి రష్యా తప్పుకుంది. ఆదివారంతో ముగిసిన ఒప్పందాన్ని అది పొడిగించలేదు. దీంతో 45 దేశాలకు ఉక్రెయిన్ ధాన్య ఎగుమతులపై అనిశ్చితి ఏర్పడింది. నౌకలకు భద్రత లేనందున రవాణా నిలిచిపోనుంది. గతేడాది టర్కీ చొరవతో ఐరాస మధ్యవర్తిత్వంలో కుదిరిన ఒప్పందం మేరకు ఉక్రెయిన్ రేవుల దిగ్బంధనాన్ని రష్యా ఎత్తివేసింది. దానికి ప్రతిగా తమ ఆహార ధాన్యాలు, ఎరువుల ఎగుమతులపై పశ్చిమ దేశాలు ఆంక్షలను తొలగించలేదని పుతిన్ విమర్శించాడు. మూడు ఉక్రెయిన్ రేవుల నుంచి వివిధ దేశాలకు 3.28 కోట్ల టన్నుల గోధుమలు, ఇతర ధాన్యాలు, పొద్దుతిరుగుడు పువ్వుల నూనె ఎగుమతి జరిగింది. వీటిలో 46శాతం ఆసియా, 40శాతం పశ్చిమ ఐరోపా, 12శాతం ఆఫ్రికా, రెండు శాతం తూర్పు ఐరోపా దేశాలకు వెళ్లాయి. దాంతో గత ఏడాది మార్చి నుంచి ఇటీవలి వరకు ప్రపంచ మార్కెట్లో ఆహార ధరలు 23శాతం వరకు తగ్గినట్లు తేలింది. తిరిగి పరిస్థితి మొదటికి రావటంతో సోమవారం నాడు చికాగో మార్కెట్లో గోధుమల ముందస్తు ధర 3.5శాతం పెరిగింది. వెంటనే



ఎం. కోటేశ్వరరావు
8331013288

> మానవ హక్కుల బృందాలు విమర్శించినా ఖాతరు చేయకుండా నిషేధిత క్లస్టర్ బాంబులను (పలు రకాల బాంబుల గుత్తి) ఉక్రెయిన్‌కు సరఫరా చేసి సంక్షోభాన్ని ప్రమాదకర మలుపు తిప్పేందుకు అమెరికా పూనుకుంది. ఎనభై కోట్ల డాలర్ల విలువగల పాకేజ్‌లో భాగంగా ఇప్పటికే వాటిని అక్కడకు తరలించింది. ఒక వేళ వాటిని తమ మీదకు వదిలితే తాము కూడా ప్రయోగించేందుకు తమ వద్ద భారీగా నిల్వలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ హెచ్చరించాడు. ఒక రష్యా జర్నలిస్టుతో మాట్లాడినప్పుడు ఈఅంశాన్ని చెప్పాడు.

ఒప్పంద పునరుద్ధరణ జరగకపోతే భారత్‌తో సహా అనేక దేశాల మీద ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఒప్పందాన్ని కొనసాగించలేదనే ఆగ్రహంతో క్రిమియా ద్వీపాన్ని రష్యా ప్రధాన భూభాగాన్ని కలిపే వంతెన పేల్చివేసేందుకు ఉక్రెయిన్ దాడి జరిపింది. పాక్షికంగా దెబ్బతిన్న వంతెనను వెంటనే రాకపోకలకు పునరుద్ధరించినట్లు పుతిన్ సర్కార్ ప్రకటించింది. దీనికి ప్రతిగా భారీ ఎత్తున నల్లసముద్రంలోని రేవు, ఉక్రెయిన్ ఇతర ప్రాంతాల మీద రష్యా పెద్దఎత్తున వైమానికదాడులు జరుపుతున్నట్లు మంగళవారంనాడు వార్తలొచ్చాయి. తమ తూర్పు ప్రాంతంలో పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ తమ అదుపులోనే ఉందని ఉక్రెయిన్ మిలిటరీ అధికారి చెప్పాడు. లక్ష మందికి పైగా మిలిటరీ, తొమ్మిది వందలకు మించి ట్యాంకులను రష్యా మోహరించిందని అన్నాడు.

మానవ హక్కుల బృందాలు విమర్శించినా ఖాతరు చేయకుండా నిషేధిత క్లస్టర్ బాంబులను (పలు రకాల బాంబుల గుత్తి) ఉక్రెయిన్‌కు సరఫరా చేసి సంక్షోభాన్ని ప్రమాదకర మలుపు తిప్పేందుకు అమెరికా పూనుకుంది. ఎనభై కోట్ల డాలర్ల విలువగల పాకేజ్‌లో భాగంగా ఇప్పటికే వాటిని అక్కడకు తరలించింది. ఒక వేళ వాటిని తమ మీదకు వదిలితే తాము కూడా ప్రయోగించేందుకు తమ వద్ద భారీగా నిల్వలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ హెచ్చరించాడు. ఒక రష్యా జర్నలిస్టుతో మాట్లాడినప్పుడు ఈఅంశాన్ని చెప్పాడు. గతంలో అమెరికా వీటిని ప్రయోగించిన ప్రాంతాలలో జరిగిన ప్రాణ నష్టం, వనరుల విధ్వంసం కారణంగా వాటిని నిషేధించారు. కొన్ని సందర్భాలలో కొన్ని బాంబులు పేలవు. వాటి గురించి తెలియక ఎవరైనా ముట్టుకుంటే సంవత్సరాల తరువాత కూడా మందుపాతరల మాదిరి పేలే ముప్పు ఉంది. గగనతలం నుంచి విమానాలు, భూమి, సముద్రాల మీద నుంచి కూడా వీటిని ప్రయోగించవచ్చు. గతంలో ఇవి పేలినపుడు మరణించిన వారిలో 94శాతం మంది పౌరులు కాగా 40శాతం మంది పిల్లలు ఉన్నారు. వీటిని రూపొందించే పద్దతిని బట్టి ఒక్కో గుత్తిలో కొన్ని డజన్ల నుంచి గరిష్టంగా ఆరువందల బాంబులను అమర్చవచ్చు. తక్కువ మంది మిలిటరీ, పరిమితమైన విమానాలు, ఓడలు, రాకెట్ వాహనాలతో భారీ నష్టం కలిగించవచ్చు.

ఈ బాంబులను రకరకాలుగా రూపొందిస్తున్నారు. మామూలుగా ఒక బాంబును వేస్తే ఒక చోటే నష్టం కలిగిస్తుంది. కానీ ఈ గుత్తి బాంబు వేసిన తరువాత అది అనేకంగా విడిపోయి విస్తృత ప్రాంతంలో పేలుళ్లకు కారణమవుతుంది. మనుషులను చంపటంతో పాటు రోడ్లు, వాహనాలు, విద్యుత్ లైన్లు ఇలా ఆ ప్రాంతంలో ఏవి ఉంటే వాటిని ధ్వంసం చేస్తాయి. కొన్ని సందర్భాలలో మానవాళి, పంటలకు ముప్పు కలిగించే జీవ, రసాయనాలతో కూడా బాంబులను రూపొందిస్తున్నారు. యుద్ధం, ఇతర సందర్భాలలో పౌరులను హెచ్చరించేందుకు, బెదిరించేందుకు రూపొందించిన కరపత్రాలను కూడా ఈ బాంబుల ద్వారా వెదజల్లిన ఉదంతాలు ఉన్నాయి. వివిధ దేశాల్లో ఇవి కలిగించిన అపార నష్టాన్ని చూసిన తరువాత 2008 మే30వ తేదీన డబ్లిన్ నగరంలో 107 దేశాలు వీటి ఉత్పత్తి, వినియోగం, బదిలీ, నిల్వ చేయరాదని ఒక అవగాహనకు వచ్చాయి, అదే ఏడాది డిసెంబరు మూడున ఓస్లో నగరంలో ఒప్పందం మీద సంతకాలు చేశాయి. 2010 ఆగస్టు ఒకటి నుంచి అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం 111 దేశాలు సంతకాలు చేసి పార్లమెంట్లలో ఆమోదముద్ర వేశాయి, మరో పన్నెండు దేశాలు సంతకాలు చేసినా తదుపరి ప్రక్రియను పూర్తి చేయలేదు. మన దేశం, అమెరికా, చైనా, రష్యా, ఉక్రెయిన్, పాకిస్థాన్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ఒప్పందంలో చేరలేదు. నాటోలోని ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ వంటి పద్దెనిమిది దేశాలు కూడా ఒప్పందాన్ని అమలు చేస్తున్నవాటిలో ఉన్నాయి. అవి కూడా అమెరికాను నివారించేందుకు పూనుకోలేదు. అయిష్టంగానే తాము ఉక్రెయిన్‌కు అందచేస్తున్నట్లు జో బైడెన్ ప్రపంచాన్ని నమ్మించేందుకు చూశారు. రెండవ ప్రపంచ యుద్ధంలో దురాక్రమణకు పూనుకున్న నాజీ సేనల మీద 1943లో నాటి సోవియట్ కురుస్క్ ప్రాంతంలో వీటిని వేసింది. అదే ఏడాది ఇంగ్లాండ్‌లోని గ్రిమ్స్‌బై ప్రాంతం మీద నాజీ సేనలు వెయ్యి బటర్ ఫ్లై బాంబులు వేశాయి.

ఇండో చైనాను ఆక్రమించుకొనేందుకు పూనుకున్న అమెరికా 1960, 70 దశకాల్లో వియత్నాం, లావోస్, కంపూచియాల మీద వాటిని వేసింది. ఒక్క వియత్నాం మీదనే 4,13,130 టన్నుల బాంబులు, లావోస్ మీద 27 కోట్లు వేసింది. రెడ్‌క్రాస్ సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం లావోస్‌లోని 17 రాష్ట్రాలలో ఇప్పటికీ యేటా మూడు వందల మంది చొప్పున అవి పేలి మరణిస్తున్నారు. అక్కడ 8కోట్ల బాంబులు పేలలేదని అంచనా. అవి ఎక్కడ పడిందీ కనుగొనటం ఎంతోకష్టం. ఎప్పుడైనా పేలవచ్చు. 1975-88 సంవత్సరాల్లో మొరాకో మిలిటరీ వీటిని తిరుగుబాటుదార్ల మీద వేసింది. 1978లో లెబనాన్‌పై దురాక్రమణ జరిపిన ఇజ్రాయెల్ వాటితో దాడులు చేసింది. ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్-అమెరికా రెండూ కూడా వాటితో దాడులు జరిపాయి. బ్రిటన్ 1982 ఫాక్‌లాండ్స్ దాడిలో అర్జెంటీనా మీద వేసింది. ఇరాక్‌పై దురాక్రమణ దాడిలో అమెరికా, దాని మిత్ర పక్షాలు 61వేల వైమానిక దాడులలో వీటిని వదిలాయి. బోస్నియాపై 1992-95లో యుగోస్లావ్ సేనలు, 1994-96లో చెచెన్ తిరుగుబాటుదార్లపై రష్యా, 1995లో క్రోషియాపై సెర్బ్, 1996-99లో సూడాన్ మిలిటరీ దక్షిణ సూడాన్ తిరుగుబాటుదార్ల మీద, ఇంకా ఎరిట్రియా, ఇథియోపియా, అల్బేనియా, కొసావావార్‌లో నాటోసేనలు, జార్జియాపై 2008లో రష్యా, సిరియా, ఎమెన్ తదితర చోట్ల కూడా వీటిని వినియోగించారు.



రష్యా ఉక్రెయిన్ మీద వేసినట్లు గతంలో నాటో కూటమి ఆధారంలేని ఆరోపణలు చేసింది. తాజాగా అమెరికా వాటిని ఇవ్వటాన్ని సమర్ధించుకొనేందుకు ముందుగానే ఈ ప్రచారం చేసినట్లు దీన్ని బట్టి అర్ధమవుతోంది. పట్టణాల మీద వీటిని వేయకూడదని రాతపూర్వకంగా ఉక్రెయిన్ నుంచి హామీ పొందినట్లు నమ్మించేందుకు అమెరికా చూస్తోంది. కొంత మంది ఇలా అందచేతతో తలెత్తే చట్టపరమైన అంశాల గురించి చర్చలు చేస్తున్నారు. నాటోలోని కొన్ని అమెరికా మిత్రదేశాల నుంచి కూడా విమర్శలు వచ్చాయి. తప్పని చెబుతూనే ఉక్రెయిన్ ఆత్మరక్షణకు ఇస్తున్నారు గనుక అర్ధం చేసుకున్నామంటూ సమర్ధించాయి. ఐదు వందల రోజుల సంక్షోభం తరువాత ఎందుకు ఇప్పుడు వీటిని అమెరికా సరఫరా చేస్తున్నది అనే ప్రశ్న తలెత్తటం సహజం. రష్యా అదుపులో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు తాము ప్రతిదాడులు జరుపుతున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. దాదాపు నెల రోజులు కావస్తున్నా, ఎలాంటి పురోగతి లేకపోగా భారీ నష్టాలను చవి చూస్తున్నట్లు వార్తలు. ట్యాంకులు, శతఘ్నులను పెద్ద ఎత్తున నష్టపోయింది. దీనికి ప్రధాన కారణం ఆ ప్రాంతాలలో రష్యన్లు భారీ సంఖ్యలో మందుపాతరలను అమర్చినట్లు, కందకాలను తవ్వినట్లు వెల్లడికావటంతో ఉక్రెయిన్, నాటో మిలిటరీ అంచనాలు తప్పాయి.వాటిని దాటుకొని ముందుకు పోవటం అంటే ప్రాణాల మీదకు తెచ్చుకోవటమే. అందుకే ఆ ప్రాంతాల మీద క్లస్టర్ బాంబులను వేయటం తప్ప మరొకమార్గం లేదనే నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇవి కందకాల మీద, బహిరంగంగా ఉన్న ట్యాంకులు, శతఘ్నులను పేలుళ్ల జరిపి నష్టపరుస్తాయి. పేలని బాంబులు, వాటితో పాటు జారవిడిచే మందు పాతరలను తప్పించుకొని పుతిన్ సేనలు ముందుకు పోవటం కూడా ఇబ్బందే.

> తాము ఉక్రెయిన్‌కు పంపిన ఈ బాంబుల్లో పేలనివి 2.35శాతమే ఉంటుందని, ఎంతో మెరుగుపరచిన పరిజ్ఞానంతో రూపొందించినట్లు అమెరికా నమ్మించచూస్తోంది. అయితే దాని రక్షణశాఖ జరిపిన పరీక్షల్లో పేలనివి 14 నుంచి 20శాతం అంతకంటే ఎక్కువే ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌కు వాటిని అందించటమంటే అక్కడి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పటమే కాదు, తీవ్ర పర్యవసానాలకూ దారి తీస్తుంది. ఉద్రిక్తతలను ఎగదోసే యుద్ధోన్మాదాన్ని ఎండగట్టాలి.

క్లస్టర్ బాంబులను గతంలో ప్రయోగించిన ప్రాంతాలన్నీ మిలిటరీ, పౌరులు కలసి ఉన్న ప్రాంతాలే కావటంతో అనేక మంది వీటిని నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ బాంబులలో రెండు నుంచి నలభై శాతం వరకు పేలే అవకాశం లేదని, చెట్లు, గుట్టలు, బురద ప్రాంతాల్లో పడినవి తరువాత ఎవరైనా వాటిని కదిలించినప్పుడు లేదా అవేమిటో తెలియని పిల్లలు, ఇతరులు వాటిని ముట్టుకున్నప్పుడు పేలి ప్రాణాలు తీస్తాయి. తాము ఉక్రెయిన్‌కు పంపిన ఈ బాంబుల్లో పేలనివి 2.35శాతమే ఉంటుందని, ఎంతో మెరుగుపరచిన పరిజ్ఞానంతో రూపొందించినట్లు అమెరికా నమ్మించచూస్తోంది. అయితే దాని రక్షణశాఖ జరిపిన పరీక్షల్లో పేలనివి 14 నుంచి 20శాతం అంతకంటే ఎక్కువే ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌కు వాటిని అందించటమంటే అక్కడి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పటమే కాదు, తీవ్ర పర్యవసానాలకూ దారి తీస్తుంది. ఉద్రిక్తతలను ఎగదోసే యుద్ధోన్మాదాన్ని ఎండగట్టాలి.



'గృహలక్ష్మి'లో వికలాంగుల విస్మరణ

స్వంత స్థలం కలిగి, ఇల్లు లేనటువంటి నిరుపేదలకు ఇంటిని నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం చేయడానికి గృహలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది యుద్ధ ప్రాతిపదికన అమలు చేయడానికి మార్గదర్శకాలను రోడ్లు, రవాణా, భవన నిర్మాణశాఖ జూన్ 21న జీఓ నెం.25ను విడుదల చేసింది. జీఓలో ఎస్సీ 20శాతం, ఎస్టీ 10శాతం, బీసీ, మైనార్టీలకు 50శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తామని ప్రకటించారు. కానీ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్స్ అమలు చేయడాన్ని విస్మరించింది. ఈ పథకం ద్వారా స్వంత స్థలం కలిగిన అర్హులైన నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం 3లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. వికలాంగులకు ఇచ్చే సాధారణ లబ్ధిలో 2016 ఆర్‌పిడి చట్టం సెక్షన్ 24ప్రకారం వికలాంగులకు 25శాతం అదనంగా చెల్లించాలి. అంటే గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రూ.3.75లక్షలు ఆర్థిక సహాయం చేయాలి. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకంలో వికలాంగులకు 25శాతం అదనంగా చెల్లిస్తున్నది. గృహలక్ష్మి పథకం అమలు కోసం విడుదల చేసిన మార్గదర్శకాల్లో వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలలో 5శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని 2018 జనవరి 1న విడుదల చేసిన జీఓ నెం.1 ఆదేశాలను విస్మరించారు. అధికారుల అలసత్వం వలన గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు కానటువంటి పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48లక్షల మంది వికలాంగులున్నారు. కానీ ఈ మధ్య కాలంలో తెలంగాణ డిసెబుల్డ్ స్టడీ ఆఫ్ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02లక్షల మంది ఉన్నారు.



ఎం. అడివయ్య
9490098713

తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12.2శాతం మంది వికలాంగులు ఉన్నారు. దేశ సగటు కంటే నాలుగు రెట్లు ఎక్కువ మంది వికలాంగులు మన రాష్ట్రంలో ఉన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్లు 5,16,890 మందికి పంపిణీ చేస్తుంది. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంలో వికలాంగులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో 5శాతం రిజర్వేషన్స్ వికలాంగులకు అమలు చేయాలని 2016 ఆర్‌పిడి చట్టం సెక్షన్ 37(బి) సూచిస్తుంది. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 25లో కులాల వారిగా రిజర్వేషన్స్ అమలు చేయాలని పేర్కొన్నారు. కానీ వికలాంగులకు అమలు చేయాల్సిన రిజర్వేషన్స్ పై జీఓలో లేదు. జీఓ 1, 2016 ఆర్‌పిడి చట్టానికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసింది. వికలాంగుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు. కానీ చట్ట ప్రకారం వికలాంగులకు దక్కాల్సిన రిజర్వేషన్స్ అమలు చేయకుండా మోసం చేస్తున్నారు. ప్రభుత్వాలు జీఓలు విడుదల చేస్తున్నప్పుడు వికలాంగులకు 5శాతం కేటాయించే విధంగా వికలాంగుల సంక్షేమశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. కానీ రాష్ట్రంలో అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ నిర్లక్ష్యం వికలాంగుల పాలిట శాపంగా మారుతోంది. ప్రభుత్వం విడుదల చేసిన జీఓలో ఏముందో లేదో తెలియనటువంటి స్థితిలో వికలాంగుల సంక్షేమశాఖ ఉంది. వివిధ శాఖల అధికారులు 2016 ఆర్‌పిడి చట్టానికి తూట్లు పొడుస్తుంటే పర్యవేక్షించాల్సిన కమిషనర్ ఏమి పట్టనట్లుగా ఉండటం బాధాకారం. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు తప్పనిసరిగా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని నిబంధన ఉంది. ఈ నిబంధన ప్రకారం చాలా మంది వికలాంగులకు అన్యాయం జరుగుతోంది. ఆహార భద్రత కార్డ్‌తో సంబంధం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలి. ప్రభుత్వం ఇచ్చే 3లక్షల రూపాయలు ఏమాత్రం సరిపోవు. వికలాంగులకు ప్రభుత్వమే ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలి. జీఓ నెం.25ను సవరించి వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయించుకోవడానికి ఉద్యమానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది.

పశ్చిమ బెంగాల్.. పంచాయతీ ఎన్నికల ప్రహసనం!

పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన మూడంచెల పంచాయతీ ఎన్నికల సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) తన రాజకీయ ప్రత్యర్థులపై, తమకు వ్యతిరేకంగా ఓటు వేస్తారని భావించిన ప్రజలపై పదేపదే తీవ్ర స్థాయిలో హింసాకాండకు దిగింది, బెదిరింపులకు పాల్పడింది. పోలింగ్ ప్రక్రియలోని ప్రతి దశలోను (నామినేషన్లు దాఖలు చేయడం నుండి, ప్రచారం, జులై 8 పోలింగ్ రోజున, జులై 11 ఓట్ల లెక్కింపు రోజున) అభ్యర్థులపై, ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులపై దాడులు జరిగాయి. ఓటర్లను బెదిరించడం, వారిని పోలింగ్ బూత్‌లకు వెళ్ళి, ఓటు వేయనీయకుండా అడ్డుకోవడం, బ్యాలట్ బాక్సులను ఎత్తుకెళ్లడం, పోలింగ్ బూత్‌లను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు దిగారు. ఓటింగ్ క్రమంలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారు.

చివరగా, అనేక చోట్ల పోలింగ్ ఫలితాలు తమకు అనుకూలంగా రావడం లేదని గ్రహించడంతో, ఓట్ల లెక్కింపు క్రమంలో పెద్ద ఎత్తున అవకతవకలకు దిగడం, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌంటింగ్ ఏజెంట్లను లెక్కింపు జరిగే ప్రాంతాల నుండి బయటకు వెళ్ళగొట్టడం, ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలను నాశనం చేయడం, ఫలితాలను తారుమారు చేయడం వంటి పనులకు దిగారు. సీపీఐ(ఎం) అభ్యర్థులు గెలుపొందారని, వారికి ఎన్నికైనట్లు సర్టిఫికెట్లను ఇచ్చే సమయంలో తృణమూల్ గూండాలు వాటిని లాక్కుని, చించివేసినట్లు అనేక వార్తలు వచ్చాయి. అత్యంత దారుణమైన కేసుల్లో ఒకటి భానగర్‌లో జరిగింది. అక్కడ ఐఎస్ఎఫ్ అభ్యర్థి జెహనారా బీబీ జిల్లా పరిషత్ ఎన్నికల్లో గెలుపొందారు. కానీ అక్కడ తృణమూల్ అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటించడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ మోసానికి వ్యతిరేకంగా స్థానికులు తీవ్ర నిరసన వ్యకం చేశారు. దాంతో అర్ధరాత్రి సమయంలో, వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. అక్కడికక్కడే ముగ్గురు మరణించారు. మొత్తమ్మీద ఈ ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింసాకాండలో 60మంది చనిపోయారు.

ఈ అన్ని అక్రమాల్లోనూ ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు, పాలక పార్టీతో కుమ్మక్కవడం ఈ ఎన్నికల్లో మరో కలవరపరిచే అంశం. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పాత్ర ఈ మొత్తం క్రమంలో అత్యంత అవమానకరంగా ఉంది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల్లో తణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని ప్రధాన స్రవంతిలోని మీడియా ప్రకటించింది. రాజకీయ నిర్ధారణల కోసం ఈ ఎన్నికల ఫలితాలను విశ్లేషించడానికి ప్రయత్నించడంలో ఎలాంటి అర్థం లేదు. మొత్తం ఎన్నికల ప్రక్రియ అంతా ఒక ప్రహసనంగా మారింది. పంచాయతీ సంస్థలన్నింటినీ తన వశం చేసుకోవడానికి తృణమూల్ కాంగ్రెస్ చేసిన ప్రయత్నంలో ప్రజాస్వామ్యం ఛిద్రమైంది. అయితే, ఈ ప్రజా స్వామ్య వ్యతిరేక దాడి... కొన్ని హృదయపూర్వకమైన దృశ్యాలను అడ్డుకోలేకపోయింది. 2018 పంచాయతీ ఎన్నికల సమయంలో మాదిరిగా కాకుండా, ఈ ఎన్నికల్లో మొదట నుండి టిఎంసి గూండాల దౌర్జన్యాలకు ప్రజా ప్రతిఘటన తీవ్రంగా ఉంది. సీపీఐ(ఎం), వామపక్ష సంఘటన అభ్యర్థులు, మద్దతుదారులు ఈ బెదిరింపులకు, భౌతిక దాడులకు ఎదురొడ్డి నిలబడిన ఘటనలు వందలాదిగా ఉన్నాయి. పోలింగ్ రోజున, వేలాదిమంది ప్రజలు టిఎంసి గూండాలను ఎదిరించి, బారికేడ్లను ఛేదించుకుని, తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు క్రమంలో ఫలితాలను తారుమారు చేయాలని పన్నాగాలు పన్నిన పాలక పార్టీకి ఈ అనుభవం కలవరం కలిగించింది. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించింది వామపక్షాలు, కాంగ్రెస్ అన్న విషయం కూడా ఈ పంచాయతీ ఎన్నికల్లో వెల్లడైంది. దాంతో టిఎంసి భయోత్పాత ఎత్తుగడలకు ప్రధాన లక్ష్యాలుగా మారింది కూడా ఈ పార్టీలవారే. వీరితో



పోలిస్తే బీజేపీ ఇటువంటి దాడులకు గురైంది తక్కువే. ఈ కారణంగానే, టిఎంసి, బీజేపీలు ఒకే వర్గ ప్రాతిపదికను పంచుకుంటాయి. గ్రామీణ సంపన్నుల్లో, వారి పరాన్నభుక్కుల్లో వాటికి మద్దతు ఉంది.

గ్రామీణ ప్రాంతాల్లో టిఎంసి ఆధిపత్యం గత దశాబ్ద కాలంగా అది ఏర్పాటు చేసుకున్న, నిర్వహించిన నెట్‌వర్క్ నుండే వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో నయా సంపన్నులు ఈ పార్టీకి ప్రధాన మద్దతుగా ఉన్నారు. గ్రామీణ బెంగాల్‌లోని రాజకీయ ఆర్థికవ్యవస్థ అంతా అన్ని స్థాయిల్లోని టిఎంసి కార్యకర్తలు వసూలు చేసే రెంట్ (ముడుపులు)తో నిండిపోయి ఉంటుంది. వీరు ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులను 'కట్ మనీ' (కమిషన్లు) ద్వారా స్వాహా చేస్తుంటారు. వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులయ్యేందుకు ప్రజల నుండి బలవంతంగా వసూలు చేసే కమిషన్లు ఇవి. టిఎంసి అభీష్టాన్ని అమలు చేసే నయా సంపన్నులు, వారి ఏజెంట్ల అవినీతి, శక్తి వంతమైన నెట్‌వర్క్ ఇది. ముడుపులకు, బలవంతపు వసూళ్ళకు పంచాయతీలను దౌర్జన్యంగా హస్తగతం చేసుకోవడం, వాటిపై ఆధిపత్యం కలిగి ఉండడం చాలా కీలకం. ఈ నెట్‌వర్క్ పరిధిలోనే, దోపిడీ సొమ్ము పంచు కోవడంపై ఘర్షణలు, విభేదాలు తలెత్తాయి. అదే సమయంలో, తృణమూల్ పెంచి పోషించే ఈ ముఠాలు, రాజకీయ ప్రత్యర్థులపై, అలాగే అసమానతలు, ప్రయోజనాలను కొల్లగొట్టడంపై ఎవరైనా అసమ్మతి గళాన్ని వినిపిస్తే వారి నుంచి ఈ పథకాల ప్రయోజనాలను లాగేసుకోవడం అనేది తృణమూల్ కాంగ్రెస్ చేతిలో ఒక ఆయుధంగా మారింది.

ఈ అవినీతి-క్రిమినల్ బంధాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) వామపక్ష శక్తులు పోరాడుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పటి నుండి గత రెండేళ్ళలో, టిఎంసి అవినీతి బంధాలకు పెరుగుతున్న వ్యతిరేకతలో వామపక్షాల పాత్ర ప్రధానంగా ఉంది. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో వామపక్షాలపైనే ఎక్కువగా హింసాత్మక దాడులు చోటుచేసుకున్నాయి. నిరంతరంగా జరుగుతున్న పోరాటాలు, విపరీతంగా జరుగుతున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ సీపీఐ(ఎం) వామపక్షాలు, ఇతర లౌకిక మిత్రులు అందరూ కలిసి ప్రజా ప్రయోజనాలను మరింత ముందుకు తీసుకెళ్ళడాన్ని కొనసాగిస్తారు. తృణమూల్ పాలనపై పోరుసల్పుతారు. అత్యంత అధ్వాన్న ప్రత్యామ్నాయమైన బీజేపీని కూడా వారు కృత నిశ్చయంతో వ్యతిరేకిస్తారు.

> అత్యంత దారుణమైన కేసుల్లో ఒకటి భానగర్‌లో జరిగింది. అక్కడ ఐఎస్ఎఫ్ అభ్యర్థి జెహనారా బీబీ జిల్లా పరిషత్ ఎన్నికల్లో గెలుపొందారు. కానీ అక్కడ తృణమూల్ అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటించడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ మోసానికి వ్యతిరేకంగా స్థానికులు తీవ్ర నిరసన వ్యకం చేశారు. దాంతో అర్ధరాత్రి సమయంలో, వారిపై పోలీసులు కాల్పులు జరిపారు. అక్కడికక్కడే ముగ్గురు మరణించారు. మొత్తమ్మీద ఈ ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింసాకాండలో 60మంది చనిపోయారు.

బీజేపీ విషపూరిత, ప్రజాస్వామ్య వ్యతిరేక దాడులను ఎదుర్కొనడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ సమాయత్తమ వుతున్న వేళ... బెంగాల్‌లో టిఎంసి విషపూరితమైన ప్రజాస్వామ్య వ్యతిరేక దాడులు... ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడుతున్నట్టు పోజు పెట్టేందుకు బీజేపీకి అవకాశమిస్తున్నాయి. తద్వారా ప్రతిపక్షాల ఐక్యతకు తృణమూల్ తీవ్ర హాని కలిగిస్తున్నది.

-'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,100	▲ 120
22 క్యారెట్లు	- 55,100	▲ 120
కిలో వెండి	- 81,400	▲ 100

ఇండియా...

(మొదటిపేజీ తరువాయి)

చేసిన ఉమ్మడి విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ ఇండియా కూటమి తదుపరి సమావేశం ముంబయిలో నిర్వహించనున్నట్టు తెలిపారు. కూటమి సమన్వయానికి 11 మందితో కూడిన కోఆర్డినేషన్ కమిటీ, దాని కన్వీనర్‌ను ప్రకటిస్తామని, ప్రచార మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ముంబయి సమావేశంలోనే ఆ ప్రక్రియ పూర్తి అవుతుందని అన్నారు. ఐఎన్‌డీఐఏ ఉద్దేశం ఐక్యంగా పోరాడటమే. అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పేర్కొన్నారు.

దేశం మా కుటుంబం, దాని కోసం పోరాడుతాం : ఉద్ధవ్ ఠాక్రే

'ప్రధాని నరేంద్ర మోడీ 'కుటుంబం కోసం' పనిచేస్తున్నాని అంటున్నారు. 'అవును, దేశం మొత్తం మా కుటుంబం. మేము దాని కోసం పోరాడుతున్నాం". "ప్రజల మనస్సులలో తదుపరి ఏమి జరుగుతుందో అనే భయం ఉంది. కాబట్టి చింతించకండి. మేం ఇక్కడ ఉన్నామని వారికి భరోసా ఇవ్వాలనుకుంటున్నాము. ఒక వ్యక్తి, లేదా ఒక పార్టీ దేశం కాదు. దేశం ప్రజలందరిది". ఈ సమావేశంలో మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ (కాంగ్రెస్), సీతారాం ఏచూరి (సీపీఐ(ఎం), డి.రాజా (సీపీఐ), తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ (డీఎంకె), బీహార్ సీఎం నితీశ్ కుమార్ (జేడీయూ), పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ (టీఎంసీ), ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్ (ఆప్), జార్ఖండ్ సీఎం హేమంత్ సొరెన్ (జెఎంఎం), లాలూ ప్రసాద్ యాదవ్, తేజశ్వీ యాదవ్ (ఆర్జేడీ), శరద్ పవార్ (ఎన్సీపీ), అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ), ఉద్ధవ్ ఠాక్రే (శివసేన), ఒమర్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), మెహబూబా ముఫ్తీ (పీడీపీ), వైకో (ఎండీఎంకె), దీపాంకర్ భట్టాచార్య (సీపీఐఎంఎల్), ఈఆర్ ఈశ్వరన్ (కెఎండీకే), కెఎం ఖాద్రీ మోహిద్దీన్ (ఐయుఎంఎల్), జయంత్ చౌదరి (ఆర్ఎల్‌డీ) తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభమైన వెంటనే కేరళ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీకి సమావేశంలో నేతలు నివాళులర్పించారు.

ఆగస్టు 10న చలో పార్లమెంట్

- ఎన్పీఎస్ నుంచి ఓపీఎస్‌కు మార్చాలి : సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ జీఎస్ మర్రి రాఘవరావు



నవతెలంగాణ- హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ స్కీం (ఎన్పీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10వ తేదీ చలో పార్లమెంట్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య తెలిపారు. ఈ ఆందోళనల్లో రైల్వే కార్మికులతో పాటు ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుదీర్ఘకాలంగా ఈ డిమాండ్ పరిష్కారం కోసం ఉద్యోగులు ఆందోళనలు నిర్వహిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని విమర్శించారు. అందువల్ల ఉద్యోగుల నిరసనను పెద్ద ఎత్తున తెలిపేందుకే చలో పార్లమెంట్ నిర్వహిస్తున్నట్టు వివరించారు. బాలాసోర్ రైలు ప్రమాదంపై స్పందిస్తూ, రైల్వేలో కొత్త లైన్లు, కోచ్ ఫ్యాక్టరీలు, కార్ఖానాలు వస్తున్నాయనీ, దానికి తగినట్టు సిబ్బంది నియామకాలు లేవని అన్నారు. పనిఒత్తిడి వల్లే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. సుదీర్ఘకాలంగా రైల్వేలో రిక్రూట్‌మెంట్ లేదన్నారు. లోకో పైలట్లు 9 గంటలు పనిచేయాల్సి ఉండగా, వారితో 12 గంటలు పనిచేయించుకుంటున్నారనీ, అన్ని విభాగాల్లో ఈ తరహా పనిభారాలే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తక్షణం ఖాళీ పోస్టుల్ని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ్ అధ్యక్షులు ప్రభాకర్ ఆంద్రూ, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు భరణి భాను ప్రసాద్, పీఎస్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి : జాక్టో



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) కమిటీని ఏర్పాటు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లో జాక్టో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జాక్టో చైర్మెన్ జి సదానందంగౌడ్, సెక్రటరీ జనరల్ ఎం రాధాకృష్ణ, కోశాధికారి కె కృష్ణుడు, నాయకులు ఎం పర్వత్‌రెడ్డి, చైతన్య హేమచంద్రుడు, మోహన్‌రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, గౌరీశంకర్, డివి రావు, జి రాములు, కె జయబాబు, ఎస్ విఠల్, శివప్రసాద్, జి నగేష్ యాదవ్, దానయ్య వరలక్ష్మి, బబితా తదితరులు పాల్గొన్నారు. మంగళశారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల కోర్టు వివాదాన్ని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్‌ను నూతన విధివిధానాలతో ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల కాంట్రిబ్యూషన్ తీసుకుని త్వరితగతిన అమలు చేయాలని కోరారు. పండిట్, పీఈటీల అప్‌గ్రెడేషన్‌ను వెంటనే అమలు చేయాలని తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఈ–కుబేర్‌లో ఉన్న పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయుల అప్పీళ్లన్నింటినీ పరిష్కరించాలనీ, 13 జిల్లాల్లో నిలిచిపోయిన స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత చదువు కోసం ఉన్న 342 జీవోను అమలు చేయాలని తెలిపారు. అన్ని పాఠశాలల్లో సర్వీసు పర్సన్లను నియమించాలని పేర్కొన్నారు. టీఆర్టీ చేయనందున విద్యార్థుల సంఖ్య ఆధారంగా విద్యా వాలంటీర్లను నియమించాలని తెలిపారు. ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమ కార్యాచరణను ప్రకటించాలని తీర్మానించామని వివరించారు.

మోడీకి తప్ప.. ప్రజలకు ప్రగతి లేదు

అనేక రెట్లు పెరిగిన పేదరికం, నిరుద్యోగం

- ధరల పెరుగుదల.. ప్రజల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వాలు
- 'ఉపాధి'ని రద్దు చేసేందుకు కుట్ర
- ఆయనను మళ్లీ గెలిపిస్తే దేశం నాశనమే..: అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు విజయ రాఘవన్
- నాగార్జునసాగర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు ప్రారంభం

నవతెలంగాణ- మిర్యాలగూడ

"ప్రధాని మోడీకి విదేశీ పర్యటనలు, విమానాల కొనుగోలు తప్ప.. ప్రజల కష్టాలు, ధరల పెరుగుదలపై పట్టింపు లేదు.. 9 ఏండ్ల కాలంలో మోడీ ప్రగతి తప్ప ప్రజల ప్రగతి కనిపించడం లేదు.. ఆయన్ని మళ్లీ గెలిపిస్తే దేశం నాశన మౌతుంది" అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు విజయ రాఘవన్ అన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్‌లో రెండు రోజులపాటు జరగనున్న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సమావేశాలు మంగళవారం ప్రారంభమ య్యాయి. ముందుగా సంఘం జెండాను విజయ రాఘవన్ ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. 9 ఏండ్లలో దేశంలో నిరుద్యోగం, పేదరికం అనేక రెట్లు పెరిగిందని, ఉపాధి అవకాశా లు లేక పేద ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని, భవిష్యత్తులో ఈ చట్టం లేకుండా చేయాలనే లక్ష్యంతోనే మోడీ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టంతోనే గ్రామీణ పేదలు కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు.

ఒకవైపు కార్పొరేట్ శక్తులకు మద్దతు ఇస్తూ మరోవైపు ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా వారికే కట్టబెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ప్రాంతాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. అనేక రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి ప్రతిపక్ష ప్రభుత్వాలను పడగొట్టా రన్నారు. మీడియాను, సోషల్ మీడియాను మోడీ గుప్పెట్లో పెట్టుకొని అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామీణ పేదలకు చేసింది ఏమీ లేదని చెప్పారు.

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడూ వివరించి ప్రజలను చైతన్యపర్చాలని కార్యకర్తలకు సూచించారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు, పోరాటాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు ఈ సమావేశాలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. రైతన్న, ఉపాధి కూలీలు, కార్మికులను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. అనంతరం రాష్ట్రాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి, ఎంపీ శివ దాసన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, కూన్ రెడ్డి నాగిరెడ్డి, బొజ్జ వెంకులు తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవులతో నిర్మించిన నాగార్జునసాగర్

శ్రమజీవుల సంఘటిత శక్తికి, దేశ సమైక్యతకు, భారతీయ ఇంజినీర్ల ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని మాజీ ఎమ్మెల్యే, ఆహ్వాన సంఘం అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాల్లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. 60 ఏండ్ల కిందట నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. 22 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని చెప్పారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ఆనాడు జరిపిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆ స్ఫూర్తితో పేదల పక్షాన వ్యవసాయ కార్మిక సంఘం వర్గ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేస్తూ అనేక సంస్కరణలను తీసుకొస్తోందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు. దీనికోసం వ్యవసాయ కార్మిక సంఘం కూలీలను సమీకరించి వారిలో చైతన్యం తీసుకొచ్చి ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. దేశవ్యాప్త ఉద్యమాలకు ఈ సమావేశాలు నాంది పలకాలన్నారు.

ప్రారంభ ఉపన్యాసంలో జూలకంటి



గెస్ట్ లెక్చరర్లకు నిరాశ!

(మొదటిపేజీ తరువాయి)

1,654 మంది అతిథి అధ్యాపకులు, 52 మంది ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన లెక్చరర్లను తీసుకునేందుకు అనుమతిచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు వారి సేవలను వినియోగించుకోవాల్సి ఉంటుంది.

కలెక్టర్ చైర్మెన్‌గా కమిటీ ఏర్పాటు

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్ట్ లెక్చరర్ల నియామకాలకు సంబంధించి ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ మంగళవారం నోటిఫికేషన్‌ను జారీ చేశారు. బుధవారం జిల్లాలు, సబ్జెక్టుల వారీగా డీఐఈవోలు ఖాళీల సంబంధించిన జాబితాను పత్రికా ప్రకటనలు విడుదల చేస్తారని వివరించారు. గెస్ట్ లెక్చరర్ల కోసం అర్హులైన వారు ఈనెల 24 వరకు దరఖాస్తు చేసేందుకు తుది గడువు ఉందని తెలిపారు. 26న వాటిని పరిశీలిస్తారని పేర్కొన్నారు. 27న జిల్లా, సబ్జెక్టుల వారీగా మెరిట్ జాబితాను సెలెక్షన్ కమిటీ ప్రకటిస్తుందని వివరించారు. 28న జిల్లా కలెక్టర్లు గెస్ట్ లెక్చరర్ల కేటాయింపునకు సంబంధించి ఎంపిక చేస్తారని తెలిపారు. వచ్చేనెల ఒకటో తేదీలోగా ఎంపికైన వారు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని ప్రిన్సిపాళ్లకు రిపోర్టు చేయాలని సూచించారు. ఇతర సమాచారం కోసం జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో సంప్రదించాలని కోరారు. ఎంపిక చేసిన గెస్ట్ లెక్చరర్లను చేర్చుకోవాలని కాలేజీల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. అయితే గెస్ట్ లెక్చరర్ల నియమాకం కోసం ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం జిల్లా కలెక్టర్ చైర్మెన్‌గా కమిటీని ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇందులో జాయింట్ కలెక్టర్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా మంజూరైన సబ్జెక్టుల వారీగా ఖాళీ పోస్టుల వివరాలను డీఐఈవోలకు ప్రిన్సిపాళు అందించాలని కోరారు. అర్హులైన వారే డీఐఈవో కార్యాలయంలో దరఖాస్తు చేయాలని సూచించారు. సంబంధిత సబ్జెక్టుకు సంబంధించిన పీజీలో వచ్చిన మార్కుల ఆధారంగా 1:3 నిష్పత్తి ప్రకారం మెరిట్ జాబితాను ప్రకటిస్తామని పేర్కొన్నారు. స్థానికంగా ఉండే వారికి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపికైన వారు మూడు సెట్ల విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలను ఒరిజినల్‌తో కలిపి ప్రిన్సిపాళ్ల వద్ద పరిశీలన చేసుకోవాలని కోరారు. గత విద్యాసంవత్సరంలో చివరి పనిదినం వరకు పని చేసిన వారు మంజూరైన పోస్టులో వర్క్‌లోడ్ ఉంటే పునరుద్ధరిస్తామని వివరించారు. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు విధానం ఉంటుందని స్పష్టం చేశారు. ఇద్దరు పార్ట్ టైం జూనియర్ లెక్చరర్లు (ఎంటీఎస్), ఒక సీనియర్ లెక్చరర్ (ఎంటీఎస్), 53 మంది పార్ట్‌టైం లెక్చరర్లు (అవర్లీ బేస్‌డ్), 44 మంది పార్ట్ టైం ల్యాబ్ అటెండెంట్ల సర్వీసులను జూన్ ఒకటి నుంచి వచ్చేఏడాది మే 31 వరకు పది నెలల వరకు కొనసాగిస్తామని తెలిపారు. 52 మంది ఔట్‌సోర్సింగ్ ద్వారా ఆఫీసు సబార్డినేట్లు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో స్వయం సహాయక బృందాల ద్వారా ఎంపికైన వారిని జూన్ ఒకటి నుంచి పది నెలలపాటు తీసుకుంటా మని పేర్కొన్నారు.

గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాలి

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పదేండ్లుగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాలని గెస్ట్ లెక్చరర్ల సంఘం–2152 అధ్యక్షులు దామెర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ డిమాండ్ చేశారు. పాత వారి స్థానంలో కొత్త వారి నియామకం కోసం నోటిఫికేషన్ జారీ చేయడం సరైంది కాదని విమర్శించారు. ప్రభుత్వం పాతవారిని కొనసాగించాలని అనుమతిస్తే ఇంటర్ విద్యా కమిషనర్ కొత్త వారిని ఎంపిక చేయడమేంటనీ ప్రశ్నించారు. వెంటనే కమిషనర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతేడాది వేతనాలను పెండింగ్‌లో ఉంచి కొత్త వారిని ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్ చొరవ తీసుకుని గెస్ట్ లెక్చరర్లకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

ప్రజాస్వామ్యంలో అధికార మార్పిడి అవసరమే : అమర్త్యసేన్



న్యూఢిల్లీ: ప్రజాస్వామ్యంలో తరచూ అధికార మార్పిడి జరుగుతుం డాలని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్ అభిప్రాయపడ్డారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం ఫెడరల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రయత్నాలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయన ఓ వార్తాసంస్థకు ఇంటర్వ్యూ ఇస్తూ మణిపూర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం జోక్యం చేసుకోవాలని సూచించారు. 'ప్రజాస్వామ్యం తరచుగా అధికార మార్పిడిని కోరుకుంటుంది. అయితే తరచుగా జరిగేది ఏమంటే అందుకు అవసరమైన బలాన్ని మెజారిటీ ఓటర్లు మైనారిటీ పార్టీలకు ఇవ్వరు' అని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష పార్టీలు ఒంటరిగా, బలహీనంగా ఉండడం కంటే చేయీ చేయీ కలిపి అడుగులు ముందుకు వేస్తే అధికారాన్ని సమతూకం చేయవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా గత నెలలో పాట్నాలో జరిగిన ప్రతిపక్షాల సమావేశాన్ని ప్రస్తావించారు. మణిపూర్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోడీ న్యాయసమ్మతమైన, సమతూకమైన స్వభావమున్న ఓ ప్రకటన చేస్తారని తాను ఆశించానని అమర్త్య చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై దాఖలైన పరువునష్టం కేసుపై అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఇలాంటి కేసులో పార్లమెంట్ సభ్యుడెవరూ అరెస్ట్ కావడం కానీ, దిగువసభలో సభ్యత్వం కోల్పోవడం కానీ తాను చూడలేదని అన్నారు. ఇది చాలా దురదృష్టకరమైన పరిణామమని తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) నిర్మాణాత్మక పాత్ర పోషిస్తే తాను ఆశ్చర్యపడతానని చెప్పారు. భారత్‌లో యూసీసీ ఏం చేస్తుందనే విషయం పైన, దాని ప్రతికూల పరిణామాల పైన తాను ఆందోళన చెందుతున్నానని అమర్త్యసేన్ తెలిపారు.

అంతా మోడీనే..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్డీఏ కూటమి తీరిది. ప్రతిపక్షాల సమావేశానికి పోటీగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని అశోక హోటల్‌లో మంగళవారం ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 38 పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన 38 పార్టీలలో చాలా వరకు చిన్న మిత్ర పక్షాలే ఉన్నాయి. కొన్ని పార్టీలకు ఒక్క ఎంపీ కూడా లేరు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ తమది సమయం పరీక్షించిన కూటమి అని అన్నారు. ఎన్డీఏ ప్రాంతీయ ఆకాంక్షల అందమైన ఇంద్రధనస్సు అని, ఇది బలవంతపు కూటమి కాదని అన్నారు. " ఎన్డీఏ సంకీర్ణం బలవంతం చిహ్నం కాదు. సంకీర్ణం, సహకారం చిహ్నం. ఎన్డీఏలో ఏ పార్టీ చిన్నది లేదా పెద్దది కాదు. మనమందరం ఒకే లక్ష్యం వైపు కలిసి నడుస్తున్నాం" అని ప్రధాని మోడీ అన్నారు. రాజకీయాల్లో పోటీ ఉండాలి కానీ నాయకులు శత్రువుల్లా ప్రవర్తించకూడదని అన్నారు. ప్రతిపక్షాల ఏకైక గుర్తింపు ' ఎన్డీఏను దుర్వినియోగం చేయడమేనని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అవినీతిని అన్ని విధాలుగా నిలిపివేసిందని, ప్రభుత్వ పథకాల లీకేజీని అరికట్టిందని అన్నారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా సానుకూల రాజకీయాలు చేశాం. ప్రతిపక్షంలో మేము అప్పటి ప్రభుత్వాల కుంభకోణాలను బయటపెట్టాము. కానీ, ప్రజల తీర్పును ఎప్పుడూ అవమానించలేదు. పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మేం ఎప్పుడూ విదేశీ శక్తుల సహాయం తీసుకోలేదు. దేశానికి ఉద్దేశించిన అభివృద్ధి పథకాల్లో మేం ఎప్పుడూ అడ్డంకులు సృష్టించలేదు" అని అన్నారు. ఎన్డీఏ అంటే ఎన్యూ ఇండియా, డెవలప్‌మెంట్, ఎఆస్పిరేషన్ అని ప్రధాని మోడీ అన్నారు. ఈ సమావేశంలో జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితీన్ గడ్కరీ (బీజేపీ), నాగాలాండ్ సీఎం నీఫియు రియో (ఎడీపీపీ), మేఘాలయా సీఎం కాన్రాడ్ సంగ్మా (ఎన్‌పీపీ), మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే (శివసేన షిండే), పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి (ఏఐఎన్ఆర్ కాంగ్రెస్), అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్ (ఎన్సీపీ చీలికవర్గం), అనుప్రియా పటేల్ (అప్నాదల్), పవన్ కళ్యాణ్ (జనసేన), పలనీ స్వామి (అన్నాడీఎంకె), దుష్యంత్ చౌతాలా (జేజేపీ), థామస్ (కేరళ కాంగ్రెస్ (థామస్)), ఉపేంద్ర సింగ్ కుష్వాహా (రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ), ముకేశ్ సహానీ (వికాశీల్ ఇన్సాన్ పార్టీ), జితిన్ రామ్ మాంఝీ (హిందుస్థానీ అవామ్ మోర్చా), చిరాగ్ పాశ్వాన్ (ఎల్‌జేపీ), రాందాస్ అథ్వాలే (ఆర్‌పీఐ), అతుల్ బోరా (ఏజీపీ), ప్రకాష్ రాజ్‌భర్ (ఎస్‌బీఎస్‌పీ), సంజయ్ నిషాద్ (నిషాద్ పార్టీ) తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ అసమానతలపై చర్యలు తీసుకోండి

- ఐరాస, ప్రపంచబ్యాంక్‌కు ఆర్థికవేత్తల వినతి

న్యూఢిల్లీ : ప్రపంచంలోని అసమానతలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వివిధ దేశాలకు చెందిన 236 మంది సీనియర్ ఆర్థికవేత్తలు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి అంటోనియో గుటెర్రెస్, ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాలను కోరారు. ఈ మేరకు వారు ఓ లేఖ రాశారు. నోబెల్ బహుమతి గ్రహీత, కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జోసెఫ్ స్టిగ్‌లిజ్, మాసాచూసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అమ్‌హస్ట్ జయతీ ఘోష్ రూపొందించిన ఈ లేఖపై 67 దేశాల ఆర్థికవేత్తలు సంతకాలు చేశారు. ప్రపంచంలోని అసమానతలు సామాజిక, పర్యావరణ లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయని వారు ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. లక్ష్యాల సాధనపై ప్రభావం చూపే ఆర్థిక, ద్రవ్య, సామాజిక విధానాలను అంచనా వేసుకోవాల్సిన అవసరం ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు. 'గత పాతిక సంవత్సరాలలో తొలిసారిగా అటు పేదరికం, ఇటు సంపద...రెండూ పెరిగాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 2019–2020 మధ్యకాలంలో అంతర్జాతీయంగా అసమానతలు వేగవంతంగా పెరిగాయి. ప్రపంచ జనాభాలో అత్యంత సంపన్నులైన 10% మంది ప్రపంచంలోని 52% సంపదను అనుభవిస్తున్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న నిరుపేదలు అందులో 8.5% మాత్రమే సంపాదిస్తున్నారు. కోట్లాది మంది ప్రజలు పెరుగుతున్న ఆహార ధరలు, ఆకలితో ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు గత దశాబ్ద కాలంలో బిలియనీర్ల సంఖ్య రెట్టింపైంది' అని ప్రస్తావించారు.

రాష్ట్రాలకు షాక్!

(మొదటిపేజీ తరువాయి)

అరుణాచల్ ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, లడక్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, కేరళ, జార్ఖండ్, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్‌తో పాటు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కూడా నివాస గృహాలు మంజూరు చేయలేకపోయాయని కేంద్రం తెలిపింది.

కేంద్రం నిర్మించాలని భావిస్తున్న 2.95 కోట్ల నివాస గృహాలలో 2.04 కోట్ల గృహాలను సామాజిక ఆర్థిక కుల గణాంకాల (ఎస్ఈసీసీ) ప్రాతిపదికన రాష్ట్రాలకు కేటాయించారు. మిగిలిన 91 లక్షల గృహాలను దేశవ్యాప్తంగా 2018 జూన్–2019 మార్చి మధ్య జరిపిన ఆవాస్ సర్వే ఆధారంగా కేటాయించారు. అయితే కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మాత్రం కేంద్రం విధించిన గడువు జూన్ 30 లోగా 1,44,220 గృహాలను మంజూరు చేయలేకపోయాయి. వీటిలో ఎస్ఈసీసీ గణాంకాల ఆధారంగా కేటాయించినవి 7,496 కాగా మిగిలిన 1,36,724 గృహాలు ఆవాస్ జాబితా లోనివి. ప్రారంభంలో ఉత్తరప్రదేశ్‌కు 34.72 లక్షల గృహాలు కేటాయించారు. అయితే తమకు అదనపు కేటాయింపులు జరపాలని ఆ రాష్ట్రం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కూడా అయిన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు.

గడువు ముగిసిందని...

గ్రామీణ ప్రాంతాలలో కనీసం ఇరవై ఐదు చదరపు మీటర్ల విస్తీర్ణంలో పక్కా ఇళ్లు నిర్మించాలని ఈ పథకంలో నిర్దేశించుకున్నారు. ప్రతి లబ్దిదారుకు మైదాన ప్రాంతమైతే రూ.1.2 లక్షల వరకూ, కొండ ప్రాంతమైతే రూ.75 వేల నుండి రూ.1.30 లక్షల వరకూ అందజేస్తారు. పథకానికి అవసరమయ్యే నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయి. అర్హులైన లబ్దిదారులకు నివాస గృహాలు మంజూరు చేసేందుకు కేంద్రం జూన్ 30వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. గడువు ముగిసినప్పటికీ 1,44,220 గృహాలను మంజూరు చేయలేక పోయారనే సాకుతో ఇప్పుడు ఆ కేటాయింపులను కేంద్రం ఉపసంహరించుకుంది.

గెస్ట్ లెక్చరర్లను విధుల్లోకి తీసుకోవాలి : ఏఐవైఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్ట్ లెక్చరర్లను సత్వరమే విధుల్లోకి తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె ధర్మేంద్ర మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గెస్ట్ లెక్చరర్ల తొలగింపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పదేండ్ల నుంచి పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను తొలగించి వారి స్థానంలో కొత్త వారి నియామకం కోసం నోటిఫికేషన్ ఇవ్వడం సరైంది కాదని తెలిపారు. వారంతా రేపోమాపో శాశ్వత ఉద్యోగులుగా మారిపోతారనే కారణంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. 2015లో రూ.పది వేల వేతనం తీసుకుంటూ ఉద్యోగం ప్రారంభించి ఇప్పుడు రూ.21 వేలు పొందుతున్నారని వివరించారు. తప్పుడు నివేదికలను ఓ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తే నిరుద్యోగులకు అన్యాయం చేయడం సరైంది కాదని తెలిపారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలనీ, లేదంటే అధ్యాపకుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు.

విద్యుత్, రైల్వే ప్రయివేటీకరణను ఆపాలి



విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలి

సీఐటీయూ జాతీయ సదస్సు తీర్మానం

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

విద్యుత్, రైల్వే రంగాలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్నట్టు సీఐటీయూ జాతీయ సదస్సు తీర్మానించింది. మంగళవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జరిగిన ఆల్ ఇండియా కన్వెన్షన్ ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణను నిలిపివేయాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ప్రాజెక్టును విరమించుకోవాలని డిమాండ్ చేసింది. ఉధృతంగా సమ్మెలు చేస్తున్న విద్యుత్ ఉద్యోగులను సదస్సు కొనియాడడంతో పాటు పోరాటానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ తీర్మానాలు ప్రవేశపెట్టారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 10 వరకు జిల్లా స్థాయి సదస్సులు నిర్వహించనున్నారు. సిఐటియుకి అనుబంధంగా ఉన్న అన్ని సంఘాలు ఇందులో భాగంగా కావాలని పిలుపు ఇచ్చారు. బ్లాక్, పంచాయతీ, గ్రామస్థాయిల్లో కూడా సదస్సులు నిర్వహిస్తామన్నారు. కరపత్రాల పంపిణీతో సహా అక్టోబర్ 25 నుండి నవంబర్ 2 వరకు విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 3న రైల్వే స్టేషన్ల వద్ద భారీ ప్రదర్శనలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు తెలిపారు. సీఐటీయూ అధ్యక్షురాలు కె. హేమలత మాట్లాడుతూ విద్యుత్తు, రవాణా, వైద్యం, విద్య తదితర అంశాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత నుంచి ప్రభుత్వం వైదొలిగి ప్రైవేట్‌కు అప్పగించిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం విధించిన లేబర్ కోడ్‌లతో సహా నిరంకుశ ధోరణిలో ముందుకు సాగుతోందని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే యూనియన్ల పనికి ఆటంకం కలిగిస్తూ, వర్గ పోలరైజేషన్ చేస్తూ బిజెపి సార్వత్రిక ఎన్నికల దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్‌లో మార్కెట్ ఆధారిత సంస్కరణల అన్ని ఎత్తుగడలను రద్దు చేయాలని, "స్మార్ట్ మీటర్"ను రద్దు చేయాలని అన్నారు. ప్రజా రవాణా, ఆరోగ్యం, విద్య, ఇతర ప్రజా సేవలను బలోపేతం చేయడానికి వనరులను సమీకరించడానికి కార్పొరేట్ పన్నును మెరుగుపరచాలని, సంపద పన్నును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. టికెటింగ్, నిర్వహణ సేవలతో సహా కీలకమైన రైల్వే కార్యాచరణ ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టరైజేషన్‌ను రద్దు చేయాలని అన్నారు. ఇండియన్ రైల్వేలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, భద్రత, నిర్వహణపై తగిన వ్యయం చేసి ప్రయాణికుల భద్రతను పెంచాలని పేర్కొన్నారు. సీఐటీయూ జాతీయ కార్యదర్శులు ఎలమరం కరీం, ఎఆర్ సింధూ, ఎం.సాయిబాబా, ఎంపి వివిధ రాష్ట్రాల నుండి సుమారు మూడు వందల యాభై మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ముసురేసింది

- 987 ప్రాంతాల్లో వర్షపాతం
- ఈ స్థాయిలో ఈ ఏడాది ఇదే తొలిసారి
- వచ్చే మూడు రోజులూ మోస్తరు నుంచి భారీ వర్షాలు
- కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం
- కొన్ని జిల్లాలకు రెడ్, పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రమంతటా మంగళవారం ముసురేసింది. ఉదయం నుంచి రాత్రి 10:30 గంటల వరకు 987 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. ఒకేరోజు ఇన్ని ప్రాంతాల్లో వర్షం కురవడం ఈ ఏడాది ఇదే తొలిసారి కావడం గమనార్హం. 418 ప్రాంతాల్లో మోస్తరు వర్షం పడింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురువగా, దక్షిణ తెలంగాణ అంతటా ఉదయం నుంచి జల్లులు పడుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, కొన్నిచోట అతిభారీ వర్షాలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న హెచ్చరించారు. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో కొన్ని ప్రదేశాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో ఆ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసింది. భారీ నుంచి అతి భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల జాబితాలో పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, సిద్దిపేట, వరంగల్, మెదక్, కరీంనగర్ ఉన్నాయి. ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆకాశం మేఘావృతమై ఉంది. చాలా చోట్ల పొద్దస్తమానం చిరుజల్లులు పడ్డాయి.

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో విద్యా సంవత్సరం 2023- 24 కోసం అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జోత్స్నప్రభ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆంగ్లము-2, తెలుగు-1 ,సంస్కృతం-1, రాజనీతి శాస్త్రం-2, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్-3, స్టాటిస్టిక్స్-1 మొత్తం 10 సబ్జెక్టులలో అధ్యాయపకుల నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత పీజీలో 55 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులు అని చెప్పారు. నెట్, సెట్, ఎం. ఫిల్ మరియు పి. హెచ్ డి చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంతకుముందు డిగ్రీ కళాశాలలో బోధనా అనుభవం ఉన్నవారు సర్వీస్ సర్టిఫికెట్ జతచేయాలని సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 22న సాయంత్రం వరకు కళాశాలలో తమ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. 25 నాడు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఐఎంఏ కార్యాలయంలో వేణుగోపాల్‌రెడ్డి సంతాప సభ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పని చేసిన డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్సటెన్షన్ మీడియా ఆఫీసర్ గాదెల వేణుగోపాల్‌రెడ్డి సంతాప సభ కోఠిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలోని కిర్లోస్కర్ హాల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, వివిధ జిల్లాల అధికారులు, వైద్య సిబ్బందితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

శాంతి, భద్రతల పరిరక్షణకు చర్యలు

- కమిషనర్ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ -నాగోల్

శాంతి, భద్రతల పరిరక్షణకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఐపీఎస్ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం నూతన ఎల్బీనగర్ డీసీపీ కార్యాలయం, నాగోల్ పోలీస్ స్టేషన్లను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎల్బీనగర్ డీసీపీ కార్యాలయం, నాగోల్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి, భద్రతలను అదుపులో ఉంచడానికి పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కమిషనరేట్ పరిధిలో ప్రపంచ స్థాయి కార్పోరేట్ కంపెనీలు, ప్రముఖ ఐటీ కంపెనీలు పని చేస్తున్నాయన్నారు. వారి క్షేమం కోసం 24 గంటలూ పెట్రోలింగ్ చేస్తూ.. నేరాలను అదుపులో ఉంచుతున్నారని పేర్కొన్నారు. అనంతరం నాగోల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సహకరించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి, నవచైతన్య యువజన సంఘం అధ్యక్షులు చెరుకు ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాత్విక్ గౌడ్, కోశాధికారి బద్దం మధు కుమార్ గౌడులను సన్మానించారు. తర్వాత వారందరికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ సత్యనారాయణ ఐపీఎస్, కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, డీసీపీ ఎల్బీనగర్ సాయి శ్రీ ఐపీఎస్, ఏసీపీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, పలువురు నాయకులు, సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీలో భారీగా బదిలీలు

- 26 మంది డీసీలను బదిలీ చేస్తూ కమిషనర్ ఆదేశాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో భారీగా డిప్యూటీ కమిషనర్లు బదిలీ అయ్యారు. జీహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న 26 మంది డిప్యూటీ కమిషనర్ల(డీసీ)లను బదిలీ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ డీ. రోనాల్డ్ రోస్ ఆదేశాలు జారీ చేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల కమిషనర్, జోనల్ కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 30 మంది డిప్యూటీ కమిషనర్లుండగా వారిలో 26 మందిని బదిలీ చేశారు. గతంలో నలుగురు డిప్యూటీ కమిషనర్లను బదిలీ చేసిన విషయం తెలిసిందే.

బదిలీ అయిన వారిలో...

మంగళవారం బదిలీ అయిన వారిలో సర్కిల్ 1 కాప్రా డీసీ ఎన్.శంకర్‌నాయక్ సర్కిల్ 30 బేగంపేట్ సికింద్రాకు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న పీ.ముఖుంద్‌రెడ్డిని సర్కిల్ 21కి బదిలీ చేశారు. సర్కిల్ 2లో పనిచేస్తున్న అరుణకుమారీ చరణ్‌ను సర్కిల్ 5కు బదిలీ చేయగా, అక్కడ పనిచేస్తున్న హెచ్. కృష్ణయ్యను సర్కిల్ 24కు బదిలీ చేశారు. సర్కిల్ 3లో పనిచేస్తున్న ఏ.మారుతీ దివాకర్‌ను సర్కిల్ 16కు, అక్కడ పనిచేస్తున్న కే.వేణుగోపాల్‌ను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సర్కిల్ 9లో పనిచేస్తున్న ఎస్.ఎన్.సూర్య కుమార్‌ను సర్కిల్ 27కు బదిలీ చేయగా, అక్కడ పనిచేస్తున్న ఏ.నాగమణిని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలంలో రిపోర్టు చేయాలన్నారు. సర్కిల్ 11లో పని చేస్తున్న డీ.జగన్ సర్కిల్ 12కు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎం.కే.అలీని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలన్నారు. సర్కిల్ 13లో పనిచేస్తున్న బీ.శ్రీనివాసును సర్కిల్ 2కు బదిలీచేశారు. సర్కిల్ 18లో పనిచేస్తున్న జీ.రజినికాంత్ రెడ్డిని సర్కిల్ 20కి బదిలీ చేశారు. సర్కిల్ 19లో పనిచేస్తున్న ఏ.రమేష్‌ను సర్కిల్ 23కు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న కే.రవికుమార్‌ను సర్కిల్ 11కు, సర్కిల్ 21లో పనిచేస్తున్న ఎన్.సుధాంషును సర్కిల్ 29కి బదిలీ చేశారు.

అక్కడ పనిచేస్తున్న టీ.దశరథ్‌ను సర్కిల్ 4కు బదిలీ చేశారు. సర్కిల్ 22లో పనిచేస్తున్న డీ.బాలయ్యను సర్కిల్ 14కు, అక్కడ పనిచేస్తున్న డి.దాఖునాయక్‌ను సర్కిల్ 9కి బదిలీ చేశారు. సర్కిల్ 24లో పనిచేస్తున్న పీ.రవీందర్ కుమార్‌ను సర్కిల్ 3కు బదిలీ చేశారు. సర్కిల్ 26లో పనిచేస్తున్న వీ.ప్రశాంతిని సర్కిల్ 18కి బదిలీ చేశారు. శేర్‌లింగంపల్లి జోన్ జేసీగా పనిచేసిన ఎల్.పీ.మల్లయ్యను సర్కిల్ 26కు బదిలీ చేశారు. పోచారం అసిస్టెంట్ మున్సిపాల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఏ.సురేష్‌ను సర్కిల్ 22కు డీసీగా నియమించారు. ఇబ్రాహీంపట్నం మున్సిపాల్ కమిషనర్‌గా పనిచేసిన ఎండీ యూసూఫ్‌ను సర్కిల్ 13కు డీసీగా బదిలీ చేశారు. సంగారెడ్డి మున్సిపాల్ కమిషనర్‌గా పనిచేసిన చంద్ర శేఖర్‌ను సర్కిల్ 19కి డీసీగా నియమించారు. నార్సింగి మున్సిపాల్ కమిషనర్‌గా పనిచేసిన సీ.సత్య బాబును సర్కిల్ 25కు డీసీగా బదిలీ చేశారు. అక్కడ డీసీగా పనిచేస్తున్న ఎం.మంగతాయారును జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. బదిలీ అయిన అధికారులు వెంటనే ఆయా సర్కిల్స్‌లో రిపోర్టు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

సంస్కృతి సంప్రదాయాలకు బోనాలు ప్రతీక

- ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ- సంతోష్ నగర్

బోనాలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట్ డివిజన్ డీఎంఆర్ఎల్ అధ్యక్షులు మద్దెల నరసింహా ఆధ్వర్యంలో మంగళవారం నల్ల పోచమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. తర్వాత ఆలయం కమిటీ ఆధ్వర్యంలో శాకాంబరీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, సహస్ర నామార్చన, సప్తశతి, పారాయణం, హారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీఐ ఆనంద్, కిషోర్, వనజ, మహిపాల్ రెడ్డి, సామ సుందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మను మంగళవారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అహ్మద్ భామ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ సెక్రెటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ అమరేందర్ రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. దీనికి నిరసనగా మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ.. ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తుందని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమ్మద్ బామ్, రంగారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు రియాజ్, బడంగ్ పేట్ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్, హుస్సేన్ యమాని, అబూబిన్ అలీ, శంకర్, మల్లేష్ బాబు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్సాఫ్ హోంగార్డు లక్ష్మణ్ గౌడ్



నవతెలంగాణ-నాగోల్

హోంగార్డు లక్ష్మణ్ గౌడ్ తనకు రోడ్డుపై దొరికిన మొబైల్ ఫోన్‌ను పోలీసుల ద్వారా బాధితుడికి అప్పగించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీపీ కార్యాలయంలో హోంగార్డుగా పని చేస్తున్న లక్ష్మణ్ గౌడ్.. మంగళవారం 10 గంటల ప్రాంతంలో విధులకు హాజరయ్యేందుకు నాగోల్ నుండి ఎల్బీనగర్‌లోని కమిషనర్ కార్యాలయానికి వెళుతున్నాడు. మార్గ మధ్యలో రోడ్డుపై పడి ఉన్న ఫోన్ కనిపించింది. హోంగార్డు లక్ష్మణ్ గౌడ్ వెంటనే ఈ విషయాన్ని ఎల్బీనగర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి, ఎస్ఐ నాగరాజులకు తెలియజేశారు. అంతేకాదు ఫోన్ పోగొట్టుకున్న బాధితుడిని గుర్తించి ఆయనకు కూడా సమాచారాన్ని ఇచ్చినట్లు లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. వెంటనే ఫోన్ బాధితుడు ఆలేటి రామకృష్ణ..ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. సీఐ అంజిరెడ్డి, ఎస్ఐ నాగరాజు ల సమక్షంలో లక్ష్మణ్ గౌడ్ ద్వారా బాధితుడు ఫోన్‌ను అందుకున్నాడు. తర్వాత బాధితుడు ఆలేటి రామకృష్ణ హోంగార్డు లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హోంగార్డు లక్ష్మణ్ గౌడ్‌ను.. సీఐ అంజిరెడ్డి, ఎస్ఐ నాగరాజులు అభినందించారు.

13వ రోజు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-హయత్‌నగర్

గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరు కుంది. ఈ మేరకు మంగళ వారం సీఐటీయూ ఆధ్వర్యంలో హయత్ నగర్ విజయవాడ జాతీయ హై వేపై భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు 13 రోజులుగా సమ్మె చేస్తున్నా...సీఎం కేసీఆర్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఒకవైపు కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేస్తుంటే...సిబ్బందిని సమ్మెకు పోతే మీ ఉద్యోగాలు తీసివేస్తామని సర్పంచులు బెదిరిస్తు న్నారని ఆరోపించారు. అంతేకాదు కొత్తవారిని పెట్టుకుం టామని, బూతులు కూడా తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది పరి స్థితి తుమ్మితే ఊసిపోయే ముక్కలాగా..వీరికి ఉద్యోగ భద్ర త, కనీస వేతనాలు, లేకుండానే భయపడి పని చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వెంటనే కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి.. సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనియెడల సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కనకయ్య, గుండె శివ, శంకరయ్య, సిబ్బంది వెంకటమ్మ, బాలయ్య, లింగం యాదమ్మ, కవిత, లక్ష్మమ్మ, మల్లయ్య, జ్యోతి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కుమారుడిపై కేసు నమోదు

నవతెలంగాణ-ధూల్ పేట్

కాంగ్రెస్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అరవింద్ కుమార్ యాదవ్‌పై హుస్సేనీఅలాం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదు అయింది. ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం..కాంగ్రెస్ మాజీ ఎంపీ కుమారుడు అరవింద్ కుమార్ యాదవ్‌కు, హుస్సేనీఆలాం గొల్ల కిడ్కీలో ఉంటే ప్రకాష్ యాదవ్, మధుకర్ యాదవ్‌లకు పార్కింగ్ విషయంలో గొడవ జరిగింది. వాగ్వాదం జరుగుతున్న టైంలో అరవింద్ కుమార్ కోపంతో బీర్ బాటిల్‌తో మధుకర్ బంధువు అయిన శ్రీకాంత్ పై దాడి చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో స్థానికులు జోక్యం చేసుకొని వారందరిని శాంతిపజేశారు. అక్కడి నుంచి ఆవేశంతో వెళ్లిపోయిన అరవింద్.. గోపాల్, నరేష్, మొహిసిన్‌తో సహా ఇతర స్నేహితులతో కలిసి అపార్టమెంట్ ఏరియాకు వచ్చి మధుకర్‌ను కొట్టారు. అంతేకాదు అతని ఇంటిలోని వస్తువులను కూడా ధ్వంసం చేశారు. అడ్డువచ్చిన మహిళలను అసభ్య పదజాలంతో దూషిస్తూ దౌర్జన్యం చేశారు. ఈ క్రమంలోనే మధుకర్ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, బంగారం, నగదు తీసుకెళ్లిపోయినట్టు వారు చెబుతున్నారు. తర్వాత మధుకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ వాస్తు కాలనీలోని మల్ల మైసమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపభాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, గట్ల రవీంద్ర, కల్యాణ్ యాదవ్, సురేష్, మచుకురి రాజు, భవానీ, రవి, ప్రసాద్, ప్రసాద్, మల్లేష్, చరణ్, లక్కీ, శ్రీకాంత్ రెడ్డి, విష్ణవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చైతన్యపురి

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంలో 'మర్రి'



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి మంగళవారం బోయిన్‌పల్లిలో పునర్నిర్మాణం పూర్తి చేసుకున్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ రంగారావు, ఏసీపీ శంకర్ రాజు, బోయినపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు, ఎస్సై రమేష్ నాయుడులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర రెడ్డి, పాండు యాదవ్, శ్యాంకుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, పెద్దల నరసింహ, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

సాయి వరప్రసాద్‌పై దాడి చేసి..

హత్యచేసిన వారిని శిక్షించాలని ధర్నా..







నవతెలంగాణ - మీర్ పేట్

సాయి వరప్రసాద్‌పై అమానుషంగా కత్తులతో దాడి చేసి.. హత్య చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుతూ బంధువులు, స్నేహితులు మంగళవారం సాయి వరప్రసాద్ మృతదేహంతో లలిత నగర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. పూర్తి వివరాలు... రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మీర్ పేట్ సర్వోదయ నగర్ కాలనీకి చెందిన మునుపటి సాయి వరప్రసాద్(22), నేతల సాయి యాదవ్ బోనాల పండుగ సందర్భంగా ఈ నెల 17న రాత్రి బీర్లు తీసుకొని జిల్లెలగూడ లలిత నగర్ చౌరస్తా నుండి మీర్ పేట్ వస్తున్నారు. ఈ సమయంలో అక్కడే ఉన్న నలుగురు యువకులు(పల్లె నితీష్ గౌడ్, కిరణ్ గౌడ్, సంతోష్ యాదవ్, పవన్, మరో ముగ్గురు).. బీరు బాటిల్స్ తీసుకొని వస్తున్న సాయి వరప్రసాద్, నేతల సాయిలను అడ్డగించారు. మీ దగ్గర ఉన్న బీరు బాటిళ్లను తమకు ఇవ్వాలని ఆ యువకులు గొడవకు దిగారు. మేము తెచ్చుకున్న బీర్లను మీకు ఎందుకు ఇవ్వాలని సాయి, వరప్రసాద్ లు ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య మాటలతో గొడవ పడుతూ కొట్టుకున్నారు. అంతలోనే నితీష్ గౌడ్, కిరణ్ గౌడ్‌లు తమ దగ్గర ఉన్న కత్తులతో సాయి వర ప్రసాద్ ను కడుపు కింది భాగంలో పొడవటంతో బాగా రక్తం కారిపోతుంది. వెంటనే సాయి వరప్రసాద్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారుజామున సాయి వరప్రసాద్ మృతి చెందారు. బంధువులు, స్నేహితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

నిందితులను శిక్షించి..బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా..

సాయి వరప్రసాద్‌పై కత్తులతో దాడి చేసి హత్య చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి. కఠినంగా శిక్షించాలని బంధువులు, స్నేహితులు ధర్నా చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా తొందరగా శిక్షను అమలు చేసి బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇళ్లు, రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని బంధువులు, స్నేహితులు డిమాండ్ చేశారు. దీనికి వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు. దాదాపు రెండు, మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి మృతుని ఇంటికి చేరుకొని నివాళులు అర్పించి.. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం నుండి మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఆట, పాటలతో ఘటాలు ఊరేగింపు





నవతెలంగాణ- సంతోషనగర్

మలక్‌పేట్, యాకూత్ పురా నియోజకవర్గం సైదాబాద్ శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహంకాళి జాతర మహోత్సవాలు కనుల పండువగా సాగాయి. కళాకారులు వివిధ వేషధారణలతో సందడి చేశారు. తర్వాత పలు వీధుల మీదుగా అమ్మవారి ఘటాల ఊరేగింపు, గావు పట్టే కార్యక్రమాలు కొనసాగాయి. ఈ క్రమంలో సైదాబాద్ కూడలి వద్ద ఉన్న ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం నుంచి దోబీఘాట్ వరకు రహదారి కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ చైర్మన్ జి.సుభాష్ చందర్జీ మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం పిష్ మార్కెట్లో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త కాపు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన ఫలహారం కుండి ఊరేగింపునకు ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, సీనియర్ నేతలు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాణి రుద్రమాదేవి, సంరెడ్డి సురేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత సైదాబాద్ డివిజన్ పూసల బస్తీ పరిధి జీవనజ్యోతి సంఘంలోని జయదుర్గా దేవాలయంలో అమ్మవారిని హోంమంత్రి మహమూద్ అలీ, మాజీ ఎంపీ మంద జగన్నాథం దర్శించుకున్నారు.





అమ్మవారి ఘట్టాల ఊరేగింపులో సామ సుందర్ రెడ్డి

డివిజన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన అమ్మవారి ఘట్టాల ఊరేగింపులో యాకూత్ పురా నియోజకవర్గం ఇంచార్జి సామ సుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మూడోసారి కూడా సీఎం కేసీఆర్ అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వప్న సుందర్ రెడ్డి, సంతోష్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, కుర్మ గూడ అధ్యక్షులు నర్సింగ్ రావు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సైబర్ భద్రతపై అవగాహన

- పాఠశాలకు 5 కంప్యూటర్లు విరాళం



నవతెలంగాణ -సంతోష్ నగర్

సైదాబాద్ మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఎంఈసీఎస్‌తో కలిసి మాతృశ్రీ కళాశాల.. 'సైబర్ భద్రత'పై అవగాహన కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా యాచారం మండలం రంగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎస్ఐ రిసోర్స్ పర్సన్‌లు జి. శ్రీనివాసులు, రమా సావిత్రి పట్నాయక్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు, ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేసేందుకు ఉన్నత్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ షాపింగ్, సైబర్ నేరాలు మొదలైన వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాలకు 5 కంప్యూటర్లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.మమత, యూబీఏ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రమేష్, ఎన్ఐఆర్‌డీపీఆర్, టి.విష్ణు, సి.ఎస్.ఐ కోఆర్డినేటర్, డాక్టర్ కె. సునీల్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-ఘట్కేసర్

మండల పరిధిలోని అంకుషాపూర్‌లో ఉన్న ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న కవిత సొప్పరి డాక్టరేట్ పొందారు. నగరంలోని జేఎన్టీయూ యూనివర్సిటీలో సీవీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. సుభాష్‌చంద్ర పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పరిణామాత్మక అల్గారిథమ్‌లను ఉపయోగించి డిజిటల్ వాటర్‌మార్కింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఆమెకు డాక్టరేట్ వచ్చినట్టు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేవరకు పట్టుదలతో కృషి చేయాలని ఆమె సూచించారు. తన తల్లిదండ్రులు యాదగిరి, సత్యమ్మకు డాక్టరేట్ అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా నారాయణ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ పులిమామిడి నారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం మేడ్చల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు నారాయణను సన్మానించారు. కేక్‌కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, సనోఫి కంపెనీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, మయూర ఇండియా కంపెనీ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, నాయకులు శ్మరణకుమార్, జయ, జ్యోతి, నరసింహ, నవీన్ కార్మికులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పావని



నవతెలంగాణ-ఘట్కేసర్

కొండాపూర్ రైల్వే బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ మంగళవారం ఆర్అండ్‌బీ సీఈ సతీష్‌కుమార్‌ను కలిశారు. మున్సిపాల్టీ రైల్వే వంతెన నిర్మాణ పనులల్లో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మాల్లారెడ్డి ఆదేశాల మేరకు ఆర్అండ్‌బీ సీఈ సతీష్‌కుమార్, ఎస్ఈ శ్రీనివాస్‌తో కలిసి వంతెన నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. గతంలో రైల్వే వంతెన నిర్మాణ టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ తొలగించి అతడి స్థానంలో కొత్త కాంట్రాక్టర్‌కు టెండర్ వేసేలా ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 21వ తేదీన రైల్వే వంతెన నిర్మాణానికి టెండర్ వేస్తున్నట్లు సీఈ సతీష్ కుమార్ తెలిపారని పేర్కొన్నారు. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ ప్రజల రైల్వే వంతెన నిర్మించకపోవడంతో పడుతున్న ఇబ్బందులను అధికారులకు చైర్‌పర్సన్ వివరించారు.

ముస్లింల శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-కీసర

ముస్లిం శ్మశాన వాటికల అభివృద్ధికి పాలకవర్గం కృషి చేస్తుందని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం పురపాలక సంఘం పరిధిలోని నాలుగో వార్డు భరత్‌నగర్‌లో ముస్లింల శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.11లక్షలు, 11వ వార్డు మధురా నగర్‌లోని ముస్లింల శ్మశాన వాటిక అభివృద్ధికి సుమారు రూ. 10లక్షలు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలందరికీ ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలన్నారు. కార్యక్ర మంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్ , కౌన్సిలర్లు లక్ష్మి ప్రియాంక, నగేష్, కో ఆప్షన్ సభ్యులు షఫీ, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తా

- కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని కార్పొరేటర్ గీత అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ రాజ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తానని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ లేకుండా అభివృద్ధి చేస్తానన్నారు. గత ప్రభుత్వాల హయంలో ఎన్నడూ జరగని విధంగా చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఏ ప్రభుత్వంలో హయాంలో అందుతున్నాయో చిల్కానగర్ డివిజన్ ప్రజలు తెలుసు అన్నారు. ఎలక్షన్‌లో ప్రజలు కచ్చితంగా ప్రతిపక్ష పార్టీలకు గుణపాఠం చెబుతారని వారు అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, ఎద్దుల కొండల్‌రెడ్డి, బాణాల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాలేందర్ ఎండీ. షఫీ గౌస్, అండాలు, సరిత, సుందర్, ఉమా, ఎండీ. షఫీ, సదానంద్‌చారి, గౌస్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్ చిన్న కాలనీ అసోసియేషన్ సభ్యులు గుండ్ల వేణు, నరసింహ, సత్యనారాయణ, రాము, హేమ, రేణుక, నాగమ్మ, సునీత, లక్ష్మీ, గుండ్ల పద్మ పాల్గొన్నారు.

యాదవ సంఘం సభ్యులతో కార్పొరేటర్ సమావేశం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్ తన నివాసంలో యాదవ సంఘం ఆలిండియా అఖిల భారత యాదవ మహాసభ జనరల్ సెక్రెటరీ ఆర్.లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ వైస్ ప్రెసిడెంట్ మైల కోల్ బాల మల్లేష్‌యాదవ్, ట్రెజరర్ దారబోయిన శ్రీనివాస్ యాదవ్‌తో మంగళవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో యాదవుల అభ్యున్నతికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ద్వారా ఎక్కువ మంది యాదవులకు లబ్ది చేకూరుతుందన్నారు. భవిష్యత్‌లో యాదవుల అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా మరింత కృషి చేద్దామని చర్చించినట్టు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బత్తుల శ్రీకాంత్ యాదవ్, తేళ్ల రమేష్ యాదవ్ పాల్గొన్నారు.


ఘనంగా నెల్సన్ మండేలా 105 జయంతి



నవతెలంగాణ-కాప్రా

దక్షిణాఫ్రికా విప్లవ యోధుడు నెల్సన్ మండేలా 105వ జయంతిని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం కమలానగర్ ఆఫీసులో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ట్రేడ్ యూనియన్ నాయకులు జి. శ్రీనివాస్, కోమటి రవి, నెల్సన్ మండేలా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోమటి రవి మాట్లాడుతూ.. నల్ల సూర్యుడుగా ప్రసిద్ధికెక్కిన నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాలో నల్ల జాతివారి హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో 28 ఏండ్లు జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. శాంతియుత పోరాటంతో విజయం సాధించిన ధీరోదాత్తుడని కొనియాడారు. దక్షిణాఫ్రికా దేశానికి అధ్యక్షుడై సుభిక్షంగా పాలన చేశాడని పేర్కొన్నారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. జాతి వివక్షతకు వ్యతిరేకంగా ఆయన భార్య విన్నీ మండేలా ఎంతో గొప్ప పోరాటాలు చేశారని చెప్పారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాసరావు, కృపాసాగర్, వెంకటేశ్వరరావు, ప్రసాద్‌బాబు, పి.బి చారి, గౌసియా, శోభ, ఆర్ ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'సుభాష్ రెడ్డికి పాదయాత్ర చేసే అర్హత లేదు'



నవతెలంగాణ- కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పాదయాత్ర చేసే అర్హత లేదని ఉప్పల్ అసెంబ్లీ బీజేపీ అధికార ప్రతినిధి ఎం. లక్ష్మణ్‌గౌడ్, చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నాథం, ఓబీసీ జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు రేగొండ వెంకటేశ్వర్లు అన్నారు. సుభాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి నాలుగున్నరేండ్లు పూర్తయిందన్నారు. ఆయన గెలిచాక ఏ ఒక్క కాలనీలో అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. వారు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు నెలల్లో ఎన్నికలు వస్తున్నందున అభివృద్ధి పేరుతో బస్తీలలో పాదయాత్ర చేయడం సిగ్గుచేటన్నారు. నాలుగున్నరేండ్లలో బస్తీలను కన్నెత్తి చూడని ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని చెప్పడం ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోడానికే అని ఎద్దేవా చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఫ్రీ వాటర్ అని ప్రకటించి, ఎన్నికలు అయిపోయాక ప్రజల నుంచి వేల రూపాయల బిల్లులు వసూలు చేస్తుందన్నారు. దళిత బంధు బీఆర్ఎస్ అనుచరులకు తప్పా మిగతావారికి ఎవరికీ ఇవ్వడంలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం వేల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అందులో ఏ ఒక్కరికీ ఇవ్వలేదని పేర్కొన్నారు. పెన్షన్స్, రేషన్‌కార్డు, కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. కొత్త కాలనీలలో మంచినీటి పైపులు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సమస్యలు అలానే ఉన్నాయని తెలిపారు.

బీఆర్ఎస్ వస్తే మూడు పంటలకు నీళ్లు..

- కాంగ్రెస్ వస్తే పొలాలన్నీ బీళ్లు
- కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి





నవతెలంగాణ-శామీర్‌పేట

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు పంటలకు నీళ్లు వస్తున్నాయని, కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలతో పొలాలన్నీ బీళ్లు వారుతాయని కార్మిక శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశాలమేరకు శామీర్‌పేట మండలంలోని లాల్గడిమలక్ పేట పరిధిలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన తీర్మానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తే వ్యవసాయానికి సరిపోతుందని మతిభ్రమించిన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వడంతో పాటు లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇస్తుంటే కాంగ్రెస్ నాయకులు చూడలేక అవాక్కులు చెవాక్కులు మాట్లాడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక రైతులు పొలాలను బీళ్లుగా ఉంచేవారని తెలిపారు. రైతులు బతుకు దేరువు కోసం గల్ఫ్ దేశాలు, ముంబాయి ఇతర ప్రాంతాలకు పోయేవారని పేర్కొన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రైతులకు మంచిరోజులు వచ్చాయని ఆనందం వ్యక్తంచేశారు. ఎద్దు ఏడిస్తే ఎవుసం నిలువదు..రైతు కన్నీరు పెడితే రాజ్యం నిలువదని వెల్లడించారు. ఇట్లే మాట్లాడితే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రైతులు సమాధి కట్టడం ఖాయమని పేర్కొన్నారు. తెలంగాణలో రైతులు మూడోసారి కేసీఆర్ సర్కారునే కావాలని కోరుతుంటే జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు అడోగడు... ఇడోగడు బీఆర్ఎస్‌పై పూటకో మాట..గడియకో వేషం వేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. వ్యవసాయం అంటే తెలియని రేవంత్‌రెడ్డికి రైతుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ సర్కారు మూడోసారి కొలువుదీరబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు నందా రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు కంఠం కృష్ణారెడ్డి, ఎంపీపీ ఎల్లుబాయి, జడ్పీటీసీ అనిత, ఏఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, కో అప్షన్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో/కంటోన్మెంట్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె 13వ రోజుకు చేరుకున్నదని, ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు, జేఏసీ నాయకులు మంత్రి మల్లారెడ్డి ఇంటికి వెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికులకు రూ.19వేల వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, సబ్బులు, నూనె, ఇవ్వాలని కోరుతూ జరుగుతున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే సీఎం కేసీఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ నాయకులు శివబాబు, ఏఐటీ యూసీ నాయకుడు జయచంద్ర, సీఐటీయూ ఘట్కేసర్ నాయకులు సబిదా, గ్రామపంచాయతీ నాయకురాలు చుక్కమ్మ, సుధాకర్, గిరిబాబు, తదితరులు ఉన్నారు.

చర్లపల్లి డివిజన్‌లో ఎమ్మెల్యే బేతి పాదయాత్ర



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాస్‌రెడ్డి సమస్యల పరిష్కారానికి పాదయాత్ర చేశారు. జనంలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ తక్షణ పరిష్కారానికి చేపట్టిన నమస్తే ఉప్పల్ పాదయాత్ర మంగళవారం చర్లపల్లి డివిజన్ చేరింది. వర్షంలోనే కుషాయిగూడలో పాదయాత్ర ప్రారంభించారు. నేరుగా ప్రజలతో మమేకమవుతూ సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. కుషాయిగూడ, హనుమాన్‌నగర్, భాగ్యనగర్ కాలనీ, వీఎన్‌రెడ్డి నగర్ కాలనీలలో పాదయాత్ర చేశారు. కుషాయిగూడలో తాగునీరు, డ్రయినేజీ, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యేకు తెలిపారు. బోర్వెల్ రిపేర్, వేలాడుతున్న విద్యుత్ వైర్లను ఆధునికరించి బంచ్‌కేబుల్ వేసి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. హనుమాన్ నగర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ వేసి డ్రయినేజీలోని వ్యర్థాలను తొలగించాలన్నారు.వీయన్ రెడ్డి నగర్‌లో స్టోమ్ వాటర్ డ్రైన్ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు చెప్పారు. పురాతన మ్యాన్ హెూల్స్‌పై కప్పులు వేయాలని, లోతట్టు ప్రదేశాల్లో నీరు నిలవకుండా చేయాలని, ఆసరా పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం కుషాయిగూడ బస్సు దావాఖాన ఆవరణంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, పాదయాత్రలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పాదయాత్రలో కార్పొరేటర్ జేర్రిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డప్పు గిరిబాబు, ప్రధాన కార్యదర్శి సారా అనిల్, స్థానిక నాయకులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, కడియాల బాబు, బొడిగె రాజు, గంప కృష్ణ, వినోద్, చంద్రమౌళి వెంకటేష్ ,నరసింహ, ఇన్నయ్య గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రంగు ప్రసాద్ గౌడ్, గుడి మధుసూదన్ రెడ్డి తిరుమలేష్ శైలేష్ రెడ్డి, శ్రావణ్, స్థానిక కాలనీవాసులు ఉన్నారు.

ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేలా కేసీఆర్ పాలన

- తీన్మార్ మల్లన్న
- పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిస్తే రూ.50వేలు ఇస్తానని హామీ



నవతెలంగాణ-కీసర

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసేలా సర్కార్ విద్యా విధానం ఉందని క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. కీసర మండల పరిధిలోని కీసర, యాద్గార్‌పల్లి, చిర్యాల్, భోగారం, నాగారం, దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాఠశాలలో సౌకర్యాలు, మధ్యాహ్న భోజనంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు తీన్మార్ మల్లన్న సొసైటీ ద్వారా సుమారు 12వందల మంది 9,10వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడు తూ.. ప్రత్యేక రాష్ట్రంలో కల్వకుంట్ల పాలనలో ప్రభుత్వ బడులను నిర్వీర్యం చేసేలా సర్కార్ పాలన నడుస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా విద్యకు బడ్జెట్ కేటాయింపులో ఢిల్లీ ప్రథమ స్థానంలో ఉండగా తెలంగాణ చివరి స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం తీన్మార్ మల్లన్న సొసైటీ నుండి స్వచ్ఛందంగా నోటు పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. పదో తరగతి ఫలితాల్లో మండలంలో టాపర్‌గా నిలిచిన వారికి రూ.50వేలు ఇస్తానని హామీ ఇచ్చారు.

పారిశుధ్య కార్మికుల సమ్మెకు మద్దతు

కీసర మండల పరిషత్ వద్ద జీపీ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు తీన్మార్ మల్లన్న సంఘీభావం తెలిపారు. నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని మల్లన్నతో కార్మికులు మొరపెట్టుకున్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని మల్లన్న డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీమ్ సభ్యులు వెంకట్ రెడ్డి, కర్రె గణేష్, సుంకరి అశోక్, గంగదారి భాను చందర్, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మొరుగు నవీన్, సుంకరి సందీప్, పోషబోయిన మోహన్ యాదవ్, మైలారం మహేష్, సంతోష్ రెడ్డి, గంద్ర కమలాకర్, రాగుల అరుణ్ ముదిరాజ్, గంగి ఆంజనేయులు, బర్లపాటి అరవింద్, రాగుల కిషోర్ తదితరులున్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా.. తూంకుంట మున్సిపాల్టీ

- చైర్మెన్ కారంగుల రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపాల్టీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశంలో వివిధ వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు రూ 1.66 కోట్లు మంజూరు చేయడానికి తీర్మానం చేశామని తెలిపారు. వారాంతపు సంతకు డ్రై-బజార్ వేలం వేయడానికి, స్వచ్ఛ భారత్ 2023కు సంబంధించి జాతీయ స్థాయి పోటీలకు తూంకుంట మున్సిపాల్టీ అర్హత సాధించడానికి అవసరమైన సిటిజెన్ ఫీడ్ బ్యాక్, (ఓడీఎఫ్‌ప్లస్), గార్బేజ్ ఫ్రీ సిటీ లాంటి విభాగాలలో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు ప్రణాళిక పై చర్చించామని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థతుల్లో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటుకు తీర్మానం చేశారు. కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ శ్రీ జైత్‌రాం నాయక్, వైస్ చైర్మెన్ వాణి వీరారెడ్డి, కౌన్సిలర్లు పూజా భరత్‌సింగ్, పొలమొల్ల పాండు, సింగిరెడ్డి రజనీ వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజు యాదవ్, కోమటిపల్లి సురేష్, త్రిగుళ్ల హరిబాబు, కోనేరు నర్సింగ్‌రావు, యాదమ్మ నర్సింగ్ రావు, ఉమ శ్రీనివాస్ ముదిరాజ్, నర్సింగ్‌రావుగౌడ్, కో-ఆప్షన్ సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

అల్వాల్‌లో .. అరుదైన జాతి పుష్పం



వతెలగాణ-సిటీబ్యూరో

హిమాలయాల్లో పెరిగే అరుదైన జాతి పుష్పం ఇప్పుడు దక్కన్ పీఠభూమిపై వెలసింది. హైదరాబాద్ నగరంలో అల్వాల్ ప్రాంతానికి చెందిన కాతుబండి మణెమ్మ, చలపతి రావుల నివాసంలో ఈ పువ్వులు వికసించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రహ్మకమల పుష్పాలను శ్వేత కమలమని కూడా అంటారనీ, ఈ పువ్వులు చాలా అరుదుగా పుష్పిస్తాయని తెలిపారు. ఉదయం మొగ్గలుగా ఉండి రాత్రి సమయంలోనే వికసించడం ఈ పువ్వుల ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఒకేసారి 20కి పైగా పూచే ఈ పూలు చలి, వర్షాకాలంలో పూస్తాయని తెలిపారు. తమ ఇంటిలో పుష్పించడం సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

రెక్కి నిర్వహించి.. ఇంట్లోకి చొరబడి..

- తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలు
- పాతనేరస్తుడు అరెస్టు



నవతెలంగాణ- జవహర్‌నగర్

కాలనీల్లో రెక్కి నిర్వహించి.. తాళం వేసిన ఇండ్లల్లో చొరబడి నేరాలను పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండకు తరలించారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం, డీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్ జిల్లా దేవరయాంజాలికి చెందిన జలగం చందు, భార్య నలుగురు పిల్లలతో కలిసి నివసముంటున్నాడు. లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విలాసవంతమైన జీవనానికి అలవాటుపడి కొంత కాలంగా జవహర్‌నగర్, కీసర, మేడిపల్లి, నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ఇండ్లల్లో దొంగతనాలు చేస్తూ జైలుకు వెళ్లి వచ్చాడు. రాత్రి సమయంలో కాలనీల్లో తిరుగుతూ గేటుకు తాళం వేసిన ఇంటిలోకి వెళ్లి బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం చేసి విక్రయించేవాడు. వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవాడు. పలుమార్లు జైలుకి వెళ్లినా బుద్ధి మారలేదు. పాత నేరస్తుడైన చందును జవహర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేసి 16తులాల బంగారం, కిలో వెండి స్వాధీనం చేసుకుని మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

ప్రత్యంగిరా దేవిని దర్శించుకున్న సినీ నిర్మాత అశ్వినీదత్



నవతెలంగాణ-చైతన్యపురి

ఆర్కే పురంలోని కుర్తాళం పీఠం వారాహి సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవిని ప్రముఖ చలనచిత్ర నిర్మాత అశ్వినిదత్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ వారికి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మారెళ్ళ సంజీవరావు శాస్త్రి , సాయికుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ప్రత్యామ్నాయంగా ఎదగబోతోంది : నందగిరి సతీష్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సూరారం కాలనీ రాజీవ్ గృహకల్ప ప్రాంతాలలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించి విస్తతంగా ప్రచారం చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అణగారిన వర్గాలకు సైతం న్యాయం జరగాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీ విధి విధానాలను రూపొందించిందని స్థానిక ఇన్‌చార్జ్ నందగిరి సతీష్ తెలిపారు. ప్రజల నుండి వస్తున్న స్పందన చూస్తుంటే ప్రజలు మార్పును కోరుకుంటున్నారని.. రాష్ట్రంలో జనసేన ప్రత్యామ్నాయంగా ఎదగబోతోందని తెలిపారు.

రహదారులపై
కుప్పలుగా భవన నిర్మాణ వ్యర్థాలు



- అర్ధరాత్రి వేళల్లో ఎక్కడపడితే అక్కడ డంపింగ్...
- ఖర్చు తగ్గించుకునేందుకు ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలు
- బల్దియా రేటు చాలా అధికమంటున్న సిటీజన్లు

నవతెలంగాణ-బాలానగర్



నగరంలోని భవన నిర్మాణ వ్యర్థాల రీ సైకింగ్ ప్లాంట్లను ప్రజలు పెద్దగా ఉపయోగించుకోవడంలేదు. ఖర్చు తగ్గించుకు నేందుకు అర్ధరాత్రి తర్వాత కన్స్‌ట్రక్షన్ సైట్‌కు దూరంగా రోడ్ల వెంట ఖాళీ స్థలాల్లో వ్యర్థాలను డంపు చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ వాహనాలలో తరలించాలంటే టన్నుకు రూ.405 కట్టాల్సి ఉంది. అంత మొత్తం కట్టలేనివారు ప్రయివేటు వాహనాలను ఆశ్రయి స్తున్నారు. టన్నుకు రూ.100 ఇచ్చి రోడ్ల వెంట డంప్ చేస్తున్నారు.

నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పారబోతలు లేకుండా ఫతులాలగూడ ఉండాలనే ఉద్దేశంతో బల్దియా ఫతుల్లాగూడ, జీడిమెట్లలో ఏర్పాటు చేసిన ప్లాంటు ఉన్నా ఉపయోగపడడం లేదు. మొన్నటివరకు ఒక్కో టన్నుకు రూ. 342 తీసుకున్న బల్దియా అధికారులు ఇప్పుడు రూ.405 లు వసూలు చేస్తున్నారు. ఒక చిన్న ఇంటిని కూల్చి దాని స్థానంలో కొత్త ఇల్లు కట్టాలంటే నిర్మాణ వ్యర్థా లను తరలించేందుకే రూ. 30 వేల వరకు ఖర్చు అవుతోం దని, వ్యర్థాల తరలింపు రేటును తగ్గిస్తే బాగుటుందని పలువురు అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేకపోతే వ్యర్థాలతో తయారు చేస్తున్న టైల్స్‌ను తక్కువ ధరకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో గ్రేటర్ వ్యాప్తంగా రోజూ మూడు వేల టన్నులకు పైగా భవన నిర్మాణ వ్యర్థాలు వచ్చేవని, వాటిని ప్రాసెస్ చేసేందుకు జీహెచ్‌ఎంసీ చర్యలు తీసుకుంది. ఫోన్ చేస్తే వచ్చి ప్రత్యేక వాహనాలలో తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేసింది. జీడిమెట్ల, ఫతుల్లా గూడలో ప్రయివేటు సంస్థ రాంకీ భాగస్వామ్యంతో రోజూ 500 టన్నుల కెపాసిటీతో రెండు రీసైకిలింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. కెపాసిటీకి మించి వ్యర్థాలు వస్తుండడంతో రాంకీకి కూడా ఆదా యం ఎక్కువగానే వచ్చినట్టు తెలిసింది. నెలకు దాదాపు రూ.7 నుంచి రూ. 8 కోట్లు వస్తున్నట్లు సమాచారం. మరో రెండు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న ట్లు జీహెచ్‌ఎంసీ ప్రకటించినప్పటికీ ఇంకా పనులు పూర్తికాలేదు.

రీయూజ్ మెటీరియల్ అధికం....

గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన భవన నిర్మాణ వ్యర్థాలను రీసైక్లింగ్ ప్లాంట్లకు తరలిస్తారు. అక్కడ సన్న ఇసుక, దొడ్డు ఇసుక, కంకర, రాయి. ఇలా ఒక్కోదాన్ని వేర్వేరు చేస్తారు. అయితే నిర్మాణ వ్యర్థాల్లో 80-20 సైజు కంకర 30 శాతం, ముడి ఇసుక 20 శాతం, ముదురు ఇసుక 20 శాతం, దొడ్డ కంకర 25 శాతం ఉత్పత్తి అవుతున్నాయి. వాటితో రాంకీ సంస్థ పార్కింగ్ టైల్స్, ఫుట్ పాత్ టైల్స్ తయారు చేస్తోంది. అయితే ఉన్న రెండు ప్లాంట్లు పేద, మధ్యతరగతి వారు వినియోగించుకోకపోవడంతో ఇది కేవలం ప్రయివేటు సంస్థ వ్యాపార కేంద్రంగా మారిందని

డంపింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలి



బాలానగర్, ఫతేనగర్ డివిజన్ల పరిధిలో ప్రధాన రోడ్ల ఇరువైపులా బస్తీలల్లో ఇండ్ల నిర్మాణ వ్యర్థాలను వాహనాలలో తరలించి డంపింగ్ చేస్తు న్నారు. మెయిన్ రోడ్ల పక్కన కుప్పలు కుప్పలుగా తెచ్చి పోస్తుంటే జీహెచ్ ఎంసీ మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారు. వ్యర్థాల కుప్పలు రోడలపైకి చేరడంతో వాహనా దారు లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మెయిన్ రోడ్డు మీద భవనాల వ్యర్థాల కుప్పలను అధికారులు ఎలా వేయనిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలి.

– సీపీఐ(ఎం) బాలానగర్ మండల కార్యదర్శి
ఐలాపురం రాజశేఖర్

కోట్లాది రూపాయాలతో అభివృద్ధి కార్యక్రమాలు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కోట్లాది రూపాయాలతో అల్లాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని అల్లాపూర్‌లో రూ. 1 కోటి 12 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రయినేజీ వ్యవస్థ ఇండోర్ స్టేడియంలు, షటిల్ కోర్టులు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలకు ఎక్కడా ఆటంకం లేకుండా చూస్తున్నామని తెలిపారు. ప్రధానంగా రోడ్డు పునరుద్ధరణ పనుల్లో భాగంగా సీసీ రోడ్ల కోసం నిధులు కేటాయించి శంకుస్థాపన చేశామని తెలిపారు. గతంలో అల్లాపూర్ డివిజన్ ఏ విధంగా ఉందో ఇప్పుడు ఎలా ఉందో కండ్ల ముందు కనిపిస్తుందని అన్నారు. ఈ ప్రాంతానికి అనుసం ధానంగా కైతాలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మించి ఎక్కడికక్కడ లింక్ రోడ్లు ఏర్పాటు చేశామని దీంతో నేడు ఈ ప్రాంతం అత్యధిక ఖరీదైన ప్రాంతంగా మారిందనడంలో సందేహం లేద న్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ అండదం డలతో నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చేం దుకు కృషి చేస్తున్నామన్నారు. దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమూద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు ఐలయ్య, ఈఈ సత్యనారాయణ , డీఈ ఆనంద్ , ఏఈ రంజిత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాల నొప్పుల నివారణకు నూతన టెక్నాలజీ

- డాక్టర్ సిద్ధార్థ్ చావలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

దీర్ఘకాలిక నొప్పి ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను, మరీ ముఖ్యంగా వారి శారీరక, మానసిక ఆరో గ్యం, మొత్తం జీవన నాణ్యతను ప్రభావితం చేస్తుంది. మందులు, ఇంజెక్షన్లు వంటివి నొప్పికి ఉపశమనాన్ని అందించవు, దుష్ప్రభావాలకు దారితీయవచ్చని హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రి కన్సల్టెంట్ న్యూరోఅనెస్థీషి యాలజిస్ట్ అండ్ ఇంటర్వెన్షనల్ పెయిన్ ఫిజీషియన్ డాక్టర్ సిద్ధార్థ్ చావలి తెలిపారు. దీర్ఘకాలిక నొప్పిని నివారిం చేందుకు నూతన టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రోగ్రామబుల్ పెయిన్ పంప్ అని కూడా పిలిచే ఈ విధానము 'ఇంట్రాథెకల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్' (ఐటీడీడీ) ఈ టెక్నిక్‌తో చాలా ప్రయోజనాలున్నాయన్నారు. నొప్పి తీవ్రత తగ్గడం, మెరుగైన జీవన నాణ్యత పెరగడంతోపాటు ఇతర నొప్పి మందుల వాడకం తగ్గుతుందన్నారు. అదనంగా, మత్తు, మలబద్ధకం, వ్యసనం వంటి ప్రతికూల దుష్ప్రభావాల ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. తక్కువ మోతా దు నార్కోటిక్ మందులను నేరుగా వెన్నెముక ద్రవంలోకి ఒక చిన్న కాథెటర్ ద్వారా పంపిణీ చేస్తారని వివరించారు. నోటి ద్వారా తీసుకునే పెయిన్‌కిల్లర్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు లేకుండా నొప్పి నివారణకు ఈ విధానము ఎంతో మంచిదన్నారు. క్యాన్సర్, ఫెయిల్డ్ బ్యాక్ సర్జరీ సింద్రోమ్‌తోపాటు కాంప్లెక్స్ రీజనల్ పెయిన్ సింద్రోమ్‌తో సహా వివిధ దీర్ఘకాలిక నొప్పితో బాధపడుతున్న రోగులకు ఎంతో ఉపసమనం లభిస్తుందన్నారు. దీర్ఘకాలిక అన్ని నొప్పులను నివారిస్తుందన్నారు. ఇంట్రాథెకల్ డ్రగ్ డెలివరీ అనేది నొప్పి నిర్వహణ రంగంలో సిఫార్సు చేయబడిన చికిత్సా ఎంపికగా ఉందని, దీర్ఘకాలిక నొప్పితో బాధపడు తున్న భారతదేశంలోని మిలియన్ల మంది ప్రజలకు ప్రయోజనం కల్గుతుందన్నారు. ఎవరైనా దీర్ఘకాలిక నొప్పితో బాధపడుతుంటే, మీ వైద్యునితో ఇంట్రాథెకల్ డ్రగ్ డెలివరీ గురించి మాట్లాడి చికిత్స పొందాలని కోరారు.

యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పనుల్లో జాప్యం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరే టర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికా రులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. మీ కాలనీలో కానీ, మీ బస్తి లో కానీ ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనను కానీ, కార్పొరేటర్ కార్యాలయాన్ని కానీ సంప్రదిస్తే పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, కాలనీ వాసులు వేద మూర్తి, వెంకటేష్ యాదవ్, కష్ణ రెడ్డి, శ్రీనివాస్, ముత్యం రెడ్డి, రాయపు రెడ్డి, ఉమాకాంత్, శివరామ కృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, సుబ్రహ్మణ్యం, సుదీర్ గౌడ్, యాది రెడ్డి పాల్గొన్నారు.

నేడు, రేపు కుత్బుల్లాపూర్‌లో నీటి సరఫరా బంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

గోదావరి తాగునీటి సరఫరాకు నేడు - రేపు (19, 20 తేదీలలో) అంతరాయం ఏర్పడుతుందని కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ జీఎం శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా మురుమూరు నుంచి బొమ్మకల్ వరకు ఉన్న 3వేల ఎంఎం డయా మేం పైప్ లైన్లకు మరమ్మతులు చేపడుతున్న కారణంగా పంపింగ్‌ను పూర్తిస్థాయిలో నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ లోని రిజర్వాయర్ల పరిధిలో ఉన్న ప్రతీ కనెక్షన్‌కు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 13 మంది లబ్దిదారులకు రూ.5.81 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మంగళవారం శంబీపూర్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అర్హులైన పేదలు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకో వాలని, ఇందుకు తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు, లబ్దిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం మేడ్చల్ జిల్లా జన విజ్ఞాన వేదిక, బాచుపల్లి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ డెంటల్ విభాగం వారి సౌజన్యంతో సంయు క్తంగా 300 విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దంతాల పట్ల శ్రద్ధ వహించాలని, ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. జేవీవీ రాష్ట్ర కోశాధికారి ఆర్. వరప్రసాద్ మాట్లా డుతూ దంత పరీక్షలకు సహాయ సహకారాలు అందించిన మల్లారెడ్డి హెచ్ఓడి పరప్ప సజ్జనర్‌కు, మెడికల్ టీం విభాగంకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మల్లయ్య చారి, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ ప్రశాంత్, జేవీవీ బాచుపల్లి మండల అధ్యక్ష అధ్యక్ష, కార్యదర్శులు జి. అనంత్ కుమార్, కె శంకర్ రావు, సమత విభాగం కన్వీనర్ జి. రాఖీ అనంత కుమార్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆశాలత, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, దినకర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడికి పరామర్శ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దయార్ గూడలో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన 9 ఏండ్ల మయాంక్ అనే బాలుడిని కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు పరామర్శించారు. బాధితుని ఇంటికి వెళ్లి డాక్టర్‌తో మాట్లా డి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అనంతరం జీహెచ్‌ఎంసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతు కుక్కల బెడదను తగ్గించాలని కోరారు. చిన్న పిల్లలు, మహిళలు, బయటకు రావాలంటే భయపడుతున్నారని,వీధి కుక్కల దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

కుక్కల దాడిలో గాయపడిన బాలుడు మాయాంక్ ఇంటికి మంగళవారంబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వెళ్లి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితి గురించి బాలుడి తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తల గురించి తెలియజేస్తూ అధైర్య పదొడ్డు అని ధైర్యం చెప్తూ,అండగా తాము ఉన్నామని భరోసా ఇచ్చారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ చిన్నపిల్లలను గాయపరుస్తుంటే మున్సిపల్ అధికారులు గాని, ప్రభుత్వ నాయకులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ అంతా అభివద్ధి జరిగిపోతుందని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఇ ఘటన పైన అధికారులు ప్రభుత్వ నాయకులు వెంటనే స్పందించి ,బాలున్ని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేవల్లి శరన్ చౌదరి, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రేపు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం, వెక్టర్ బోర్న్ వ్యాధుల (మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా) జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (పట్టణ, స్థానిక సంస్థలు) అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని 1వ అంతస్తులోని సమావేశ మందిరంలో నిర్వహించారు. మొదట కీసర, మల్కాజిగిరి డివిజన్ల డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్‌వీబీడీసీపీ, ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌లకు జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లల్లో సాధారణంగా పేగు పురుగులు అని పిలువబడే మట్టి-ప్రసార హెల్మిన్త్ ఇన్ఫెక్షన్‌ల అధిక ప్రాబల్యం కారణంగా నిర్మూలన, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను అందరికీ ఇస్తారు. ప్రీస్కూల్, పాఠశాల వయస్సు పిల్లలు వారి మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడానికి జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం నిర్వహిస్తారు. అనంతరం సంయుక్త సమీక్ష, ప్రణాళిక కోసం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం (డీసీసీఎం) నిర్వహించారు. వర్షాకాలంలో ప్రధానంగా దోమలు, ఈగలు, కీటకాలు మొదలైన వెక్టర్‌ల ద్వారా సంక్రమించే వ్యాధులు, నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల వ్యాప్తిని నిరోధించడానికి, నియంత్రించడానికి లైన్ డిపార్ట్‌మెంట్‌లతో సమన్వయం, కృషి చేయడంపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నివారణ చర్యలు, రోగనిర్ధారణ, చికిత్స వంటి జోక్యాలను సమకాలీకరించడం ద్వారా మాత్రమే నులిపురుగులను నివారించగలం అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నిఘాను బలో పేతం చేయడం, సమాచారం, విద్య కమ్యూనికేషన్‌తో పాటు స్క్రీనిం గ్ చేయడాన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు సంయుక్తంగా నిర్వహించాలన్నారు. పబ్లిక్, ప్రయివేటు సెక్టార్ నుంచి హెచ్‌ఎంఐఎస్‌కి రిపోర్టింగ్ యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాలని సూచించారు. నివారణా చర్యల కోసం స్థానిక అంగన్‌వాడీలు, స్వయం సహాయక బందాలు, జిల్లా, మండల పరిషత్‌ల సహాయం తీసుకోవాలన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

అర్షద్ అహ్మద్‌పై ఎంఐఎం పెట్టిన కేసులను ఎత్తివేయాలి

- సీఐపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హుమయూనగర్ డివిజన్ సీపీఐ(ఎం) నాయకుడు, ఓవైసీపుర పీస్‌ఫుల్ వెల్ఫేర్ అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి అర్షద్ అహ్మద్‌పై ఎంఐఎం పార్టీ నాయకులు అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని సీపీఐ(ఎం) నగర కార్యదిర్శ ఎం. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అర్షద్‌అహ్మద్‌పై రౌడీషీట్ తెరుస్తానని బెదిరిస్తున్న సీఐ నారాయణరెడ్డిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్షద్ అహ్మద్ 2009లో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో అహ్మద్‌నగర్ డివిజన్ నుంచి పోటీ చేయడంతో జీర్ణించుకోలేకనే ఈ దారుణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అహ్మద్‌నగర్ డివిజన్ సమస్యలపై మాసబ్‌ట్యాంక్ ఓవైసీపుర బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడతున్న వ్యక్తిపై కేసులు పెట్టడం సిగ్గు చేట్టన్నారు. బక్రీద్, రంజాన్ పండగల సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారని తెలిపారు. అర్షద్‌అహ్మద్‌పై ఎంఐఎం కక్షగట్టి వారికి అనుకూలంగా ఉన్న సీఐ తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని వాపోయారు. ఇటీవల ఒవైసీపుర బస్తీలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్‌పై బస్తీవాలసులతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జీహెచ్ ఎంసీ కార్యాలయంలో ఫిర్యాదు చేసి, ఖైరతాబాద్ జోనల్ కార్యాలయం ముందు ధర్నా చేయడంతో భరించలేని ఎంఐఎం నాయకులు కేసులు పెట్టారని వాపోయారు. అర్షద్‌అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు పరిశీలించకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు ఎంఐఎం నాయకుల ఒత్తిడికి లొంగి అర్షద్ అహ్మద్ ఇంటిని అక్రమంగా నిర్మాణం చేపట్టారని నోటీసులు ఇవ్వడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్షద్ అహ్మద్‌పై జరిగిన దాడులపై ఏసీపీ, డీసీపీ ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అర్షద్ అహ్మద్‌పై కేసులు ఎత్తివేసి ఎంఐఎంకు తొత్తుగా మారిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ నాంపల్లి కార్యదర్శి ఎం. శ్రీనివాస్, నగరకమిటీ సభ్యులు ఆర్. వెంకటేష్, నాంపల్లి జోన్ కన్వీనర్ సీ. మల్లేష్, నాంపల్లి జోన్ నాయ కుడు అర్షద్ అహ్మ ద్ ఉన్నారు.

సికింద్రాబాద్ ఆర్‌ఎంగా ఖుస్రో షా ఖాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్(ఆర్ఎం) సీహెచ్. వెంకన్న బదిలీ అయ్యారు. ఆయనకు ఖమ్మం రీజినల్ మేనేజర్‌గా(ఆర్ఎం) పోస్టింగ్ ఇచ్చారు. సీహెచ్ వెంకన్న స్థానంలో టీఎస్ఆర్టీసీ హెడ్‌ఆఫీస్‌లో చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా(సీటీఎం) విధులు నిర్వహిస్తున్న ఖుస్రో షా ఖాన్‌ను సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తెలంగాణ సంస్కృతికి బోనాల ఉత్సవాలు ప్రతీక

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ సంస్కృతికి బోనాల ఉత్సవాలు ప్రతీక అని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు అన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా వెంకటాపురం డివిజన్ పరిధిలో ఇంద్రానగర్ మూడు ఆలయాల అమ్మవారిని ఎమ్మెల్యే, కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్, జితేంద్రనాథ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ అన్ని వర్గాలు వారి పండుగల సమయంలో ఉత్సవాలు నిర్వహ ణకు నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహణకు దేవాలయాలకు ఇటీవలే ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ ఎస్ నాయకులు సంపత్, అనంత్, ముత్యాలు, బిక్షపతి, సుదర్శన్, నగేష్, విటల్ రెడ్డి, తిరుపతి, అశోక్, శ్రీనివాస్ గౌడ్, మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి,సూరజ్, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఫలహారం బండి ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి : గాంధీ పార్కులో చిన్న యాదవ్ అధ్వర్యంలో ఫలహర బండి ఊరేగింపును ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు సోమవారం రాత్రి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, మండలి రాధాకృష్ణ యాదవ్, బీవీకే రావు తదితరులు పాల్గొన్నారు. పీవీ కాలని నుంచి జరిగిన ఫలహర బండి ఊరేగింపు జరిగింది. అలాగే మల్కాజిగిరి చౌరస్తాలో గౌతమ్‌నగర్ కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ ఆధ్వర్యంలో ఫలహర బండ్ల ఊరేగంపునకు ఎమ్మెల్యే హన్మంత రావు స్వాగతం పలికారు. సీనియర్ నాయకులు మేకల రామూయాదవ్ నాయకులు, అనుటెక్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీని కలిసిన ప్రజలు

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మంగళవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శంభీపూర్‌లోని నివాసంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్సీ సన్మానించారు.

సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర

నవతెలంగాణ-నాగోల్



ఇంటింటి బీజేపీ కార్యక్రమంలో భాగంగా నాగోల్ డివిజన్‌లో మంగళవారం సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి హాజరయ్యారు. పాదయాత్రలో భాగంగా డివిజన్‌లోని కుమ్మరి బస్తి , వంబెయ్ కాలనీ , డబల్ బెడ్ రూములు , సప్తగిరి కాలనీ కాలనీలలో స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించి కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరితమైన పాలన అందిస్తూ, ప్రజలను మోసం చేయడమే అజెండాగా పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. బీజేపీ నాయకులు బద్దం బాల కృష్ణ గౌడ్ , వినోద్ రెడ్డి, సాయికుమారి సంజీవ రెడ్డి, నరేందర్ రెడ్డి, లయ కలం శెట్టి, చంద్ర శేఖర్ గుప్తా, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఎడతెరపి లేకుండా వర్షం

- అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న మేయర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ వ్యాప్తంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జీహెచ్ ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జోనల్ కమిషనర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు, ఈ.వీ.డీ.ఎమ్, మాన్సూన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మంగళవారం ఆదేశించారు. వరద నీటిని ఎప్పటికప్పుడు తొలగించేలా ఈ వీడీఎం సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో సర్కిల్‌ల డీసీపీలు/ఏసీపీలు, ఎస్ఓలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మేయర్ సూచించారు. భారీ వర్షాల నుండి ప్రమాదాలు జరగకుండా జోనల్, సర్కిల్, వార్డ్ స్థాయిలో అధికారులు పలు సూచనలను పాటించాలన్నారు.

నిర్లక్ష్యం వద్దు...

- వార్డు టౌన్ ప్లానర్లు సంబంధిత వార్డులను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలు, కొనసాగుతున్న సెల్లార్ పనులను గుర్తించి సంబంధిత ఏసీపీ చర్యలు తీసుకోవాలి.
- శిథిలమైన నిర్మాణాలను కూల్చివేయడం సాధ్యం కాని పక్షంలో, నివాస స్థలాలను ఖాళీ చేసి, భవనాన్ని మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.
- ఇప్పటికే అనుమతులు తీసుకుని సెల్లార్ నిర్మాణ పనులు కొనసాగుతుంటే అన్ని భద్రతా చర్యలు, మట్టిని పటిష్టం చేసే చర్యలు తీసుకుంటున్నట్లు నిర్ధారించుకోవాల్సివుంటుంది. భారీ వర్షాలు కురిసినప్పుడు మట్టి జారడం, సమీపంలోని నిర్మాణాలు దెబ్బతినే అవకాశం ఉంది. ఇంకా కొత్త సెల్లార్ తవ్వకాలను అనుమతించకూడదు.
- కంట్రోల్ రూమ్, కాల్ సెంటర్ (040-21111111)ను నుంచి వచ్చే ఫిర్యాదులపై అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకోవాలి.
- జోనల్ సీపీలు కూడా వారి సంబంధిత సర్కిల్‌లను పర్యవేక్షించి, సిబ్బందిని అప్రమత్తం చేయాలి.
- ఫిర్యాదుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మేయర్ హెచ్చరించారు.

నగరంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు

భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, అధికారులు అప్రమత్తమయ్యారు. మరింత అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. జోనల్ కమిషనర్లు, ఈవీడీఎం సిబ్బంది నిరంతరం పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. వరదను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల నేపథ్యంలో కొత్త సెల్లార్ తవ్వకాలను అనుమతించకూడదని హెచ్చరించారు. ప్రజలు తమకు ఎలాంటి ఉసమస్యలు ఉన్నా 040-21111111 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.



రాహుల్‌ను అగౌరవపర్చడం సరికాదు

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మంత్రి కేటీఆర్ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ చౌరస్తా లో సోమవారం రాత్రి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అగౌరపరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. తెలంగాణ రైతుల కష్టం తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అటువంటి పార్టీ గతంలో ఉచితంగా కరెంట్ ఇచ్చి రైతన్నలను ఆదుకుం దని తెలిపారు. రైతుల కష్టం తెలిసిన మనిషి కాబట్టి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, బండారి మనో హర్, బడంగ్ పేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, మహిళా అధ్యక్షు రాలు అమృత నాయుడు, నాయకులు శ్రీరాం రెడ్డి, బాలింగని జంగయ్య, పి ఆనంద్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, గుర్రం లక్ష్మారెడ్డి, మనోహర్, బంగారి అశోక్, ఇక్కే శ్రీనివాస్, భాను, టిల్లు, ప్రవీణ్, రియాసత్, శ్రీధర్, బలరాజ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



బెంగుళూరులో మంత్రి బోసురాజుతో మంగళవారం టీపీసీసీ కార్యదర్శి చలం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

LOST AND FOUND

I, Harneet Kaur, D/o Surjit Singh Mann, have lost my Original Master in Commerce Degree Year, 2003 Roll No. 02i0010195, ENROLMENT no. M: 9645470 CH. CHARAN SINGH UNIVERSITY, MEERUT. If found Please contact on 99660-98578 at address Alankrutha Residency Flat 504, Shilpa Hills Road no. 2, Hitex-Novotel, Pin 500084

IN THE COURT OF HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD O.P.No. 743 of 2020

Between:-
A.Krishna Chari .....Petitioner
AND
G.Shankar and others. .....Respondents

To,
G.Shankar S/o, G.Mallesh,
R/o, H. No: 6-389, Nehru Nagar,
Rodamestry Nagar,
Quthbullapur, Medchal-500055 .....Respondent No.1

Take notice that the above petitioner had filed the above case against you for grant of compensation for the injuries sustained by me in motor accident and the case is posted to 27/7/2023 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
M.RAJESH KHANNA
Advocate
H.No. 16-2-146/14/3,
Malakpet, Hyderabad.
Counsel for the Petitioner

IN THE COURT OF THE XIX SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD PROCLAMATION OF SALE BY PUBLIC AUCTION I.A. No. 20 of 2019 In O.S. No. 347 of 2014

Between:
K. C. SRINIVAS ... Decree Holder
And
K.C. VEERAPPA (Died) & others ... Judgment Debtors

The general public is hereby informed that the schedule property in the above case will be sold in public auction by Court/Bailiff of the Court on 07.08.2023 at 10.30 a.m. onwards at the above Court premises at Secunderabad.

SCHEDULE OF PROPERTY

All that premises bearing No. 1-5-161, admeasuring about 45 Sq. yards, comprising of Ground, First and Second Floor, situated at Golluguda Kandoji Bazar, Secunderabad, bounded by:
North : Neighbours House, **South** : Lane
East : Lane **West**: Neighbours Property
(Note The terms and conditions of the sale may be ascertained from the Bailiff the Court)

// BY ORDER OF THE COURT //
SD/-
IMRAN MAHMOOD
DEVASHREE CHAKRABORTY
ADVOCATES
MAHMOOD & CO. ADVOCATES
1-7-347 TO 349, II FLOOR, SUITE A,
MAHMOOD COMPLEX, PARKLANE,
SECUNDERABAD-500003

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS HYDERABAD AT:HYDERABAD E.P.NO.20 OF 2017 IN O.S.NO.5297 OF 2006

Between:
B.SUDHAKAR REDDY ...DECREE HOLDER /PLANTIFF
AND
K.NARSIMHA REDDY ...JUDGEMENT DEBTOR/DEFENDANT
TO
KANTAM NARSIMHA REDDY
S/o.Late Raji Reddy, Aged about 63 years,Occ:Business, R/o.Flat No.402, 4th Floor ,C-Block, Bheem Pride,Urban Life Apartment, Jeedimetla(V), Medchal Road, Beside Bharat Petroleum,K.V.Ranga Reddy-500067.

NOTICE

The Decree Holder/Plaintiff herein has filed the above Execution Petition (EP) for execution of Decree dated 05.03.2008 in O.S.No.5297/2008 passed by the Hon'ble VII Junior Civil Judge, City Civil Court Hyderabad at Hyderabad against the Judgement Debtor/Defendant.The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above Execution Petition before this Hon'ble Court either personally or through your authirized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.The matter is posted to 08.08.2023 at 10:30 A.M. Hence,this Notice.

(BY ORDER OF THE COURT)
A RVIND REDDY
ADVOCATE
Plot No.511,Raod No.86,
Phase III, Jubilee Hills,
Hyderabad-500096
Ph: 9550780002
Email:arvidreddyadvocate@gmosl.com

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT :: HYDERABAD. I.A. NO. 931 OF 2022 IN O.S. NO. 1866 OF 2020

BETWEEN:
1. PRITESH DARAK Petitioner/Proposed Plaintiff No.2
2. SRIGOPAL DARAK ....PETITIONER/PLAINTIFF
AND
LAXMAN YADAV & ANOTHER ....RESPONDENTS/DEFENDANTS

To,
R-1. LAXMAN YADAV S/o. MALLAIAH YADAV,aged about 49 years, Occ: Business,R/o. H.No.20-1-563, Old Kabutar Khana,Hyderabad, T.S. Hyderabad-65. TS.
R-2. BABAIAH YADAV (Died per LRs)

Please take Notice that the above named Petitioner/Plaintiff filed the above Suit against the Defendants Suit for Eviction, Recovery of Rents and for Mense Profits of the suit schedule property before the above said Hon'ble Court. The Petitioner No.2/Proposed Plaintiff No.2 filed the above Petition praying the Hon'ble Court to Implead him as Proposed Plaintiff No.2 in the matter. The Hon'ble Court posted the matter on 04-08-2023 for your appearance at 10:30 A.M. Therefore you are hereby directed to appear before the above Hon'ble Court on the date and time mentioned above in person or through your counsel, otherwise the Hon'ble Court will pass necessary orders in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/S. MOHD. SAIFUDDIN GHORI
ADVOCATE & ASSOCIATES,
20-7-513/C, FATHE DARWAZA,
HYDERABAD, T.S.
(CELL NO.9391435000)

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD. I.A. NO. 32 OF 2023 IN O.S. NO. 1866 OF 2020

Between:
SRIGOPAL DARAK ....Petitioner/Plaintiff
And
LAXMAN YADAV & others ....Respondents/Defendants

To,
R-3. P. BHARATHI W/O. LATE P. BABAIAH YADAV,aged about 57 years, Occ: Household,R/o. H.No.20-1-543, Old Kabutar Khana,Hyderabad, T.S.
R-4. MAHESHWARI D/O. LATE P. BABAIAH YADAV, aged about 36 years, Occ: Household,R/o. H.No.1-25B, Old Hafizpet, Near Mahakali Temple,Tirumalgiri, Miyapur-49, T.S.
R-5 S. SWETHA D/O. LATE P. BABAIAH YADAV,aged about 32 years, Occ: Household,R/o. H.No.1-82, Srirangavaram, Medchal,Tirumalgiri, Hyderabad-43, T.S.

Please take Notice that the above named Petitioner/Plaintiff filed the above Suit against the Defendants Suit for Eviction, Recovery of Rents and for Mense Profits of the suit schedule property before the above said Hon'ble Court. The Petitioner/Plaintiff filed the above Petition praying the Hon'ble Court to brought on Record the LRs of the Deceased Defendant No.2 as Proposed Defendant No.3 to 5 in the matter. The Hon'ble Court posted the matter on 04-08-2023 for your appearance at 10:30 A.M. Therefore you are hereby directed to appear before the above Hon'ble Court on the date and time mentioned above in person or through your counsel, otherwise the Hon'ble Court will pass necessary orders in your absence.

//By Order of the Hon'ble Court//
M/s. Mohd. Saifuddin Ghori
Advocate & Associates,
20-7-513/C, Fathe Darwaza,
Hyderabad, T.S.
(Cell No.9391435000)
Counsel for Petitioner/Plaintiff.

IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE, City Civil Court, AT : Hyderabad. O.S.No. 2601 of 2023

BETWEEN :-
1. Smt. Gadhapathi Bharathi Bai,
2. Praveen Kumar Gadhapathi Narsing Rao,
3. G. N. Yadagiri,
4. Gadhapathi Parsharam,
5. Gadhapathi Gnyaneshwar, ...Plaintiffs

AND
1. The Thahsildar, Mandal Revenue Office, Mushecarabad Mandal, Lower Tankbund, Hyderabad.
2. All Concerned. .....Defendants

To,
All Concerned

NOTICE

The above Suit is filed to declare the plaintiffs as legal heirs (i.c., wife & Sons) of the deceased G. NARSING RAO, @Narsimha @Narsimloo, S/o Late G. Sayanna, who died on 11-07-2018. If any person/persons have any objections may appear before the above Court on **08-08-2023 at 10-30 AM,** either in person or through their advocate, failing which the matter will be decided Ex-Parte.

[BY ORDER OF THE COURT)
Counsel for Plaintiff
K. Govardhan Reddy,
Advocate,
H.No. 1-6-430/1, Zamisthanpur,
Musheerabad, Hyderabad- 500020,
(P. No. 98481 38076)

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD. O.S. No. 2262 of 2023

Between:
1). Smt.Kuncham Lakshmi Kameshwari W/o. Late K. Vijay Kumar Aged about: 55, Occ: House wife
2). Sri.Kunchum Swaroop Kumar,S/o . Late Sri K. Vijay Kumar,Aged about 35 Years, Occ: Employee
3). Sri.Kuncham Umesh Kumar S/o. Late Sri K. Vijay Kumar, Aged: 32 years,Occ: Software employee , . All the above Plaintiffs are residents of H./No;16-11-16/4, Malakpet, Saleem Nagar, Hyderabad,Telangana.
4) Sri.Kunchum Ajay Kumar, S/o Late K. Lashmaiah,Aged:60 years,Rinda Residency,Samathapuri Colony,New Nagole,Beside HeritageFresh,Hyderabad, Ranga Reddy Dist , Telangana.

AND
1. All concerned
2. The Tahasildar, Amberpet Mandal, Hyderabad. ...Defendants

To,
All concerned

The Defendant No.1 is hereby put to notice that above referred Plaintiffs have filed above suit for declaring them as legal heirs of Late Sri. Kunchem Lakshamaih. The above Hon'ble Court ordered for taking out publication against the Defendant No.1 and posted said suit on 25.07.2023 for their appearance. If any persons having any claim or objections etc, in the above regard may appear on said date before above Hon'ble court at 10.30 a.m. either in person or through counsel and submit their version. If there are no such claims received on said date, this Hon'ble court will proceed and dispose of suit hearing the other parties to suit.

Sd/-
G.SHASHIDHAR REDDY
Advocate
Office at #306, III Floor,
VNR Complex, Kachiguda,
Hyderabad-27
Mobile No.9849036891

IN THE COURT OF THE HON'BLE Vth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD O.S.NO.3391 OF 2023

Between:-
1.Neelamraju Venkata Subba rao,
S/o: NGP Rao, Aged about 63 years
Occ:Pvt.Employee,
2.Smt.N.Jayanthi Rao,
W/o: NeelamrajuVenkata Subbarao,
Aged about 58 years, Occ: House wife,
3.NeelamarajuVinayak Aditya,
S/o: NeelamarajuVenkata Subbarao,
Aged about 26years,Occ: Pvt.Employee,
All are Resident of Plot No.54/A, Road No.10, Jubilee Hills, Hyderabad,
Telangana -500033. Mobile:9030099888
Email:srnv23@gmail.com .....Plaintiffs

AND
1.The Thashildar,
Mandal Revenue Office,
Shaikpet Mandal,
Hyderabad, Telangana-500004
2. All Concerned .....Respondents/Defendents

To,
2). All Concerned .....Defendant No.2

Pleaese take notice that the above named plaintiffs have filed a Suit for Declaration of Legal Heirs againts you vide OS No 3391 of 2023 on the file of Hon'ble Vth JUNIOR CIVIL JUDGE, CITY-COURT, AT HYDERABAD and the same is posted to **04-08-2023 at 10:30A.M.** for your appearance before the aforesaid court aither in person or through an Advocate failing which the court will pass appropriate orders in your abesence according to law

(BY ORDER OF THE COURT)
M/S.T.DHARMA RAO
(TS/859/2006)
S.Tuljaramyadav
ADVOCATES
Plat No.10, Karkhana Main Road,
Opp.Renova Soumya Hospital
1st Floor (Shop Meta Store)
Near Karkahana, New Police Station,
Karkhana, Secunderabad-500015
Email:wnte2teemula@gmail.com
Mobile:9885044383
(BY ORDER OF THE COURT)

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD. I.A. NO. 33 OF 2023 IN I.A. NO. 931 OF 2022 IN O.S. NO. 1866 OF 2020

Between:
1. SRIGOPAL DARAK .. Petitioner/Petitioner/Plaintiff
2. PRITESH DARAK Petitioner/Petitioner /Proposed Plaintiff No.2
And
1. LAXMAN YADAV
2. BABAIAH YADAV Died per LRs ....Respondents/Respondents /Defendants

To,
R-3. P. BHARATHI W/O. LATE P. BABAIAH YADAV, aged about 57 years, Occ: Household,R/o. H.No.20-1-543, Old Kabutar Khana,Hyderabad, T.S.
R-4. MAHESHWARI D/o. LATE P. BABAIAH YADAV,aged about 36 years, Occ: Household,R/o. H.No.1-25B, Old Hafizpet, Near Mahakali Temple, Tirumalgiri, Miyapur-49, T.S.
R-5 S. SWETHA D/o. LATE P. BABAIAH YADAV,aged about 32 years, Occ: Household,R/o. H.No.1-82, Srirangavaram, Medchal, Tirumalgiri, Hyderabad-43, T.S.

Please take Notice that the above named Petitioner/Plaintiff filed the above Suit against the Respondents/ Defendants Suit for Eviction, Recovery of Rents and for Mense Profits of the suit schedule property before the above said Hon'ble Court. The Petitioner No.2/Proposed Plaintiff No.2 filed the above Petition praying the Hon'ble Court to brought on Record the LRs of the Deceased Defendant No.2 as Proposed Defendant No.3 to 5 in the matter. The Hon'ble Court posted the matter on 04-08-2023 for your appearance at 10:30 A.M. Therefore you are hereby directed to appear before the above Hon'ble Court on the date and time mentioned above in person or through your counsel, otherwise the Hon'ble Court will pass necessary orders in your absence.

//By Order of the Hon'ble Court//
M/s. Mohd. Saifuddin Ghori
Advocate & Associates,
20-7-513/C, Fathe Darwaza,
Hyderabad, T.S.
(Cell No.9391435000)
Counsel for Petitioner/Plaintiff.

IN THE COURT OF 2nd ADDL.CHIEF JUDGE-CUM-MACT, CITY CIVIL COURTS. At: Chatta Bazar, Hyderabad, MVOP No. 465 of 2021

BETWEEN:
Leena, ... Petitioner/s.
AND:
Raghavendra Transport,
& Anothers ...Respondent/s.

To,
Raghavendra Transport, Rep. By:its Manager, Age: Major, Occ: Business, R/o:1-21-184/1, Gokul Nagar, Nagol Road, Kothapet, Saroor Nagar, Mansooraad, Hyderabad-500068

Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on **27-07-23** by **10.30 a.m.**, the matter will be decided in your absence.
At: Chatta Bazar, Hyderabad.

(By Order of the Court)
PUTTA THIRUPATHI REDDY
(AP/52/1996) MA (Eco), LLM (Con)
ADVOCATE
Flat No:1, Ravi Residency Apartment,
H.No:13-4-48/F/1, Opp Central Bank of India, left side to Rajadhani Theater,
Vikas Nagar, Dilsukh Nagar, Hydrabad
(Town & Dist.) Telangana (State),
PIN:500060. Phone: 9440687160.
Mail id: putta.thirupathireddy@gmail.com

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE. RAJENDRANAGAR O.S. No. 758 of 2022

BETWEEN:
Mahadevamma Kumbara & 5 others ...Plaintiffs
AND
The Tahsildar, Rajendranagar Mandal.
Ranga Reddy District & All Concerned. Defendants

It is informed to General public that. 1) Mahadevamma Kumbara 2) Anjappa Kumbara, 3) Manjunatha Kumbara, 4) Kanakappa Kumbara, 5) Kavitha @ Kamalamma, and 6) Manjula all are residents of H.No. 6-5-36/2, Babulreddy Nagar, Kattedan, Rajendranagar Mandal, Ranga Reddy District - 500077, filed the above suit for declaring themselves as the legal heirs of deceased Sri. Venkatappa Kumbara @ Venkatesh Kumbar who expired on 29-05-2021 at Sri Srinivasa Multi Specialty Hospital, Hyderabad and also declared Smt. Mahadevamma Kumbara as owner of vehicle bearing No. TS07 UJ 0713 vide chassis No. MB1AA22EXKRY85871 with an Engine No. AKH047299P of 10/2019 to submit before any statutory authority and other official record purpose.
Therefore, the public in general is informed that, the above matter is posted in the above stated court on 26-07-2023 any type of objections in this regard may be file in the above court on or before on **26-07-2023 at 10.30 AM,** either in person or through an Advocate.

By order of the Hon'ble Court.
Sd/- M.Saleem.
Advocates & Associates.
#Chamber 9, Silver Oak Plaza,
Opp. High Court of Telangana,
Gate No. 6, Hyderabad.
Cell : 9618088017

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATH NAGAR

Between:
SRI MUNUGALA RAVINDER REDDY ...Plaintiff
AND
SMT M.PADMINI and others ....Defendants no.1 to 6

To,
All concerned
(Defendant no.6)

NOTICE

Please take notice that the above suit filed against you before this Hon'ble Court Vide O.S.No. 564 of 2023. The above suit is posted on 28-07-2023 for your appearance make it convenient to appear on the said date at 10.30 A.M. either in person or through your counsel failing which the matter will be decided in your absence.

M.PRABHAKAR
Advocate
H.No.4-9-592/6, Vinayak Nagar
Colony, Hayath Nagar,
Ranga Reddy District-501505
Cell 9848884442

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD FA No. 677/2022

Between :-
S.NAGESH KUMAR
S/O LATE. S. LAXMAIAH,
Aged about 39 Year Occ: Advocate,
R/o H.No: 16-11-741/D/78, SBH Colony,
Moosarambagh, Hyderabad-36. .....APPELLANT/COMPLAINANT
AND
1. SHRIRAM AUTOMALL INDIA LTD.,
O/o Hayathnagar Mandal,
Hayathnagar, Hyderabad
Rep by its MANAGER
2.SHRIRAM CITY UNION FINANCE LTD.,
Rep by its Manger,O/o 6-1-627, Plot No23,
Phase-2, 1st Floor, Main Road, Opp;
Police Station, Vanasthalipuram,
Hyderabad-70. .....RESPONDENTS/OPP-PARTIES

In obedience to the directions of the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission in FA No/677/2022 dated 04-07-2023 directed the Appellants to get the Notice published in the local edition of Nava Telangana Newspaper, and accordingly the publication is being made. The matter now stands posted to **22-08-2023**, for Respondent appearance either in person or through a counsel. If you fail to appear, the Hon'ble commission may pass appropriate orders by setting you as exparte.

Counsel for Appellant
(A.NAVEEN KUMAR]
ADVOCATE,
15-93, P&T COLONY,
DILSUKHNAGAR, HYD.
CELL:9700380730

IN THE COURT OF THE HONBILE XI JUNIOR CIVIL JUDGE SECENDRABAD AT: SECENDRABAD O.S.No.632 of 2023

Between:
Smt K.Swathi W/o.Y.Ananda chary
D/o Kalloju Rama Chary, aged about 32 years Occ: Household R/o.Flat No.503, Sai ram nivas, apartments, Near Gangaputra Sangam, Hasmathpet, Old Bowinpally, Secunderabad
Telangana State ...Petitioner/Plaintiff
And
1. Smt Kalloju Vijayalaxmi W/o K.Rama Chary Aged about 54 Years Occ Housewife,
2. Kalloju Rama Chary S/o K.Bhramaiah Aged about 60 Years Occ: Retd Employee,
3. Kalloju Drona Chary S/o Rama Chary Aged about 37 Years Occ: Pvt-Employee,
4. Smt Kalloju Sravanthi W/o Raghu Aged about 35 Years Occ: Pvt - Employee,
All R/o H.No.MIG-II, Keerthi Nagar Colony,Geesugonda Mandal, Gorrekunta, Warangal Dist,Telangana State. ....Respondents/Defendants

That the petitioners has filed Suit for partition and separate possession against the Respondents herein through O.S.No.632 of 2023 on the file of XI Junior civil judge at Secunderabad and the same is pending before Hon'ble court. That being so, it is reliably learnt by my client as the Defendents of their successors in the said suit property are making hectic efforts to alienate and to change the nature of schedule property despite pendency of above case as the matter is sub-judiced before the hon'ble Court. Even after this publication if any person or persons proceeds for the same they will be doing so at their own risk and consequences, Hence as such the general public are hereby warned/Cautioned not to enter into any transaction and not to negotiate or deal with the above said person or any person/s claiming through him in respect of the below mentioned property otherwise they will be doing so at their own cost and consequences and they will not get any tile over the said property.

SCHEDULE OF PROPERTY

All that Residential Plat No.501, (Individually assessed as 8-6-363/501.) in the fifth floor of the apartment by the name of "SAI RAM NIVAS" with a total plinth area of 1100 Square feet (Including common area and balcony)along with as undivided share of land admeasuring 35 square yards out of total extent of land admeasuring 852.77 square yards constructed on plot no.7 and 10 (Ward No.8 and Block No.6) in Sy.No.87/part, Manikanta Colony, L.B.Nagar, Old Bowenpally Village,Balanagar Mandal, Medchal-Malkajgiri Dist, Telangana State is bounded by:

Flat-Boundaries
East:Open to Sky & Road Below
North::Open to Sky
West:Open to Sky & Flat No.503
South:Open to Sky & Flat No.502

:Plot No.7 & 10 Boundaries
East:: 30' Wide Road,North:Plot No.6 & 11
West:: 25' Wide Road
South:Road Over Nala

(M Y LAW FIRM & ASSOCIATES)
Office Flat No. 201, JD Residency,
Brundavan Township, Shamshabad,
Ranga Reddy Dist. TS-501218
Call: 9963632535, 9182541234
E-mail: mylawfirm0405@gmail.com

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE SANGA REDDY DISTRICT AT:SANGA REDDY O.S.NO.495/2022

Between:
Gadde Sri Venkata Satya Siva Prasad ...Plaintiff
AND
D1) GSVSSPrasad,S/o.G.Sreedhar Rao,Aged about 62 years, Occ:Business, R/o 6-2-44/4, A.C.Gaurds,Hyderabad.
D2) M.V.Narayana Rao S/o.M.Sesha Rao
D3) The Joint Sub-Registrar II R.O.SangaReddy
TO
GSVSS Prasad, S/o.G.Sreedhar Rao. Aged about 62 years, Occ:Business R/o.6-2-44/4, A.C.Gaurds,Hyderabad. ...Defendant NO.1

NOTICE

Please take notice that the Plaintiff filed the above Suit for Declaration to Declare the Agreement of Sale cum GPA(with possession)bearing Document No.6401/2006 as null and void where in the Hon'ble Court ordered to take out substituted service by way of publication and posted to 02-08-2023 for your appearance.

B.KOTESWARA RAO
ADVOCATE
Plot no.52,S T R Residency
B K Guda ,Hyderabad-500038
Cell:9052496565
9642661188

IN THE COURT OF THE Xth JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD.T.S. O.S.No. 3473 of 2023

Between:
RAJIV DEBBAD. .....PLAINTIFF
AND
1.RAMA RAO DEBBAD
2.TO WHOM SO EVER CONCERNED .....DEFENDANTS

To,
1.RAMA RAO DEBBAD
2.TO WHOM SO EVER CONCERNED

Take notice that O.S.No.3473 of 2023 is filed by the Plaintiff for Declaration praying Rajiv Debbad S/o Rama Rao Debbad. Debbad Rajeev Kumar S/o D.Rama Rao and D.Rajeev Kumar S/o D.Rama Rao are one and the same person. The said O.S.No.3473 of 2023 stands posted to 12th September, 2023. Hence, you are hereby summoned to appear in the Honourable Xth Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through an Advocate on **12th September, 2023 at 10.30 a.m.** to raise objection if any, failing to appear on the said date by you, the matter shall be decided in your absence.

[BY THE ORDER OF THE CO78URT]
CHINTALA RAMESH
Advocate for the Plaintiff
Cell No.9848512664
B-102, Sartaaj Villa, 3-6-159,
Himayathnagar,
HYDERABAD.T.S.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL FIRST SENIOR CIVIL JUDGE COURT: R.R. DISTRICT AT L.B. NAGAR. I.P. No. 7 of 2022

Between :
Mars Shrava Kumar
C/o.Satyanarayana
Kodandaramnagar, Saroornagar. .....Petitioner.
And
1. B. Vishnu Kumar /C/o SVR Travels & SV Enterprises, 2. M. Jagadeesh, ACE Engineering Academy, 3. M. Rajesh C/o M. Jagadish, ACE Engineering Academy. 4. V. Ramesh Chary, Tellapur, R.C. puram. 5. Rakesh Racha, Doolmetta (V), Siddipet. 6. V. Naresh, Kothapet, Hyderabad. 7. K. Satyanarayana, C/o Satyanarayana Scooter Works, 8. U. Srikanth, APR Praveen Nature, Patancheru, 9. V. Manikanta c/o Ashriya Boys Hostel, Chaitanyapuri. 10. K. Pradeep Reddy c/o VMR Banking Academy, Dilshuknagar, 11. B. Krishna Chaitanya, c/o K. Pradeep Reddy; VMR Banking Academy, 12. Raja Reddy Gaddam c/o K Pradeep Reddy, VMR Bnaking Academy. 13. K. Chandra Shekar Reddy, Managing Director, c/o IRISE Academy, 14. Sanjay Bhoompally, Beeramguda, RC Puram. 15. P. Pavan Reddy, Madurapuri colony, Almasguda, 16. Ranga Rao Laveti, Venkatapuram (v) Srikakulam Dist. 17. Sandya, Cherukutota colony, Saroornagar. 18. B. Surendra, Sree Mobile Center, Dilshuknagar. 19. C. Manoj, BBavya Digitals, Dilsuknagar. 20. Pavana Sutha Traders, Panama Godowns, Vanasthalipuram, 21. Giragani Madhu, Vijayapuri colony, Uppal. 22. A Sai Kiran, Srinagar colony, Dilsuknagar. 23. Y. Mahesh, Gollapally, Jagityal District. 24. Praveen Kumar, Chaianyapuri. 25. T. Bramachary, Gollapally (v), Jagityal Dist. 26. G Venkateshwr, Kamalanagar, Chaitanyapuri. 27. M. Balaraju, c/o Indian Motor Driving School, Kamalanagar, Dilshuknagar. 28. D. Srinivas, c/o U. Srikanth, APR Nayer, Patancheru. 29. Lokesh Reddy, c/o VMR Banking Academy, Dilsuknagar. 30. A. Divya c/o VMR Banking Academy, Dilsuknagaar. 31. Y. Nagi Reddy, Shailajapuri colony, Mansoorabad. 32. Sukendhar Reddy, Ph: 9030798256. 33. S. Chandra Shekar, Alkapuri. 34. Sukumar Reddy Velma, near Murali Chetty Street, Ph. 8142141565.

PETITIONER FILED UNDER ORDER 10 AND 13 OF THE PROVINCIAL INSOLVAENCY ACT 1920.
In the above case the respondent R5, R6, R8, R13, R16, R23, R28, R33, R34 are not attending the Court after issued summons. They are evading to receive summons to attend the court. On the petition of the counsel of the petitioner the Hon'ble Court ordered for steps (publication) against them. For counter R1 to R3, R7, R10, R11, R 12, R16, R20, R27 and R31 finally least next step follow up. Call on 07-08-2023 for filing counter. If anybody interest claim In the above case for filing any objection attend on **07.08.2023.**

BY ORDER OF THE COURT
K. SATYANARAYANA
Counsel for Petitioner
Plot No.246, H.No.8-6-340,
Srinivasapuram Colony, Vanasthalipuram,
Hyderabad. Ph : 9393938830.

బోనాల పండుగ సందర్భంగా తొట్టెల ఊరేగింపు



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ షౌకత్‌నగర్ నల్ల పోచమ్మ బంతి పోచమ్మ ఆలయాల్లో బోనాల పండుగ తొట్టెల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేం దర్, ఇన్‌చార్జి మన్నే గోవర్ధన్ రెడ్డి, బంజరాహిల్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, వెంకటేశ్వర కాలనీ డివిజన్ అధ్యక్షులు రాములు చౌహన్, ఆలయ చైర్మెన్ మెట్టు రాజేష్ యాదవ్ ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ప్రజ లు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నల్ల పోచమ్మ ఆలయంలో ప్రతి ఏటా బోనాల పండుగ సందర్భంగా నిర్వహించే పూజ భక్తిశ్రద్ధలతో చేయడం వలన అనుకున్న కోరికలు నెరవేరుతాయని స్థానికుల నమ్మకమన్నారు.

అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రభుత్వం అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అన్ని వర్గాలను గౌరవిస్తుందని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బుజిలి మహం కాళి ఆలయాన్ని సందర్శించి అనంతరం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయి ంచి దేవాలయాల పున నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం గ్రావిటీ కాలువలో

నల్లగొండకు అన్యాయమే

- 'దశదిశ లేని డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు' అనే అంశాలపై చర్చ
- సమావేశంలో పాల్గొన్న తెలంగాణ సకల జనుల వేదిక, జలసాధన సమితి సంఘ సభ్యులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

దశదిశ లేని డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు అనే అంశాలపై మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ తెలంగాణ సకలజనుల వేదిక-తెలంగాణ జల సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఆకునూరి మురళి (ఐఏఎస్),జస్టిస్ చంద్రకుమార్,విఠల్ రావు, సాధినేని వెంకటేశ్వరరావు (సీపీ ఎంఎల్ న్యూడిమోక్రసీ),కోటేశ్వర రావు,నైనాల గోవర్ధన్, లక్ష్మీనా రాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అకునురి మురళి ఐఏఎస్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం కమిషన్లు వచ్చే ప్రాజెక్టు మాత్రమే ముందు చేపట్టిందని, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్లలో 52 శాతం పూర్తి చేస్తే, 9 నెలలు ఈ ప్రభుత్వం 25శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. ఎస్ఎల్ బీసీడీ, డిండి ప్రాజెక్టులను సంవ త్సరంలోగా పూర్తి చేయాలని కెసిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ నిర్మూలనకు ఎస్ఎల్బీసీ ప్రధానమైన ప్రాజెక్టు తెలంగాణ ఉద్యమంలో ఫ్లోరైడ్ గురించి నల్గొండ నీటి బాధల గురించి మాట్లాడిన కేసీఆర్ ముఖ్య మంత్రి అయ్యాక ఎస్ఎల్బీసీలో కమిషన్లు రావని దానికి నిధులు కేటాయించలేదన్నారు. రూ.2వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును నిధులు కేటాయించక కరెంటు బిల్లుకే సుమారు 3వేల కోట్లు ఖర్చుపెట్టిన దుస్థితి ఉందన్నారు. రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విట్ట ల్ రావు మాట్లాడుతూ ఎస్ఎల్ బీసీ ప్రాజెక్టు రూపకల్పన ఆ గ్రావిటీ ప్రాజెక్టు వల్ల ఐదు నియోజకవర్గాలకు నల్లగొం డ లో కలిగే ప్రయోజనాన్ని వెల్లడించారు. ఫ్లోరైడ్ ఏ విధంగా అది నిర్మూలిస్తుందో చెప్పాలని, ఉద్దేశపూర్వకంగా నిధులు కేటాయిం చ కుండాఎస్ఎల్‌బీసీ పనులు నత్తనడకలో జరిగాయని విశ్లేషించారు.

నైనాల గోవర్ధన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు ఎస్ఎల్బీసీ పైన ఉన్న చిత్తశుద్ధి అత్యంత సమర్థవంతమైన ప్రభుత్వమని చెప్పుకుంటున్న కేసీఆర్ సర్కారు లేకపోవడం నల్లగొండ జిల్లా ప్రజలకు గ్రహించాలన్నారు. లక్షన్నర కోట్ల కాళేశ్వరం ,45 వేల కోట్ల భగీరథ ప్రాజెక్టులలో వేగంగా దోచ ుకోవడం పైన ఉన్న శ్రద్ధ, 2వేలకోట్లతో పూర్తయ్యే దాంట్లో తగిన కమిషన్ రాదని నిధులు కేటాయించక నత్త నడకలు నడిపించారన్నారు. ఫ్లోరైడ్ బారిన పడ్డ నల్లగొండకు ఎనలేని ద్రోహం చేశాడనీ చెప్పారు.

రిటైర్డ్ ఇంజనీరు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కృష్ణాలో పూర్వం నుంచి దర్శన తెలంగాణకు ముఖ్యంగా నల్లగొండకు జరి గిన నష్టాన్ని వివరించారు. ఫ్లోరైడ్ పీడిత నల్లగొండలో ఎస్ఎల్బీసీ పూర్తి చేయ కపోవడం వల్ల కేసీఆర్ న్ని విధాల నిర్లక్ష్యం చేశారని చెప్పారు.

సాధినేని వెంకటేశ్వరరావు(సిపిఎంఎల్ న్యూడి మోక్రసీ) మా ట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన 90 శాతం పూర్తయిన 34 ప్రాజె క్టు లు , కేవలం 11 వేల కోట్లతో చేపట్టి ఉంటే 32 లక్షల ఎక రాలు సాగు ఏది అన్నాడు. కేసీఆర్ ప్రభుత్వం ఫ్లోరైడ్ జిల్లా చరిత్రను అద్భుతంగా మారుస్తానని చెప్పి అధ్వాన ంగా చేశాడు అన్నా రు. చెరుకు సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎస్-ఎల్‌బిసీ సొరంగముందు అనేక సార్లు పోరా టం చేసినట్లు తెలిపారు. కోటేశ్వరరావు (సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ) మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ కంటే వెనక చేపట్టిన శ్రీశైలం వెలుగోడు సొరంగం నిశ్శబ్దంగా జగన్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. 60 ఏళ్ల పోరాటంతో ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం ఎస్ఎల్బీసీని నత్తనడకలో కుట్రతో నడిపించారన్నారు.అంబటి నాగయ్య, సాంబశివరావు నీటిపారుదల విశ్లేషకులు మాట్లాడుతూ కృష్ణ ట్రిబ్యునల్‌లో తెలంగాణకు తీవ్రమైన అన్యా యం జరిగిందన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలు సరిదిద్ద డానికి అనేక దశాబ్దాల్లో తెలంగాణ పాలకులు చిత్తశుద్ధితో వ్యవహ రించలేదన్నారు.పైగా మహారాష్ట్ర నాందేడ్ కు వెళ్లి శ్రీరాంసాగర్ నీళ్ళ,ఆంధ్రకు వెళ్లి తెలంగాణ నీళ్ల ఎత్తిపోసు కొండి అన్నారు.ఈ కార్యక్రమంలో మురళి మురళీధర్ గుప్త,తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షుడు సోగ రాబేగం,అన్వర్ ఖాన్, రిటైర్డ్ ఇంజనీర్ పాత వెంకటరమణ. తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకుల పాఠశాలల్లో అదనపు సెక్షన్లు ప్రారంభించాలి

- 120 కొత్త బీసీ గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీ గురుకుల పాఠశాలల్లో అదనపు సెక్షన్లు ప్రారంభించి 120 కొత్త పాఠశాలలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షతన విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ విద్యార్థి సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి సీటు ఇవ్వాలని, బీసీ గురుకులాలలో చదవడానికి విద్యార్థులు లక్షల సంఖ్యలో వస్తున్నారని, అందుకు అనుగుణంగా 120 కొత్త బీసీ పాం శాలలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీట్లు లభించక విద్యార్థులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో బీసీ గురుకులలో 98.7%ఫలితాలు రావడంతో ఎక్కువ డిమాండ్ పెరిగిందన్నారు. అందుకు అనుగుణంగా బీసీ గురుకుల పాఠశాలలో 5, 6 ,7 ,8 ,తరగతిలకు అదనపు సెక్షన్లు ప్రారంభించాలని ,గురుకులా పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని కోరారు. ఎటువంటి జాప్యం చేయకుండా ప్రతి పేద విద్యార్థికి గురుకులాల్లో సీటు అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు నీల వెంకటేష్, వేముల రామకృష్ణ ,రాజేందర్ నరసింహ గౌడ్, మోడీ రాందేవ్, భాస్కర్ ప్రజాపతి ,భాషయ్య రవి ,కృష్ణమూర్తి ,తదితరులు పాల్గొన్నారు

జూబ్లీహిల్స్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు



పాల్గొన్న టీ.హెూప్ చైర్మెన్ కే.ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కేవీబీ స్టేడియం వద్ద పోచమ్మ దేవాలయంలో టీ.హెూప్ చైర్మెన్ కే .ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ, గత 30సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణానగర్‌లో నివాసం ఉంటున్నానని, పుట్టింది వరంగల్ జిల్లాలో అయినా జూబ్లీహిల్స్ నియో జకవర్గం లోని కృష్ణా నగర్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నానని, అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, టీహెూప్ సంస్థ ద్వారా పేదవారి వివాహాలకు, ఆర్థిక బాధలలో ఉన్న వారికి తన వంతు సహాయం చేస్తూ నియోజకవర్గం లోని అన్ని డివిజన్‌లో ప్రజల ఆదరణ పొందుతున్నానని ఆయన అన్నారు. ఈ సం వత్సరం జరిగే ఎమ్మెల్యే ఎలక్షన్లలో జూబ్లీహిల్స్ నియోజక వర్గం నుండి పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని, త్వరలో ఏ పార్టీ నుండి పోటీ చేయబోయేది ప్రకటిస్తానని, మీ అందరి ఆశీర్వాదాలు నాకు ఉండాలని, మారు బోనాలలో నాతోపాటు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం యూసుఫ్ గూడా లోని మహమూద్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో భారీగా పాల్గొన్న మహిళలకు, యువకులకు నాయకులకు తన కుటుంబం తరపున ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

డివిజన్‌లో సమస్యలను తెలుసుకోవాలి

- కార్పొరేటర్లకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచన



నవతెలంగాణ-బేగంపేట్

నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చే యాలని కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లను రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరి శ్రమల అభివృద్ధి, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశం చారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌రాష్ట్ర సచి వాలయంలో సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కా ర్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్ళినట్లు చెప్పారు. అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని, వాటిని తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని, వారంలో 2 రోజులపాటు వారి పరిధిలోని బస్తీలు, కాలనీలలో పర్య టించే విధంగా కార్యాచరణను రూపొందించుకో వాల న్నారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధి లో అర్హులైన పేదలను గుర్తించి ఆర్థిక సహాయం అందిస్తారని చెప్పారు. ఇవే కాకుండా ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని, తద్వారా వారి మన్ననలను పొందాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, కుర్మ హేమలత, టి.మహే శ్వరి, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, ఆకుల రూప, అత్తిలి అరుణ గౌడ్, కిరణ్మయి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, గుర్రం పవన్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేష్ రాజు, హన్మంత రావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె.వెంకటి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా నేషనల్ డీవార్మింగ్ డే నిర్వహించనున్నట్టు హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె.వెంకటి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సుమారు 10 లక్షలా 70 వేల మంది (1-19) ఏండ్ల చిన్నారులకు అల్బెండ జోల్ మాత్రలు వేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, అంగన్‌వాడీ పాఠశాలలు, మదర్‌స్సాలు, అన్ని కాలేజీల్లో ఈ మాత్రలను పరిశుభ్రమైన మంచి నీటితో మింగిస్తారని తెలిపారు. ఈ మాత్రలు తీసుకోవటం వల్ల నులిపురుగుల వ్యాప్తిని నివారించి పిల్లల్లో రక్త హీనతను తగ్గించవచ్చని పేర్కొన్నారు. స్కూల్స్‌లలో డ్రాపౌట్స్‌ను నివారించి చదువు మీద శ్రద్ధ పెట్టేలా చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు. ఏమైనా కారణలతో పిల్లలు మాత్రలు తీసుకోకపోతే ఈ నెల 27న మాస్ రౌండప్‌లో తీసుకోవచ్చు అని తెలిపారు. ఈ పత్రికా ప్రకటనలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకళ, ఇతర అధికారులు ఉన్నారు.

పేట్ బషీరాబాద్ స్థలాన్ని జేఎన్‌జే హౌసింగ్ సొసైటీకి ఇవ్వండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు



నవతెలంగాణ-అడిక్‌మెట్

జర్నలిస్టుల సొంతింటి కలను నెరవేర్చి పేట్ బషీరాబాద్ స్థలాన్ని జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ కి స్వాధీనం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సొసైటీకి కేటాయించిన భూమిని వెంటనే అప్పగించి, దశాబ్దాల తమ కలను నెరవేర్చాలని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీ నరసింహారావు మాట్లాడుతూ 2011లోనే ప్రభుత్వానికి సొసైటీ డబ్బులు చెల్లించినా.. నేటికీ స్థలం స్వాధీనం కాకపోవడం జర్నలిస్టులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి ఎదురు చూసి, నిరాశ, నిస్పృహలతోనే 62 మంది ప్రాణాలు కోల్పోయార న్నారు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, పెండిం గ్‌లో ఉన్న పేట్ బషీరాబాద్ స్థలాన్ని సొసైటీకి స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కాంగ్రెస్ మాజీ ఎంపీ మల్లు రవి, వి. హను మంత రావు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, బీజేపీ మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి, విమలక్క, అరుణోదయ సంధ్య, ఇందిరా శోభన్ హాజరయ్యారు.

పైప్‌లైన్లను త్వరితగతిన పూర్తి చేయాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్‌లో కొత్తగా సివరేజ్, వాటర్ పైప్‌లైన్లను నిర్మించడానికి తలపెట్టిన పనులను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మంగళవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గంలోని సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నే కవిత గోవర్ధన్ రెడ్డి, జూబ్లీ హిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, హిమాయత్ నగర్ ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్షులు,వాటర్ బోర్డు జి ఎం హరి శంకర్,మేనేజర్లు చర్చ గోష్ఠిలో భాగస్వాములు అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియో జక వర్గ పరిధిలోని వివిధ డివిజన్‌లో సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. నూతన పైప్‌లైన్ పనులకు తవ్వకాలు జరిపి ఇష్టానుసారంగా నాణ్యత లేని పనులు నిర్మించడంతో కొన్ని రోజులకే లీకేజీలు మంచినీటిలో మురుగునీరు కలిసి ప్రజలకు ప్రమాదకరంగా మారాయని, వారి ఆరోగ్యాలకు ముప్పువాటిల్లుతుందన్నా రు.ఈ సమస్యలను పరిష్కరించి తోడ్పాటు అందించాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో తవ్వకాలు జరిపి ఆపివేయడంతో అకాల వర్షాలకు ఆ గుంతలు ప్రయాణించే వారికి ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితి ఉందని ప్రత్యేక లేదా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

మురుగు పరుగు ఆపేదెప్పుడు స్వచ్ఛమైన నీరు అందించేది ఎప్పుడు అనే శీర్షికన నవ తెలంగాణ కథనానికి స్పందన లభించింది.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలోనే అగ్రస్థానం

- డాక్టర్ ముజీబ్
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం కె.చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) అన్నారు. మంగళవారం డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా నాంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితోనే తాను సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని, చిన్న పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, నరేష్, ఖాలెద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శంకర్, శ్రీధర్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సహా అధ్యక్షుడు ఎం.ఏ. ముజీబ్, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, చాంద్ పాషా, చంద్ర శేఖర్, కృష్ణ, హెడ్ మిస్ట్రెస్ సయీదా షానాజ్, ఉస్మాన్ అలీ, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వుతో ప్రాణాలకే ప్రమాదం



- ఆరోగ్యంపై అవగాహన ఎంతో అవసరం
- ఫ్రీడం రైస్ నూనెతోనే ఆరోగ్యం
- డా.ఎం సీతారాం

నవతెలంగాణ-బంజారా హిల్స్

మానవ శరీరంలో కొవ్వుతో ప్రాణాలకే ప్రమాదమని ఫ్రీడం రైస్ నూనెతో అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని డా"ఎం సీతారాం తెలిపారు. మంగళవారం బేగంపేటలోని ఐటీసీ కాకతీయ ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వంట నూనెల ప్రయోజనాల గురించి నిపుణులు చర్చించి వాటినీ వాడడం వల్ల కలిగే ఉపయోగాలు ఏమిటి అనే అంశం సమావేశం ఏర్పాటు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపోహలను ఎప్పుడు నమ్మవద్దని అవగాహన చేసుకుని నిపుణుల సహకారం తీసుకొని నిజ నిర్ధారణ తర్వాత దేనినైనా ఉపయోగించాలని వారు సూచించారు. వంట నూనె ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, 'ఫ్రీడమ్ ఆ యిల్ నాలెడ్జ్ సిరీస్(బస్టింగ్ మిత్స్ అబౌట్ ఎడిబుల్ ఆయిల్) అనే అంశంపై ఒక సంచలనాత్మక మార్పు కోసం సదస్సును నిర్వహించింది. వివిధ నూనెల పోషక ప్రయో జనాలపై ఖచ్చితమైన సమాచారం, పరిజ్ఞానం అందించడం ద్వారా,రోజువారీ వంటలలో వంట నూనెల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడంతో మన శరీరంపై నూనెల ప్రభావాల గురించి అపోహలను తొలగించడం కోసం ప్రత్యే క సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ చర్చా కార్యక్రమంలో ముందుగా అపోలో ఆస్పత్రిలోని చీఫ్ డైటీషియన్ హరిత బత్తిన సికింద్రాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో మెడిసిన్ కార్డి యాలజీ డిపార్టుమెంట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కల్నల్ మంత్రిప్రగడ సీతారాం,మదీనా డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, హెచ్ఓడి న్యూట్రిషన్ (యుజి) డాక్టర్ ఎస్ నస్రీ న్,దత్తాత్రే హాస్పిటాలిటీ కన్సల్టెన్సీ సర్వీసెస్ చెఫ్ కన్సల్టెంట్ అండ్ సీఈఓ, చెఫ్ కిరణ్ జోషి, తదితరులు పాల్గొన్నారు. ఈ అంశంపై వారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు. ఈ సెమినార్ లో పోషకాహార నిపుణులు,ఆరోగ్య -సంరక్షణ నిపుణులు,పాకశాస్త్ర నిపుణులు ఎడిబుల్ ఆయిల్ గురించి సమాచారం కోరే వ్యక్తులు మాట్లాడుతూ ప్రముఖ పోషకా హార నిపుణుడు డాక్టర్ మతీన్ అస్టార్ కొవ్వు ఆరోగ్యానికి ప్రమాదకరం కొవ్వుకు కారణం మన జీవనశైలి ఆలోచన విధానం తీసుకునే ఆహారంతో పాటు తినే నూనె కూడా ముఖ్యమైనదని తెలిపారు. డాక్టర్ సీతారాం మాట్లాడుతూ..

రక్తనాళాల శుద్ధి చేసే ప్రక్రియ సజావుగా సాగాలంటే తీసుకునే ఆహారం,వాడే నూనె ఎంతో అవసరం ఆ విషయంపై శ్రద్ధ వహించకపోతే కొవ్వు పేరుకుపోయి ప్రస్తుతం సంభవిస్తున్న మరణాల రేటు కన్నా మూడు ఇంతలు ఎక్కువ ప్రమాదలు చోటు చేసుకునే కాలం ఎంతో దూరం లేకపోలేదన్నారు. రైస్ బిన్ నూనె ఫ్రీడంతో పాటు ఏవైనా వాడడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని కొవ్వును శరీరంలో నిలువ లేకుండా చేస్తాయన్నారు.అనంతరం ఆయన మీడియా సమావేశంలో అడిగిన ప్రశ్నలకు సమాధా నంగా చెప్పా రు. తినే విషయంలో ఖచ్చితమైన జాగ్రత్తలు ప్రమాణాలు సమయ పాలన పాటించడంతోపాటు వైద్య నిపుణుల సహకారం తీసుకోవడం ఎంతో అవసరమని అన్నారు.

సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం'

- యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వంట కార్మికులకు ఈ నెల నుంచి వేతనాలు విడుదల చేస్తామని ప్రకటించిన సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తు న్నామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రక టించారు. ఏఐటీయుసీ అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వంట కార్మికులు ఈనెల 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలో ఉండి, ఈ నెల 13వ తేదీన 'చలో హైదరాబాద్' కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించినందున, స్పందించిన వేతనాల గురించి చెప్పడంతో తాత్కాలికంగా విరమిస్తున్నామని, వేతనాలు విడుదల కాకపోతే మళ్ళీ ఎప్పుడైనా సమ్మెకు వెళ్లవలసి ఉంటుందని ఆమె హెచ్చరించారు. కార్మి కుల సమస్యలపై జరిగే చర్చల్లో కార్మిక సంఘాలను అందులో భాగ స్వామ్యం చేయాలని కోరారు.అలాగే అకారణంగా కార్మికులను తొలగించకుండా అందుకు ఒక ప్రొసీడింగ్ తయారు చేయాలని ఆమె కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

గత 3రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు గుంతలు పడి, వర్షపు నీరు నిలిచి పోయి పాదచారు లు, ప్రజలు ఇబ్బందులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం సమస్యను గ్రేటర్ హైదరా బాద్ నగర డిప్యూటీ మేయర్ జీహెచ్ఎంసీ వాతా వరణ అధికారులు వారి సిబ్బంది ద్వారా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. డిప్యూటీ మేయర్ అధికారులతో మాట్లా డుతూ వర్షా కాలం పూర్తి అయ్యేవరకు, జీహెచ్ఎంసీ పరిధిలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, ఫిర్యాదులు అందిన వెంటనే సమస్యాత్మక ప్రాంతాలలో మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ సిబ్బందితో పనులు జరిపిం చాలని, సమస్యలు పునరావృత్తం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తాము అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు.

'ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ గురువారం నుంచి పాతబస్తీ, గౌలిపురలోని జ్ఞాన భారతి మోడల్ హై స్కూల్ నుంచి ప్లాస్టిక్ వస్తువులు, బ్యాగుల వల్ల సంభవించే రోగాల నివారణపై అవగాహన ర్యాలీ, సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రముఖ పర్యావరణవేత్త, ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి, తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మ హేష్ అగర్వాల్ కలిసి ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్లాస్టిక్ నివారణ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు. ప్రముఖ విద్యావేత్త వి.ప్రభాకర్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సౌత్ డైరెక్టర్ లయన్ ప్రేమచంద్ మనోత్ జైన్ ఇతర పర్యావరణవేత్తలు, టిసిసి పాతబస్తీ అధ్యక్షులు ఎస్.రామకృష్ణశాస్త్రి ఈ అవగాహన ర్యాలీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రముఖ పర్యావరణవేత్త, ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి, తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ లను ఘనంగా సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు.

కలుషిత నీటి సమస్య పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

డివిజన్ పరిధిలోని కలుషిత నీటి సమస్య పరిష్కారానికి త్వరలోనే శాశ్వత పరిష్కరణ లభిస్తుందని బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని బురుజుగల్లి లో కలుషిత మంచినీటి సమస్యను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి పద్మ వెంకట్‌రెడ్డికి తెలి యజేయగా వెంటనే స్పందించినా కార్పొరేటర్ బి.పద్మ వెంక ట్ రెడ్డిమంచినీటి సరఫరాను పరిశీలించి ఆమె మాట్లాడుతూ బురుజు గల్లీలో కలుషిత మంచినీటి సరఫరా సమస్య రాకుండా తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని, శాశ్వత పరిష్కారం కొరకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. డివిజన్‌లో ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగు లాంబ గద్వాల జిల్లా ఇన్చార్జ్ వెంకట్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్ పాల్గొన్నారు.



పేదరికం కలలు నిజం చేసుకునేందుకు అడ్డంకి కాలేదు. ఆకలే కష్టాలను అలవాటు చేస్తుందంటారు. మనం చేసే కొత్త ఆలోచన బతకడాన్ని నేర్పిస్తుంది. బలమైన లక్ష్యం మన జీవితాన్ని విజయ పథాన నడిపిస్తుంది. ఇందుకు నిలువెత్తు నిదర్శనం సాకే భారతి. చదువంటే అమితమైన ఆసక్తి. పేదరికంతో చిన్నతనంలోనే పెండ్లి చేసుకోవల్సి వచ్చింది. అయినా భర్త ప్రోత్సాహంతో ముందడుగు వేసింది. దినసరి కూలీగా చెమటోడ్చింది. అనుకున్న గమ్యం చేరాలనే తపనతో అహర్నిశలూ శ్రమించింది. ఇటీవలె రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా అందుకుంది. అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎందరికో మహిళలకు ఆదర్శంగా నిలిచింది. అలాంటి ఆమె స్ఫూర్తి దాయక జీవిత పరిచయం నేటి మానవిలో...

అందరూ ఆశ్చర్యపోతున్నారు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరువుకు నిలయమైన అనంతపురం జిల్లా. ఆ జిల్లాలోని శింగనమల మండలం నాగులగుడ్డం భారతి సొంతూరు. అది ఓ మారుమూల పల్లె. ఆ ఊరి చివర చిన్న రేకుల షెడ్డులో భర్త, కూతురితో కలిసి జీవిస్తుంది ఆమె. చిన్నప్పటి నుంచీ బాగా చదువుకోవాలనే కోరిక ఉండేది భారతికి. తల్లిదండ్రులకు ముగ్గురాడపిల్లలు. వారిలో ఈమే పెద్దది. చదువుపై ఉన్న ఇష్టంతో భారతి పదో తరగతి వరకూ శింగనమల ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంది. ఆ తర్వాత ఇంటర్ పామిడి జూనియర్ కాలేజీలో పూర్తిచేసింది. అయితే కుటుంబ బాధ్యతలు, ఆర్థిక స్థితి బాగోలేక పెద్ద కూతురైన భారతికి పెండ్లి చేయాలనుకున్నాడు తండ్రి. ఇంటర్ పూర్తి చేసిన తర్వాత మేనమామ శివప్రసాద్‌తో పెండ్లి చేశారు.

భవిష్యత్తుపై ఎన్నో కలలు

పై చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని ఆమె ఎన్నో కలలు కన్నది. కానీ ఆ విషయాలేవీ భర్తకు చెప్పలేక పోయింది. అయితే అతడే ఆమె కోరికను, ఇష్టాలను, చదువుపై ఉన్న ఆసక్తిని అర్థం చేసుకున్నాడు. పై చదువులు చదివేందుకు ప్రోత్సాహం అందించాడు. భారతి కూడా తమ జీవితాలను బాగు చేసుకోవడానికి చదువు మంచి అవకాశం అనుకుంది. ఇంట్లో ఆర్థిక పరిస్థితీ అంతంత మాత్రమే. తన చదువు భర్తకు భారం కాకూడదనుకుంది. అందుకే కొన్నిరోజులు కాలేజీకి వెళ్తూ, మరికొన్ని దినాలు కూలీపనులు చేస్తూనే అనంతపురంలోని ఎస్‌ఎస్‌బీఎన్ కాలేజీలో డిగ్రీ, పీజీ పూర్తి చేసింది.

నడిచి వెళ్లేది

భారతి డిగ్రీ చేస్తున్నప్పుడే గాయత్రి పుట్టింది. ఆ బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూనే చదువు కొనసాగించింది. అలాగే కూలీ పనులకు కూడా వెళ్ళేది. ఇలా అన్ని పనులూ సమన్వయం చేసుకునేది. కోచింగ్‌లు, ట్యూషన్లకు వెళ్ళే ఆర్థిక స్తోమత లేదు. అందుకే రోజూ రాత్రి పొద్దుపోయే వరకూ చదువుకునేది. మళ్లీ తెల్లవారక ముందే లేచి పుస్తకాలతో కుస్తీ పట్టేది. కాలేజీకి వెళ్లాలంటే ఊరి నుంచి కనీసం 28 కిలో మీటర్లు ప్రయాణించాలి. బస్ ఛార్జీలకు అదను భారం ఎందుకని ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని గార్లదిన్నె అనే గ్రామం వరకు నడిచి వెళ్లేది. అక్కడ బస్సెక్కి కాలేజీకి వెళ్ళేది. ఇన్ని కష్టాలు పడుతూనే ఆమె డిగ్రీ, పీజీ మంచి మార్కులతో పూర్తిచేసింది. అది చూసి అధ్యాపకులు పీహెచ్‌డీ కూడా చేస్తే మంచిదని సలహా ఇచ్చారు. భర్త కూడా అదే మాట అన్నాడు. దాంతో ఆమె ఆనందానికి అవధుల్లేవు. వెంటనే పీహెచ్‌డీ సీటు కోసం ప్రయత్నించింది.

అందరూ ఆశ్చర్యపోయారు

భారతి కృషి ఫలించి పీహెచ్‌డీలో సీటు వచ్చింది. ప్రొఫెసర్ డా.ఎంసీఎస్ శుభ దగ్గర 'బైనరీ మిక్చర్స్' అంశంపై పరిశోధనకు అవకాశం దక్కింది. గైడ్ కూడా ఆమెకు ఎంతో సహకరించారు. పరిశోధనా విద్యార్థులకు వచ్చే ఉపకార వేతనానికి ఎంపికయింది. అది ఆమె చదువుకు కొంత సాయపడింది. అయినా కూలి పనులు మాత్రం మానలేదు. అలా కష్టపడి చదివి పరిశోధన కూడా పూర్తి చేసింది. తన కలను నిజం చేసుకుంది. ఇటీవలె శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం పీహెచ్‌డీ పట్టా అందుకోవడానికి భర్త, కూతురుతో కలిసి వెళ్ళింది. సాదాసీదాగా వేదిక పైకి వెళ్ళిన ఆమె ఆహార్యం, వేసుకున్న దుస్తులు చూసి 'ఈమె రసాయన శాస్త్రంలో పీహెచ్‌డి పూర్తి చేసిందా' అంటూ ఆశ్చర్య పోయారు. ఇప్పుడు గ్రామంలోని యువత, మహిళలకు ఆమెకు ఒక ఐకాన్. అందరి ముఖాల్లో ఆనందం. తమతో పాటు రోజూ కూలికి వచ్చే భారతి చదువులో ఇంతగా రాణించిందా అంటూ గ్రామ ప్రజలందరూ సంబరాలు చేసుకున్నారు. శుభాకాంక్షలతో ఆమెను ముంచెత్తుతున్నారు.

చదువు మా జీవితాల్ని బాగు చేస్తుంది



పేదరికం లక్ష్యసాధనకు అడ్డంకి కాదని రుజువు చేసిన భారతి ఇప్పుడు ఎందరికో ఆదర్శంగా నిలిచింది. పెండ్లి తర్వాత కుటుంబ బాధ్యతలతో 'ఇక ఏం చదువుకుంటాలే' అంటూ నిరుత్సాహపడే మహిళలకు సాధించాలనే పట్టుదల ఉంటే ఏదీ మన లక్ష్యాన్ని అట్టుకోలేవని నిరూపించింది. తన లాంటి మహిళలకు మంచి మార్గాన్ని చూపింది. ఇంత సాధించినా ఆమెలో ఇసుమంతైనా గర్వం కనిపించలేదు. 'డాక్టరేట్ చేస్తే వర్సిటీ స్థాయిలో ఉద్యోగం అందుకోవచ్చు. అది మా జీవితాల్ని బాగు చేస్తుంది. నేను నేర్చుకున్న జ్ఞానాన్ని మరెంతో మంది పంచొచ్చు. నేను సాధిస్తే అది మరెంతో మందికి ప్రేరణ కూడా కల్పిస్తుంది... ఇవే నన్ను ఈ స్థాయి వరకు నడిపించాయి' అంటున్న భారతి జీవితం మహిళలకే కాదు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమే.

అది మీ చేతుల్లోనే...



సాధారణంగా ఉద్యోగంలో ఎదుగుదల లేకపోతే అసంతృప్తి పేరుకుపోతుంది. ఉన్నత స్థితిలోకి వెళ్లడం మన చేతిలో లేదు, ఆ నిర్ణయాలు యాజమాన్యానివే అనుకుంటారు చాలా మంది. అయితే పదోన్నతులు ఇచ్చేది పైవాళ్లే అయినా.. వాళ్లనందుకు ప్రేరేపించాల్సింది మనమే అంటున్నారు నిపుణులు. కెరియర్‌ని వృద్ధి చేసుకోవడానికి కొన్ని సూచనలు చేస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం...

- అప్పగించిన పనులను బాధ్యతగా చేయండి. వంక పెట్టడానికి లేదు అనిపించేలా వుండాలి మనం చేసే పనులు.
- పనులను ప్రణాళికాబద్ధంగా చేయడం వల్ల త్వరగా పూర్తవుతాయి. ఏది ముందు, ఏది తర్వాత అనే ప్రాధాన్యతలూ తెలుస్తాయి.
- చేస్తున్న పనిలో చాకచక్యంతో బాటు నైపుణ్యాలు పెంచుకోవాలి. ఏదైనా రిపోర్ట్ ఇవ్వాల్సివచ్చినప్పుడు అంశాలు క్రమ పద్ధతిలో, సరళంగా, అర్థమయ్యేలా వ్యక్తీకరించాలి. చెప్పాల్సిన సంగతులూ అంతే.. అధిక ప్రసంగం లేకుండా క్లుప్తంగా, స్పష్టంగా ఉండాలి.
- నిర్ణయం తీసుకోవాల్సిన సందర్భాల్లో ముందుగానే బాగా ఆలోచించుకోవాలి. ఒకసారి నిర్ధారించుకున్న తర్వాత ఇక సందేహాలూ, సంశయాలకు తావుండకూడదు.
- సామర్థ్యాన్ని రోజురోజుకూ పెంచుకోవాలి. అప్పుడే ప్రగతి సాధ్యమవుతుంది. అందుకే కొత్త విషయాలు తెలుసుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- సంక్లిష్టత ఏర్పడిన సందర్భాల్లో పైవాళ్ల సలహాలూ సహకారం తీసుకోవచ్చు. అంతే తప్ప డీలా పడిపోయి కుంగిపోవద్దు.
- మనసులో మెదిలే భావాలూ లేదా సంఘర్షణలను అందరితో పంచుకోవద్దు. అవి రూపాంతరం చెంది ఎవరెవరికో చేరి మీమీద సదభిప్రాయం పోగొట్టే ప్రమాదముంది.
- ఉద్యోగం అన్నాక ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. రోజూ కాసేపు వ్యాయామం చేస్తే ఆ ఆందోళన తగ్గి మనసుకు ప్రశాంతంగా ఉంటుంది.
- ఎట్టి పరిస్థితిలో నిరాశా నిస్పృహలకు చోటు ఇవ్వొద్దు. ఎప్పుడూ ఆశావహ దృక్పథంతోనే ఉండండి.
- పని పూర్తిచేయడంతో సరిపెట్టక నలుగురితో కలిసిమెలిసి ఉండటం అలవాటు చేసుకోండి. సోషల్ స్కిల్స్‌ను పెంచుకోకపోతే పనిలో ఎంత నైపుణ్యం ఉన్నా వెనకే ఉండిపోతామని గుర్తుపెట్టుకోండి.
- నీతి నియమాలను ఉల్లంఘించొద్దు. అప్పుడే మీ మీద అందరికీ సద్భావం పెరుగుతుంది. ఉన్నత బాధ్యతలు అప్పగించగలుగుతారు.

అబద్ధాలు చెబుతున్నారా..?

పిల్లలు కొన్నిసార్లు అబద్ధాలు ఆడటం సహజమే. అలాగని...వారిని కొట్టడం తిట్టడం చేస్తున్నారా? అస్సలు వద్దు. ఎందుకంటే... నిజానికి వారా పనిచేయదానికి మీరూ ఓ కారణం అంటారు మానసిక నిపుణులు. ఎందుకలా? ఈ ఇబ్బందినెలా అధిగమించాలి అంటారా?

- చిన్నారి మీతో సులువుగా అబద్ధం చెబుతోందా? తరచూ చాలా విషయాలను దాచడానికి ప్రయత్నిస్తోందా? ఇందుకు మీరే కారణం కావొచ్చు. తన ఓటమినో, తప్పుల్నో మీ దగ్గర చెబితే కోపగించుకుంటారనో, శిక్షిస్తారనే భయమో ఇందుకు మూలం. ఏం చెప్పినా సామరస్యంగా పరిష్కరించేద్దామనే భరోసా ఇవ్వండి. క్రమంగా ఈ అలవాటుని మార్చుకుంటారు.
- ఎదిగే పిల్లలు సొంతంగా ఆలోచించాలనుకుంటారు. స్వేచ్ఛగా గడిపేయాలనుకుంటారు. అలాగని వారిని అతిగా నియంత్రించడం, చూసీ చూడనట్లు వదిలేయడం రెండూ తప్పే. వారికి ప్రేమను పంచుతూ మీ సాన్నిహిత్యాన్ని మరింతగా పెంచుకోగలిగితే అదుపు తప్పకుండా, అబద్ధాలు ఆడకుండా చేసుకోవచ్చు.
- టీవీ అతిగా చూడటం, స్మార్ట్‌ఫోన్‌కి అతుక్కుపోవడం నిజంగా దురలవాట్లే. వాటి విషయంలో మీరు కొన్ని నియమాలు పెట్టాల్సిందే. కానీ ఆ నియమాలపై మరీ పంతంపట్టకండి. అతిక్రమశిక్షణ పేరుతో వాళ్లకిష్టమైనవాటిని దూరం చేయకండి. అలా చేస్తే.. వాళ్ళ వాటిని చూడటానికి వేరే దార్లు వెతుక్కుంటారు. ఇంకేముంది? ఆ చిన్న వయసులో అనవసరమైన దాపరికాలు నేర్చుకోవడం మొదలు పెడతారు. అలాకాకుండా అవకాశం కల్పిస్తూనే హద్దులు పెట్టండి. చెప్పిన మాట విన్నప్పుడు అభినందించడం మంచిదే. ఇవన్నీ పారదర్శకంగా ఉంచుతాయి.



కేరళ మాజీ సీఎం ఊమెన్ చాందీ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఆయన కుమారుడు చాందీ ఊమెన్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు.

1943, అక్టోబర్ 31న కొట్టాయం జిల్లాలోని కుమరకోమ్‌లో ఊమెన్ చాందీ జన్మించారు. 1970లో తన 27 ఏండ్ల వయస్సులో పూతుపల్లి నుంచి తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు. మొత్తం 12 సార్లు అదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1977లో కే.కరుణాకరన్ మంత్రివర్గంలో మినిస్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2004 నుంచి 2006 వరకు, 2011-2016 వరకు రెండుసార్లు కేరళ ముఖ్యమంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాజకీయ జీవితం ప్రారంభం నుంచి ఆయన ఒకే పార్టీలో కొనసాగడం విశేషం. మాజీ సీఎం మృతిపట్ల ప్రధాని మోడీ,కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం కేసీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహ పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ గొప్ప నాయకుడిని కోల్పోయిందని చెప్పారు.

అడ్డంగా చిక్కాడు...

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం 'ఎదుటి మనిషికి చెప్పేటందుకె నీతులు ఉన్నాయి' అంటున్నారు. 'కుమార్తెలను రక్షించండి...కుమార్తెలను విద్యావంతులను చేయండి' అంటూ నినాదాలు చేసే ఆ పార్టీ నేతలు మహిళలను కించపరిచేలా ప్రవర్తిస్తూ తమ నిజస్వరూపాన్ని చాటుకుంటున్నారు.

తాజాగా బీజేపీ సీనియర్ నేత కిరిత్ సోమయ్య ఓ మహిళతో అసభ్యకరంగా సంభాషిస్తూ మరాఠీ న్యూస్ ఛానల్ 'లోక్‌షాహీ'కి చిక్కారు. తనకు, ఆ మహిళకు మధ్య లైంగిక సంబంధం ఉన్నదని అర్థమొచ్చేలా సోమయ్య ఆ వీడియోలో సంభాషించారు. అయితే ఈ వీడియో కల్పితమని సోమయ్య చెప్పారు. తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. తాను ఎన్నడూ మహిళలను అవమానించలేదని అన్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాశారు.

సోమయ్య అసభ్య ప్రవర్తనకు సంబంధించి సోమవారం సాయంత్రం వెలుగులోకి వచ్చిన వీడియో దృశ్యాలు రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి. పైగా తన వద్ద ఇలాంటి వీడియో క్లిప్పింగులు అనేకం ఉన్నాయని ఆ ఛానల్ బాంబు పేల్చింది. సోమయ్య అనేక మంది మహిళలను లైంగికంగా వేధించారని, దీనికి సంబంధించి తమకు పలు ఫిర్యాదులు అందాయని కూడా ఆ ఛానల్ తెలిపింది. ఒకసారి ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసిన సోమయ్య ప్రస్తుతం బీజేపీ మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

చర్యకు ప్రతిపక్షాల డిమాండ్

సోమయ్య ఉదంతంపై ప్రతిపక్ష పార్టీలు మండిపడ్డాయి. అసభ్యకరమైన చర్యలకు పాల్పడుతున్న సోమయ్య ఇతరులపై బురద చల్లే నైతిక హక్కును కోల్పోయారని ఎన్సీపీ (శరద్ పవార్) నేత విద్యా చవాన్ విమర్శించారు. 'కిరిత్ సోమయ్య దుందుడుకు స్వభావం అందరికీ తెలిసిందే. దూకుడుగా వ్యవహరించే ఆయన నైజం ఆందోళన కలిగిస్తూ ఉంటుంది. ఎక్కడ అవినీతి జరిగినా దానిని ఆయన ఎండగడుతుంటారు. అలాంటి ప్రముఖ వ్యక్తి ఇలాంటి దుష్ప్రవర్తనకు పాల్పడిన మాట నిజమే అయితే ఆయనపై సరైన చర్య తీసుకోవాల్సిందే' అని ఆయన అన్నారు. ఇలాంటి వీడియో బయటపడడం చాలా తీవ్రమైన విషయమని, విచారకరమని ఎన్సీపీ (అజిత్ పవార్) నేత రూపాలీ థోమ్రే పాటిల్ చెప్పారు. ఛానల్‌లో ప్రసారమైన వీడియో నిజమైతే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. కాగా నైతికత గురించి ఉపన్యాసాలు దంచే బీజేపీ నేతలకు కిరిత్ సోమయ్యను బాధ్యుడిని చేసి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకునే ధైర్యం ఉన్నదా అని కాంగ్రెస్ నేత యశోమతి ఠాకూర్ ప్రశ్నించారు. మోసపూరిత ప్రజా జీవితం గడుపుతున్న సోమయ్య ఇప్పుడు ఈ ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని నిలదీశారు. కాగా ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) డిమాండ్ చేసింది. అయితే ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకూ ఈ ఉదంతంపై స్పందించలేదు.

బ్రిజ్ భూషణ్‌కు తాత్కాలిక బెయిలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్‌ఐ) మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు మంగళవారం తాత్కాలిక బెయిలును మంజూరు చేసింది. ఈ కేసులో మరో నిందితుడు, డబ్ల్యూఎఫ్‌ఐ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌కు కూడా తాత్కాలిక బెయిలును మంజూరు చేసింది. రూ.25 వేల పూచీకత్తులతో వీరిద్దరికీ రెండు రోజుల పాటు బెయిల్‌ను అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (ఏసీఎంఎం) హర్జీత్ సింగ్ జస్పాల్ మంజూరు చేసి, తదుపరి విచారణను జులై 20కి వాయిదా వేశారు. ఢిల్లీ పోలీసులు ఈ కేసులో జూన్ 15న చార్జిషీటు దాఖలు చేశారు. ఈ క్రమంలోనే ఈ కేసులో నిందితుడిపై విచారణ జరిపేందుకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని కోర్టు పేర్కొంది. జులై 18న కోర్టు ముందు హాజరుకావాలని బ్రిజ్ భూషణ్‌తో పాటు వినోద్ తోమర్‌కు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే బ్రిజ్ భూషణ్, వినోద్ తోమర్‌లు మంగళవారం కోర్టు విచారణకు హాజరయ్యారు. బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

నిందితులిద్దరూ రెగ్యులర్ బెయిలు కోసం చేసుకున్న దరఖాస్తులపై ఈనెల 20న విచారణ జరుగుతుందని కోర్టు తెలిపింది. ఆరుగురు మహిళా రెజ్లర్ల ఫిర్యాదుల ఆధారంగా ఐపీసీ సెక్షన్లు 354, 354డి, 345ఎ, 506(1) ప్రకారం ఢిల్లీ పోలీసులు ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేశారు. బ్రిజ్ భూషణ్ తమను అసభ్యకరంగా తాకేందుకు ప్రయత్నించారని, తమ ఛాతీ నుంచి వెనుకవైపు చేతితో తడిమారని ఆరోపించారు. మహిళా రెజ్లర్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌లతో చర్చలు జరిపిన అనంతరం పోలీసులు ఈ కేసులో చార్జిషీటును దాఖలు చేశారు.

పక్షపాతంగా వ్యవహరిస్తోన్న విచారణ కమిటీ : మహిళా రెజ్లర్లు

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్‌ఐ) చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై వచ్చిన లైంగిక వేధింపులపై విచారణ జరిపిన పర్యవేక్షక కమిటీ పక్షపాతంగా వ్యవహరిస్తుందని మహిళా రెజ్లర్లు ధ్వజమెత్తారు. విచారణ కమిటీ బ్రిజ్‌భూషణ్‌ను రక్షించేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు. బీజేపీ ఎంపీ కూడా అయిన బ్రిజ్ భూషణ్ పట్ల విచారణ కమిటీ పక్షపాతం చూపుతోందని ఫిర్యాదు దారులు ఓ ప్రకటనలో తెలిపారు.

1599 పేజీలతో కూడిన చార్జిషీటులో 44 మంది సాక్షుల వాంగ్మూలాలు ఉన్నాయి. సీఆర్‌పీసీ 164 కింద ఫిర్యాదుదారుల ఆరు వాంగ్మూలాలు కూడా తీసుకుంది. తాను ఫెడరేషన్ కార్యాలయానికి వెళ్లినప్పుడల్లా కమిటీ ముందు తన వాంగ్మూలం ఇచ్చిన తర్వాత కూడా, నిందితులు తన పట్ల గతంలో మాదిరిగానే వ్యవహరించారని ఓ ఫిర్యాదుదారు పేర్కొన్నారు. తన వాంగ్మూలాన్ని పూర్తిగా రికార్డు చేయలేదని, నిందితుని కాపాడే ఉద్దేశంతో సాక్ష్యాన్ని మార్చే అవకాశం కూడా ఉందని అన్నారు. బ్రిజ్ భూషణ్‌పై వచ్చిన లైంగిక వేధింపులపై విచారణ చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రముఖ బాక్సర్ మేరీకోమ్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో ప్యానెల్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ నివేదికలను ప్రభుత్వానికి సమర్పించింది కానీ బహిరంగపర్చకపోవడం గమనార్హం.

వర్సిటీల ఈసీ సభ్యుల పదవీకాలం ఏడాది పొడిగింపు

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సభ్యుల పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిపాటు పొడిగించింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, తెలంగాణ, పాలమూరు విశ్వవిద్యాలయాలతోపాటు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, జేఎన్టీయూ హైదరాబాద్, జేఎన్ఏఎఫ్ఏయూలకు సంబంధించి పాలక మండలి సభ్యుల పదవీకాలాన్ని ఏడాదిపాటు పొడిగిస్తున్నామని తెలిపారు.

పస్తుల్లో.. మిషన్ భగీరథ కార్మికులు

(మొదటిపేజీ తరువాయి)

ఏజెన్సీల ద్వారా నియమించబడి పనిచేస్తున్నారు.

కనీస వేతనాలకు నోచని భగీరథ కార్మికులు

రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ విభాగంలో నీటిశుద్ధి ప్లాంట్లు, ప్రయోగశాలలు, నాణ్యతా పరీక్షా కేంద్రాల్లో కెమిస్టులు, మైక్రో బయోలజిస్టులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, హెల్పర్లు, ల్యాబ్ అటెండర్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 710 మంది పనిచేస్తున్నారు. లైన్‌మెన్లు, పంపు ఆపరేటర్లు, పిట్టర్లు, వాల్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, వాచ్‌మెన్లుగా 10 వేలకు పైగా పనిచేస్తున్నారు. వీరంతా 2010 నుంచే ఆర్‌డబ్ల్యూఎస్ కింద పనిచేస్తున్నారు. తెలంగాణ వచ్చాక మిషన్ భగీరథ పథకం కిందికి మార్చబడ్డారు. ఒక్కో క్యాటగిరి కార్మికుడికి ఒక్కో ఏజెన్సీ ఒక్కో పద్ధతిలో జీతాలిస్తున్నాయి. నెలకు 30 రోజుల పాటు పనిచేస్తే రూ.7500 నుంచి రూ.10500 వరకు జీతాలిస్తున్నారు. కార్మికుల శ్రమ ఫలితంగా మిషన్ భగీరథ పథకానికి దేశ స్థాయిలో గుర్తింపు వచ్చింది. స్వయంగా సీఎం కేసీఆర్ పర్యవేక్షిస్తున్న ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు కావడంలేదు. నెలలో 30 రోజులూ కార్మికులు పనిచేయాలి. పండగ రోజు కూడా పనిలోకి రాకపోతే జీతంలో కోత పెడుతున్నారు. రాత్రింబవళ్లూ నీటి సరఫరా కోసం కష్టపడి పనిచేస్తున్న క్రమంలో కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని కార్మికులు కోరుతున్నా ఏజెన్సీలు పట్టించుకోవడంలేదు. బోనస్, పండగ సెలవులు వర్తించడంలేదు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కొన్ని ఏజెన్సీలు కల్పిస్తుండగా కొన్ని పట్టించుకోవడంలేదు.

4 నెలలుగా జీతాల్లేక పస్తుల్లో పనులు

మిషన్ భగీరథ స్కీంలో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు, కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు రావడంలేదు. వర్కింగ్ ఏజెన్సీలకు ప్రభుత్వం వేతనాల బిల్లులు నెలనెలా విడుదల చేస్తున్నప్పటికీ వాటిని ఉద్యోగులకు చెల్లించడంలో జాప్యం జరుగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో మిషన్ భగీరథలో కేఎల్ఎస్, ఎవరెస్ట్, మెఘా, జీకేఆర్, రాఘవ, ప్రివియర్, ఎల్ అండ్ టీ, కేబీఆర్, వీఎస్ఐ వంటి ఏజెన్సీ సంస్థలున్నాయి.

అవి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. మార్చి నుంచి కార్మికులు, ఉద్యోగులకు జీతాలివ్వలేదు. దాంతో కార్మికులు, ఉద్యోగులు పస్తులుండి పనిచేయాల్సి వస్తుంది.

చాలని జీతాలతో పస్తులుంటున్నం: రాములు, తెలంగాణ మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి

చాలి చాలని జీతాలతో పస్తుండి పనిచేస్తున్నం. 2010 నుంచి పనిచేస్తున్న, ఇప్పటికీ రూ.10 వేలకు మించి జీతం రావట్లేదు. మార్చి నుంచి జీతం లేక కుటుంబం గడవడమే కష్టమైంది. ధరలు పెరుగుతున్నాయి. కానీ.. మా జీతాలు పెరగట్లేదు. ప్రమాదాలకు గురవుతున్నా బీమా సదుపాయంలేదు. పీఎఫ్, ఈఎస్ఐ లేదు. పండగ రోజు పనిచేయకపోతే ఆ రోజు జీతం కోతపెడుతుండ్రు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేసినం. ఏజెన్సీలు, ప్రభుత్వం మధ్య కార్మికులు చనిపోతుండ్రు.

ఎస్ఈ కార్యాలయాల్ని ముట్టడిస్తాం: జి.సాయిలు, తెలంగాణ మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు

రాష్ట్రంలో మిషన్ భగీరథ స్కీంలో ఏజెన్సీల జోక్యం లేకుండా ప్రభుత్వమే నిర్వహించాలి. కార్మికులు, ఉద్యోగులకు ప్రభుత్వమే జీతాలివ్వాలి. కనీస వేతన జీవో ప్రకారం రూ.26 వేలు చెల్లించాలి. ఇతర చట్టబద్ధమైన సదుపాయాలు కల్పించాలి. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే కార్మికులు అనేక కష్టాలు పడుతున్నారు. రాత్రిపూట పనిచేస్తున్న వారికి కనీసం టార్చ్ కూడా ఇవ్వట్లేదు. గుర్తింపు కార్డుల్లేవు. ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్నా ఇంకా రూ.10వేలకు మించి జీతాలివ్వడంలేదు. నెల నెలా వేతన బిల్లులు వస్తున్నా ఏజెన్సీలు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నాయి.

మా గోస వినండి

(మొదటిపేజీ తరువాయి)

ముట్టడించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందించి ముఖ్యమంత్రికి లేఖ పంపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలో కేపీఎం జూనియర్ కళాశాల నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అక్కడ ఎవరూ లేకపోవడంతో గోడకు వినతిపత్రం అంటించారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే గొంగిడి సునీత నివాసంలో జీపీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చేందుకు ర్యాలీగా బయలుదేరిన కార్మికులను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి, ధనియాకుల శ్రీనివాసు, జేఏసీ జిల్లా నాయకులు తన్నీరు వెంకన్నతోపాటు 100 మంది కార్మికులను అరెస్టు చేసి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. తోపులాటలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు స్వల్పంగా గాయపడ్డారు. నూతనకల్ మండలంలో జీపీ కార్మికులు భిక్షాటన చేశారు. కోదాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఇంటి ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో గ్రామపంచాయతీ కార్మికుల దీక్ష శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు. వైరాలో ఎమ్మెల్యే రాములు నాయక్ క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. వర్షాన్ని సైతాన్ని లెక్కచేయకుండా కార్మికులు అక్కడే బైఠాయించి నినాదాలు చేశారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు జీపీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఇల్లందులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి.. ఎమ్మెల్యే హరిప్రియకు వినతి ఇచ్చారు.

కార్మికులు ర్యాలీగా వెళ్లి ఆదిలాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు జోగు రామన్న, రాథోడ్ బాపూరావును కలిసి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్నారని చెప్పారు. కార్మికుల కష్టం ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టిలో ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి తీపి కబురు అందుతుందని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. అదేవిదంగా కాగజ్‌నగర్‌లో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప క్యాంపు కార్యాలయాన్ని, ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే రేఖానాయక్ ఇంటిని కార్మికులు ముట్టడించారు.

నిజామాబాద్‌లో ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వెళ్లకుండా పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సీఐటీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్‌తోపాటు పలువురిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఎడపల్లిలో సమ్మెలో కూర్చున్న కార్మికులను, కారోబార్లు, నాయకులు జంగం గంగాధర్‌ను అరెస్టు చేశారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట కార్మికులు, నాయకులు ధర్నా చేపట్టారు.

జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇంటిని ముట్టడించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపల్ పరిధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు.

పోలీసు పహారాలో పారిశుధ్య పనులు

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండల కేంద్రంలో పోలీసు పహారాలో ఇతర కార్మికులతో పారిశుధ్య పనులు చేయించారు. కార్మికులను, సీఐటీయూ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ సతీష్, రాజారెడ్డి ఆధ్వర్యంలో కార్మికులను అరెస్టు చేసి ప్రయివేట్ కూలీలతో గ్రామంలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏటిఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రయివేటు, ఉపాధి కార్మికులతో అధికార యంత్రాంగం సహకారంతో పారిశుధ్య పనులు చేయించినట్టు తెలిపారు.




2026 కామన్‌వెల్త్ క్రీడలు త్రిశంకు స్వర్గంలో పడ్డాయి!. లాస్ ఏంజిల్ ఒలింపిక్స్ ముంగిట జరగాల్సిన మెగా స్పోర్ట్స్ ఈవెంట్‌ను బిడ్డింగ్ రేసులో ఫేవరేట్‌గా నిలిచి దక్కించుకున్న విక్టోరియా (ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం).. నిర్వహణ ఖర్చు భరించలేమని ఆతిథ్య హక్కులను వదులుకుంది. గత ఏడాది రూ.1200 కోట్లతో అంచనాలు వేయగా.. ఇప్పుడు అది రూ.5000 కోట్ల వరకు చేరుకుంది. ఈ స్థాయిలో ఓ స్పోర్ట్స్ ఈవెంట్‌కు ఖర్చు పెట్టలేమని విక్టోరియా స్టేట్ ప్రీమియర్ డానియల్ ఆండ్రూస్ మంగళవారం ప్రకటించారు.

కామన్‌వెల్త్ ఖర్చు భరించలేం!

- 2026 కామన్‌వెల్త్ క్రీడల ఆతిథ్యం వదులుకున్న విక్టోరియా
- విక్టోరియా స్టేట్ ప్రీమియర్ డానియల్ ఆండ్రూస్ ప్రకటన
- సందిగ్ధంలో ప్రతిష్టాత్మక క్రీడా ఈవెంట్ నిర్వహణ

నవతెలంగాణ-మెల్‌బోర్న్



కామన్‌వెల్త్ క్రీడలకు గట్టి ఎదురుదెబ్బ. ఆర్థిక మందగమనం, అధిక నిర్వహణ ఖర్చుతో ఆస్ట్రేలియా (విక్టోరియా స్టేట్) 2026 కామన్‌వెల్త్ క్రీడల ఆతిథ్య బాధ్యతల నుంచి తప్పుకుంది. ఈ మేరకు విక్టోరియా స్టేట్ ప్రీమియర్ డానియల్ ఆండ్రూస్ మంగళవారం కీలక ప్రకటన చేశారు. 2022 కామన్‌వెల్త్ క్రీడలను బర్మింగ్‌హామ్ (ఇంగ్లాండ్) సైతం ఆలస్యంగా తీసుకుంది. మల్టీ స్పోర్ట్స్ ఈవెంట్ నిర్వహణ ప్రభుత్వాలకు భారంగా మారటం, ఓ నెల రోజుల ఈవెంట్ కోసం భారీ బడ్జెట్‌ను కేటాయించాల్సి రావటం ఇబ్బందిగా మారుతోంది. దీంతో 2026 కామన్‌వెల్త్ క్రీడల ఆతిథ్యం ఇవ్వలేమని విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. విక్టోరియా నిర్ణయంతో 2026 కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ సందిగ్ధంలో పడింది. రెండేండ్ల కాల పరిమితితో మల్టీ స్పోర్ట్స్ ఈవెంట్ నిర్వహణ కార్యరూపం దాల్చటం కష్ట సాధ్యం. కామన్‌వెల్త్ క్రీడల ఫెడరేషన్ విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేసింది.

మా వల్ల కాదు! : కామన్‌వెల్త్ క్రీడల ఆతిథ్యం నుంచి తప్పుకుంటున్నట్టు విక్టోరియా స్టేట్ ప్రీమియర్ (భారత్‌లో ఓ రాష్ట్ర సీఎం తరహా పదవి) డానియల్ ఆండ్రూస్ మంగళవారం ప్రకటించారు. నిర్వహణ భారం, ఖర్చు అంచనాలు భారీగా పెరగటమే ప్రధాన కారణమని డానియల్ వెల్లడించారు. 'ఈ పదవిలో ఉండగా నేను ఎన్నో క్లిష్టమైన నిర్ణయాలు తీసుకున్నాను. నిజాయితీగా చెబుతున్నాను..ఇది అందులో ఒకటి ఏమాత్రం కాదు. 7 బిలియన్ ఆసీస్ డాలర్లతో మల్టీస్పోర్ట్స్ ఈవెంట్ నిర్వహించటమా? మా వల్ల కాదు. మేం చేయలేము. కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ కోసం పాఠశాలలు, ఆసుపత్రుల నిధుల నుంచి కోత విధించలేను. నిరుడు రూపొందించిన అంచనాలతో పోల్చితే ప్రస్తుత బడ్జెట్ మూడింతల కంటే ఎక్కువ. 2026లో కామన్‌వెల్త్ క్రీడలు విక్టోరియాలో ఉండవు. మా నిర్ణయాన్ని కామెన్‌వెల్త్ క్రీడల అథారిటీస్‌కు వెల్లడించాం. క్రీడల ఆతిథ్య హక్కుల ఒప్పందాన్ని రద్దు చేయమని కోరాం. నిర్వహణ ఖర్చు కుదించేందుకు అందుబాటులో ఉన్న అన్ని అంశాలు, మార్గాలు పరిశీలించాం. ఏదీ కూడా ఖర్చును తగ్గించలేకపోతుంది. ఆతిథ్య హక్కుల నుంచి తప్పుకోవటమే సరైన మార్గంగా కనిపించింది' అని డానియల్ ఆండ్రూస్ తెలిపారు.

> తొలుత రూ.1200 కోట్లతో క్రీడల నిర్వమణకు అంచనాలు రూపొందించాం. ఇప్పుడు ఆ బడ్జెట్ రూ. 5 వేల కోట్లకు చేరింది. క్రీడల నిర్వహణకు ఈ స్థాయి బడ్జెట్‌ను వెచ్చించలేం. అందుకోసం స్కూల్స్, హాస్పిటల్స్ నిధులపై కోత పెట్టలేం. తొలుత ప్రతిపాదించిన రూ.1200 కోట్ల బడ్జెట్‌ను విక్టోరియా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేటాయిస్తున్నాం'
>
> 
>
> - డానియల్ ఆండ్రూస్, విక్టోరియా స్టేట్ ఆఫ్ ప్రీమియర్

ఐదు వేదికలే కారణమా? : 2026 కామన్‌వెల్త్ గేమ్స్‌లో 20 క్రీడల్లో, 26 క్రీడాంశాల్లో పోటీలు ఉండేలా షెడ్యూల్ చేశారు. విక్టోరియా రాష్ట్రంలోని ఐదు ప్రాంతీయ వేదికల్లో మెగా ఈవెంట్‌కు ప్రణాళిక రచించారు. జీలాంగ్, బల్లారాట్, బెండిగో, జిప్స్‌లాండ్, షెపర్టాన్‌లను గేమ్స్ వేదికలుగా ఎంచుకున్నారు. ఈ ఐదు వేదికల్లో సంబంధిత పోటీల స్టేడియాలు సహా ప్రత్యేకంగా అథ్లెట్స్ విలేజ్‌ను నిర్మించేందుకు బడ్జెట్ అంచనాలు వేశారు. ఈ ఐదు వేదికల్లో కాకుండా.. విక్టోరియా రాజధాని మెల్‌బోర్న్ వేదికగా కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణపై ఆలోచన చేసినా.. అది కూడా వ్యయ భారంగానే మారుతుందని భావించారు. 14 నెలల క్రితమే కామన్‌వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కులను సొంతం చేసుకున్న విక్టోరియా.. ఇంతలోనే ఆతిథ్యం నుంచి తప్పుకోవటం ఈ క్రీడల ప్రాధాన్యత పడిపోతుందనే వాదనకు బలం చేకూర్చుతుంది.

సీజీఎఫ్ అసంతృప్తి : కామన్‌వెల్త్ క్రీడల ఆతిథ్యం నుంచి తప్పుకునే నిర్ణయాన్ని ఆస్ట్రేలియా కామవెల్త్ సమాఖ్యకు సైతం విక్టోరియా ప్రతినిధులు మంగళవారం ఉదయమే తెలియజేశారు. కామన్‌వెల్త్ గేమ్స్ ఫెడరేషన్‌కు సైతం ఈ రోజే నిర్ణయాన్ని వెల్లడించారు. ఆతిథ్య హక్కుల రద్దుతో విక్టోరియా నుంచి జరిమానా భారీగా వసూలు చేస్తారు. అన్నింటికి సిద్ధపడే విక్టోరియా ఈ నిర్ణయం తీసుకుంది. 'విక్టోరియా నిర్ణయం ఎంతో నిరుత్సాహానికి గురి చేసింది. నిర్వహణ కమిటీ ఫెడరేషన్ సలహాలకు విరుద్ధంగా కొత్త క్రీడలను చేర్చటం, వేదికలను ఎక్కువగా పెట్టడం చేసింది. 2026 కామెన్‌వెల్త్ క్రీడల నిర్వహణపై ఓ సొల్యూషన్ కనుగొనేందుకు ప్రయత్నిస్తాం' అని కామన్‌వెల్త్ గేమ్స్ ఫెడరేషన్ ఓ ప్రకటనలో తెలిపింది.

కామన్‌వెల్త్ గేమ్స్ ఆస్ట్రేలియా, విక్టోరియా రాష్ట్ర ప్రతిపక్షాలు ఈ నిర్ణయంపై విమర్శలు గుప్పించాయి. విక్టోరియా రాష్ట్రం ప్రతిష్ట మసకబారుతుందని, స్పోర్ట్స్ వరల్డ్‌లో విక్టోరియాకు ఇది అతి పెద్ద అవమానమని విమర్శించారు.

ఉత్సాహంగా రెగట్టా పోటీలు



హైదరాబాద్ : 14వ మాన్‌సూన్ రెగట్టా పోటీలు హుస్సేన్‌సాగర్‌లో మంగళవారం ఘనంగా ఆరంభమయ్యాయి. తొలి రోజు పోటీల్లో సెయిలర్లు సాగర అలలపై ఉత్సాహంగా పోటీపడ్డారు. అండర్-19 ఇంటర్నేషనల్ క్లాస్ పోటీల్లో నాన్సీస రాయ్, అనిరాజ్ జోడీ ఐదు పాయింట్లు, ధరణి, మల్లేశ్ జోడీ ఆరు పాయింట్లు, వైద్యాన్షి మిశ్రా, మనీశ్ శర్మ జోడీ 10 పాయింట్లు సాధించారు. అండర్-15 ఆప్టిమిస్ట్ క్లాస్ (బాయ్స్) విభాగంలో ఏకలవ్య (4), శరణ్య యాదవ్ (6), రూబెన్ విజయ్ (15) పాయింట్లు సాధించారు. అండర్-15 ఆప్టిమిస్ట్ క్లాస్ (గర్ల్స్) విభాగంలో దీక్షిత (తెలంగాణ) 15, షాగున్ ఝా (మధ్యప్రదేశ్) 16, శ్రేయ కృష్ణ (తమిళనాడు) 31 పాయింట్లు సాధించారు. ఐదురోజుల పాటు జరగనున్న 14వ మాన్‌సూన్ రెగట్టా పోటీలు శనివారం ముగియనున్నాయి.

బజరంగ్, వినేశ్‌లకు మినహాయింపు

- ఆసియా క్రీడల ట్రయల్స్‌పై డబ్ల్యూఎఫ్ఐ



న్యూఢిల్లీ : భారత స్టార్ రెజ్లర్లు బజరంగ్ పూనియా, వినేశ్ ఫోగట్‌లను ఆసియా క్రీడల నేషనల్ ట్రయల్స్ నుంచి మినహాయించారు. హాంగ్జౌ క్రీడలకు పూనియా, వినేశ్ నేరుగా ఎంపికయ్యారని భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అడ్‌హాక్ కమిటీ తెలిపింది. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఈ వారాంతంలో రెజ్లింగ్ సెలక్షన్స్ నిర్వహించనున్నారు. ఫ్రీ స్టయిల్, గ్రీకో రోమన్ విభాగాల్లో ఆరు వెయిట్ కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తారు. బిజెపి ఎంపీ, రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల కేసులో చట్టపర చర్యలు తీసుకోవాలని కోరుతూ వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్, సంగీత ఫోగట్ సహా ఆరుగురు ప్రధాన రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. తొలుత ఆరుగురు రెజ్లర్లకు రెండు దశల్లో ట్రయల్స్ నిర్వహించాలని ప్రతిపాదించగా.. విమర్శలు వచ్చాయి. దీంతో తాజాగా వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియాలకు మాత్రమే మినహాయింపు ఇస్తూ అడ్‌హాక్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షి మాలిక్‌కు మినహాయింపు దక్కలేదు. బజరంగ్ పూనియా, వినేశ్ ఫోగట్ పోటీపడే విభాగాల్లోనూ ట్రయల్స్ నిర్వహించి విజేతలను స్టాండ్‌బై రెజ్లర్లుగా ఉంచుతామని అడ్‌హాక్ కమిటీ తెలిపింది.



అమెరికాలో మెస్సీ మేనియా : మేజర్ లీగ్ సాకర్ (ఎంఎల్ఎస్)లో ప్రపంచ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ లియోనల్ మెస్సీ శకం మొదలైంది. ఫ్లోరిడాలో జరిగిన ఓ కార్యక్రమంలో లియోనల్ మెస్సీని ఇంటర్ మియామీ క్లబ్ అధికారికంగా అభిమానులకు పరిచయం చేసింది. 2025 వరకు ఇంటర్ మియామితో మెస్సీ బంధం కొనసాగనుంది.

'మా పిల్లాడు చాలా బాగా ఆడతాడు. అయినా, స్కూల్ టీమ్‌లో రెండుమూడేండ్లుగా ఒకే జట్టును ఆడిస్తున్నారు. ప్రతిభ ఉన్న కొత్త వారికి అవకాశం దక్కటం లేదు'... ఎంతో మంది స్కూల్ క్రికెటర్ల తల్లిదండ్రుల ఆవేదన ఇది. జిల్లా స్థాయిలో క్రికెట్ జట్ల ఎంపికలోనూ ఇదే దుస్థితి. ప్రతిభ ఉన్న గ్రామీణ క్రికెటర్లకు ప్రాధాన్యత దక్కటం లేదు. ఇటు స్కూల్ క్రికెట్, అటు గ్రామీణ క్రికెట్‌లో వ్యవస్థాగత సమస్యలకు చెక్ పెట్టేందుకు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (క్యాట్), ఐఎస్‌బిసి (ఇండియన్ స్కూల్స్ బోర్డు ఆఫ్ క్రికెట్) ముందుకొచ్చాయని క్యాట్ కార్యదర్శి సునీల్ బాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో హెచ్‌సీఏకు ప్రత్యామ్నాయం క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణే (క్యాట్) అని బీసీసీఐ సైతం భావిస్తున్న దశలో సునీల్ బాబుతో ప్రత్యేక ఇంటర్వ్యూ ...

విలేజ్ టూ వరల్డ్‌కప్!

- గ్రామీణ క్రికెటర్లకు సరికొత్త వేదిక
- ఐఎస్‌బిసి ప్రధాన లక్ష్యం ఇదే

క్యాట్ కార్యదర్శి సునీల్ బాబు


గ్రామీణ క్రికెటర్లకు శిక్షణ ఇస్తున్న క్యాట్ కార్యదర్శి సునీల్ బాబు

నవతెలంగాణ-హైదరాబాద్

గ్రామీణ క్రికెటర్లకు అద్భుత వేదిక

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రికెటర్లకు కొదవ లేదు. హెచ్‌సీఏ రాజధాని ప్రాంతానికే పరిమితం కాగా.. జిల్లాల్లో క్రికెట్‌ను ముందుకు నడిపిస్తున్నది క్యాట్. ప్రతి జిల్లాలోనూ శాశ్వత శిక్షణ శిబిరం ఏర్పాటు చేసేందుకు ముందుకు సాగుతున్నాం. ఇటీవల హనుమకొండలో ఆధునాతన ట్రైనింగ్ సెంటర్‌ను ఆరంభించాం. గ్రామీణ క్రీడాకారులు సత్తా చాటేందుకు అద్భుత వేదిక క్యాట్ అందిస్తోంది. పదేండ్లుగా గ్రామీణ క్రికెట్ అభివృద్ధి కోసం క్యాట్ కృషి చేస్తోంది. తెలంగాణలో గ్రామీణ క్రికెట్ అభివృద్ధికి క్యాట్ కృషి బీసీసీఐ దృష్టిలోనూ ఉంది.

ఐఎస్‌బిసితో గుణాత్మక మార్పు

పాఠశాల స్థాయి క్రికెట్‌ను దేశానికి పరిచయం చేసింది క్యాట్. ఇప్పుడు ఐఎస్‌బిసి బ్యానర్‌తో 2024 జనవరిలో స్కూల్స్ క్రికెట్ ప్రపంచ కప్ నిర్వహిస్తున్నాం. ప్రతిభ ఉండి స్కూల్ టీమ్‌లో చోటు దక్కని క్రికెటర్లు, జిల్లా జట్లలో చోటు సాధించలేని వర్థమాన క్రికెటర్ల కెరీర్‌లో ఇది గుణాత్మక మార్పు తీసుకురానుంది. స్కూల్ క్రికెట్‌లోనే అంతర్జాతీయ స్థాయిలో పోటీపడిన అనుభవం యువ క్రికెటర్లకు అందించబోతున్నాం. రానున్న కాలంలో స్కూల్స్ క్రికెట్ ప్రపంచకప్‌లో పోటీపడటమే.. పాఠశాల స్థాయి క్రికెటర్ల లక్ష్యంగా మారనుంది. స్కూల్స్ క్రికెట్‌కు అధికారిక బోర్డుగా ఐఎస్‌బిసి రూపుదిద్దుకోనుంది. ఇండియన్ స్కూల్స్ టాలెంట్ లీగ్‌లో పది జట్లు పోటీపడతాయి. ఐఎస్‌టీఎల్‌లో సత్తా చాటిన క్రికెటర్లు స్కూల్స్ వరల్డ్‌కప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు.

60 సెకండ్ల వీడియో విప్లవం!

దేశవ్యాప్తంగా 766 జిల్లా కేంద్రాల్లో శాశ్వత శిక్షణ శిబిరాలు ఏర్పాటు దిశగా సాగుతున్నాం. ప్రతి జిల్లా నుంచి 400 మంది క్రికెటర్లను ఎంపిక చేయనున్నాం. ప్రతిభావంతులైన క్రికెటర్లు తమ నైపుణ్యాలతో కూడిన 60 సెకండ్ల వీడియోను ఐఎస్‌బిసి వెబ్‌సైట్, యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇప్పటికే గణనీయంగా వీడియోలు వచ్చాయి. ప్రతి జిల్లాకు ఓ సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేసి 400 మంది క్రికెటర్లను ఎంపిక చేస్తున్నాం. నైపుణ్యం ఆధారంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి క్రికెటర్లను ఎంపిక చేస్తారు.

రాజమౌళి రాక గేమ్ చేంజర్!

దిగ్గజ సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ఐఎస్‌బిసి గౌరవ ఛైర్మెన్‌గా రావటం స్కూల్ క్రికెట్, రూరల్ క్రికెట్‌కు అతిపెద్ద ఊతం. స్కూల్ క్రికెట్‌లో 'విలేజ్ టూ వరల్డ్‌కప్' నినాదం ఆయనను ఆకర్షించింది. గ్రామీణ ప్రాంతాల్లోని మెరికల్లాంటి మరింత మంది ధోనీలను వెలుగులోకి తీసుకురావాలనే ఐఎస్‌బిసి సంకల్పం రాజమౌళి రాకతో ఆచరణలోకి రానుంది. రాజమౌళి రాకతో దేశవ్యాప్తంగా ఐఎస్‌బిసి, ఇండియన్ స్కూల్స్ టాలెంట్ లీగ్ (ఐఎస్‌టీఎల్)కు విశేష ఆదరణ లభించనుంది.

అదే.. పవర్‌స్టార్ గొప్పతనం


ప్రియా ప్రకాష్ వారియర్

పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వం వహించిన చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకి వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇందులో ముఖ్య పాత్ర పోషించిన ప్రియా ప్రకాష్ వారియర్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'కెరీర్ ప్రారంభంలోనే పవన్ కళ్యాణ్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం ఆశీర్వాదంగా భావిస్తున్నాను. ఆయన కాంబినేషన్‌లో సన్నివేశాలు ఉండటం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన తన నటనతో మ్యాజిక్ చేస్తారు. సెట్‌కి వస్తే ఎంతో సైలెంట్‌గా, జెంటిల్‌గా ఉంటారు. అదే ఆయన గొప్పతనం. గత చిత్రాలతో పోలిస్తే ఇందులో కొత్తగా కనిపిస్తాను. ఇందులో నా పాత్ర పేరు వీణ. హోమ్లీ గర్ల్ లాంటి క్యారెక్టర్. మాతృక 'వినోదయ సిత్తం'తో పోలిస్తే ఇందులో చాలా మార్పులు చేశారు. అలాగే కొన్ని ఆసక్తికరమైన కొత్త సన్నివేశాలనూ చేర్చారు. దర్శకుడు సముద్రఖనికి ఏం కావాలో, నటీనటుల నుంచి ఏం రాబట్టుకోవాలో స్పష్టంగా తెలుసు. నాకు పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్, నాయిక కేతిక శర్మ కాంబినేషన్ లోనూ సన్నివేశాలు ఉన్నాయి. ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. మొదటిసారి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి పెద్ద బ్యానర్‌లో సినిమా చేశాను. చాలా బాగా

ప్రేమ్ కుమార్ పెళ్ళి కష్టాలు



సంతోష్ శోభన్

హీరో సంతోష్ శోభన్ 'ప్రేమ్ కుమార్'గా నవ్వుల్లో ముంచెత్తటానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం ద్వారా నటుడు, రచయిత అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై శివ ప్రసాద్ పన్నీరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో రాశీ సింగ్, రుచిత సాధినేని హీరోయిన్లుగా నటిస్తున్నారు. కృష్ణ చైతన్య, కృష్ణ తేజ, సుదర్శన్, అశోక్ కుమార్, శ్రీ విద్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఈ చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'ప్రేమ్‌కుమార్ వ్యథ' పేరుతో రిలీజైన ఈ ట్రైలర్‌లో హీరో క్యారెక్టరైజేషన్‌ను ఆసక్తి కరంగా మలిచారు. తనకి పెళ్లి వయసు వచ్చిందని హీరో పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. కానీ ఏదో ఒక కారణంతో అతని పెళ్లిళ్లు ఆగి పోతుంటాయి. దీంతో హీరోని అందరూ ఆట పట్టిస్తుంటారు. చివరకు విసిగిపోయిన హీరో పెళ్లి చేసుకోకూడదని నిర్ణయించుకుని ఓ డిటెక్టివ్ ఏజెన్సీ పెట్టుకుంటాడు. అప్పుడు అతనికి హీరోయిన్ పరిచయం అవుతుంది. అయినప్పటికీ హీరోకి పెళ్లి అవుతుందా? లేదా అనేది తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందేంటున్నారు దర్శక, నిర్మాతలు. కథలో ట్విస్టులు మీద ట్విస్టులు ఆసక్తికరంగా ఉన్నాయి. వైవిధ్యమైన టీజర్‌తో ఆకర్షించిన మేకర్స్.. ఇప్పుడు ట్రైలర్‌ను అంతకు మించిన ఎంటర్‌టైన్‌మెంట్‌తో మిక్స్‌చేసి రిలీజ్ చేయడం విశేషం.

నవచిత్రం

అంచనాలు పెరుగుతున్నాయ్

వైజయంతీ మూవీస్ సైన్స్ ఫిక్షన్ 'ప్రాజెక్ట్ కె' నుంచి దీపికా పదుకొనె అఫీషియల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు. శాన్ డియాగో కామిక్-కాన్‌లోని ఐకానిక్ హెచ్ హాల్‌లో గ్రాండ్ లాంచ్ అవుతున్న 'ప్రాజెక్ట్ కె' లో ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనె, దిశా పటాని వంటి హేమాహేమీలు నటిస్తున్నారు.


దీపికా పదుకొనె

ఈ సినిమా నుంచి రిలీజైన దీపికా పదుకొనె ఫస్ట్ లుక్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. అంతేకాదు సినిమాపై అంచనాలనూ పెంచింది. ఈ ఫస్ట్ లుక్ సినిమా కథనంలో ఉన్న రహస్యాలను తెలుసుకోవాలనే ఆసక్తిని వ్యూవర్స్‌లో కలిగించడం విశేషం. సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి12న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

నిజాయితీకి దక్కిన విజయమిది

'బేబీ' సినిమా కల్ట్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటనకు, నిర్మాతగా ఎస్‌కేఎన్ అభిరుచికి, సాయి రాజేష్ దర్శకత్వంపై ముఖ్య అతిథులు అల్లు అరవింద్, నాగబాబు, మైత్రీ మూవీ మేకర్స్ వై రవి శంకర్ ప్రశంసలు కురిపించారు.



ఈ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, 'సొసైటీలో అన్ని రకాల వ్యక్తిత్వాలు ఉన్న వాళ్లు ఉంటారు. వాళ్ళలో కొన్ని క్యారెక్టర్స్‌ని ఈ సినిమాలో చూపించారు. ఇందులో వైష్ణవి క్యారెక్టర్ ఒక ఎగ్జాంపుల్ మాత్రమే. దర్శకుడు సాయి రాజేశ్ హానెస్ట్‌గా అటెంప్ట్ చేశాడు. ఆనంద్ తనకు తానుగా ప్రాజెక్ట్ చేసుకుంటున్నాడు. ఇవాళ తన సక్సెస్ గర్వంగా ఉంది. అలాగే విరాజ్, వైష్ణవికి మంచి పేరొచ్చింది. బేబీ మీద మీ లవ్ చూపిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, 'ఇవాళ నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ అంతా గర్వపడుతున్నారని అనుకుంటా' అని చెప్పారు. దర్శకుడు సాయి రాజేశ్ మాట్లాడుతూ, 'ఆనంద్, విరాజ్, వైష్ణవి మంచి సినిమా చేస్తున్నామని నమ్మారు. ఈ ముగ్గురు నన్ను ఓ మంచి సినిమాకు దర్శకుడిని చేశారు. ఎస్కేఎన్ నా ఫ్రెండ్ అవడం నా అదృష్టం' అని అన్నారు. 'మా సినిమా రిలీజైన గత నాలుగు రోజులుగా హౌస్‌ఫుల్స్‌తో నడుస్తోంది. బేబీ సినిమాను కల్ట్ మూవీ అంటున్నారు. ఇలాంటి పేరు రావడం సంతోషంగా ఉంది' అని నిర్మాత ఎస్కేఎన్ తెలిపారు.

అందరూ కనెక్ట్ అవుతారు

చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన చిత్రం 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో'. ఈ చిత్రాన్ని బిగ్ బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఈనెల 21న విడుదల కాబోతున్న నేపథ్యంలో చిత్రయూనిట్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్మాత యష్ రంగినేని మాట్లాడుతూ, 'ఫస్ట్ మేం ఈ సినిమాను మల్టీ స్క్రీన్లలోనే రిలీజ్ చేస్తున్నాం. కొన్ని సెలక్టెడ్ ప్లేస్‌ల్లోనే సింగిల్ స్క్రీన్లలో వేస్తున్నాం. మౌత్ టాక్ బాగుంటే.. ఆ తరువాత స్క్రీన్లు పెంచుతాం. ఈ సినిమాను మేం నిజాయితీగా తీశాం. సినిమా బాగా వచ్చింది' అని తెలిపారు.



'టెక్నాలజీ, కమ్యూనికేషన్ సిస్టం లేని టైంలో కథను చెప్పాలని అనుకున్నాం. రెట్రో ఫీలింగ్ తీసుకురావాలనే ఉద్దేశంతోనే 80ల నేపథ్యంలో కథను చెప్పాను. చిన్నా, పెద్దా అందరూ కూడా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నేను నిజ జీవితంలో చూసిన పాత్రలు, మా ఊర్లోని సంఘటనల స్ఫూర్తితో రాసుకున్న కథ' అని దర్శకుడు చెందు ముద్దు అన్నారు. హీరో చైతన్య రావ్ మాట్లాడుతూ, 'నా పాత్రను చెందు అద్భుతంగా డిజైన్ చేశారు. ఈ సినిమా అందర్నీ మెప్పిస్తుంది' అని అన్నారు. నాయిక లావణ్య మాట్లాడుతూ, 'ఇందులో పోషించిన గౌతమి పాత్ర నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. అశ్లీలత అనేది లేకుండా సినిమా తీశామనే కాంప్లిమెంట్స్ వస్తున్నాయి' అని తెలిపారు.

థ్రిల్ చేసే సర్‌ప్రైజ్‌లు


అనిల్ కన్నెగంటి

అశ్విన్ బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్ పై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న చిత్రం 'హిడింబ'. నందితా శ్వేత కథానాయికగా నటించింది. ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా ఈనెల 20న ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో దర్శకుడు అనిల్ కన్నెగంటి మీడియాతో మాట్లాడుతూ, 'ఇదొక హైబ్రిడ్ జోనర్‌లో తెరకెక్కిన సినిమా. చాలా మందికి తెలియంది, తాతలు తండ్రుల ద్వారా కేవలం వినడమే తప్పితే చరిత్రలో ఎక్కడా రాసి ఉండని కొన్ని అంశాలు సెకండ్ హాఫ్‌లో ఉంటాయి. ఇప్పుడు మైథాలజీ కంటెంట్‌కి ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతున్నారు. 'కాంతార, బింబిసార, విరూపాక్ష' ఇలాంటి సౌండింగ్ ఉంటే ఆడియన్స్‌కి వెంటనే కనెక్టింగ్ అవుతుందని అనిపించింది. ఈ సినిమాలో ఒక తెగ వుంది. ఆ తెగ హిడింబా సురుడి లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ కథకు కూడా ఆ టైటిల్ యాప్ట్ అనిపించి 'హిడింబ' అనే పేరు పెట్టాం. మైథాలజీ తర్వాత ప్రేక్షకులకు బాగా ఆసక్తి చూపించే సబ్జెక్ట్ హిస్టరీ. హిడింబలో చూపించే హిస్టరీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది. మొత్తంగా ఇది హిస్టారికల్ టచ్ ఉన్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. అంతేకాదు ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే సర్‌ప్రైజ్‌లూ ఉన్నాయి. ఈ కథకు అశ్విన్ కటౌట్ సరిగ్గా సరిపోయింది. ఈ సినిమా కోసం ఆయన బాగా మేకోవర్ అయ్యారు. నేపథ్య సంగీతం మిమ్మల్ని మైస్మరైజ్ చేస్తుంది. టెక్నికల్‌గా ఈసినిమా చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుంది. నిర్మాతల వైపు నుంచి కూడా నాకు పూర్తి స్వేచ్ఛ దొరకడంతో అనుకున్న విధంగా తీశాను' అని అన్నారు.

డిఫరెంట్ కాన్సెప్ట్


అర్జున్ దాస్, దుసరా విజయన్

డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్స్ ఎస్ పిక్చర్స్ పతాకంపై రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'బ్లడ్ అండ్ చాక్లెట్'. వసంతబాలన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అర్జున్ దాస్ హీరోగా, దుసరా విజయన్ హీరోయిన్‌గా నటించింది. తెలుగులో ఈ చిత్రాన్ని ఎస్.ఆర్‌డి.ఎస్ సంస్థ విడుదల చేయనుంది. ఈ సినిమా ట్రైలర్‌ను సోమవారం మేకర్స్ రిలీజ్ చేశారు. డైరెక్టర్ వసంత బాలన్ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో 'బ్లడ్ అండ్ చాక్లెట్' అంటే ప్రేమ, అభిమానం. మంచి ఎమోషన్స్ కూడా ఉంటాయి. అర్జున్ దాస్ రోల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. యాంగ్రీ యంగ్ మేన్‌గా అన్నీ ఎలిమెంట్స్‌ను ఆయన అద్భుతంగా పండించారు. ఈ మూవీలో జీవీ ప్రకాష్‌కుమార్ నాలుగు పాటలకు సంగీతాన్ని అందించారు' అని అన్నారు.

'ఈ సినిమాను మా ఎస్.ఆర్.డి.ఎస్ బ్యానర్‌లో రిలీజ్ చేయడాన్ని చాలా సంతోషంగా ఫీల్ అవుతున్నాం' అని నిర్మాత దేవసాని శ్రీనివాసరెడ్డి చెప్పారు. హీరో అర్జున్ దాస్ మాట్లాడుతూ, 'నేషనల్ అవార్డ్ గెలుచుకున్న వసంత బాలన్‌తో కలిసి పని చేయటం మెమొరబుల్ ఎక్స్‌పీరియెన్స్' అని తెలిపారు. 'మంచి కాన్సెప్ట్‌తో రూపొందిన సినిమా' అని దుస్సారా విజయన్ చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో మాగుంట రాఘవకు బెయిల్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ఢిల్లీ మద్యంకుంభకోణంలో నిందితుడిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాలపై మాగుంట రాఘవకు నాలుగు వారాల పాటు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈసారి రాఘవకు బెయిల్ ఇవ్వడాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వ్యతిరేకించలేదు. గతంలో ఢిల్లీ హైకోర్టు రాఘవకు బెయిల్ ఇవ్వగా, దాన్ని వ్యతిరేకిస్తూ ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. విచారణకు ఎప్పుడు పిలిచినా ఈడీ ముందు హాజరుకావాలని రాఘవను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఢిల్లీ, లేదా చెన్నై కార్యాలయాల్లో విచారణకు హాజరుకావచ్చని తెలిపింది. చెన్నై వదిలి వెళ్లవద్దని ఢిల్లీ హైకోర్టు షరతు విధించింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఫిబ్రవరి 10న రాఘవను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సౌత్ గ్రూప్‌లో కీలక పాత్రధారిగా రాఘవను ఈడీ పేర్కొంది. ఢిల్లీలో పలు జోన్లకు రాఘవ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఈడీ ఆరోపించింది.

కొడుకు చదువు కోసం... ప్రాణా త్యాగం చేసిన తల్లి..వీడియో వైరల్

చెన్నై : తాను చనిపోయినా తన కొడుకు చదువు సాగితే చాలని తన ప్రాణాన్నే త్యాగం చేసింది ఓ తల్లి. కాలేజీ ఫీజు కట్టేందుకు డబ్బుల్లేక, ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం కోసం ఆత్మహత్యకు పాల్పడింది. వేగంగా దూసుకొస్తున్న బస్సుకు సడెన్ గా ఎదురెల్లింది. బస్సు బలంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ఆమె ప్రాణాలు విడిచింది. తమిళనాడులోని సేలంలో జరిగిన ఈ విషాద ఘటన అక్కడున్న సీసీ టీవీ కెమెరాలలో రికార్డయింది. సేలం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాపాతి (45) పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. భర్త నుంచి విడిపోయి పిల్లలను ఒంటరిగా పెంచుకుంటోంది. పారిశుధ్య కార్మికురాలిగా తనకు వచ్చే వేతనం ఖర్చులకే సరిపోకపోవడంతో కొడుకు కాలేజీ ఫీజు కట్టడం పాపాతికి భారంగా మారింది. ఆర్థిక కష్టాలతో సతమతమవుతున్న పాపాతి కొడుకు కాలేజీ ఫీజు కట్టడానికి అప్పు కోసం ప్రయత్నించి విఫలమైంది. ఈ క్రమంలోనే బస్సు కింద పడి చనిపోతే ప్రభుత్వం రూ.45 వేల నష్ట పరిహారం ఇస్తుందని ఎవరో పాపాతిని తప్పుదోవ పట్టించినట్లు తెలుస్తోంది. దీంతో కొడుకు ప్రయోజకుడిగా ఎదగాలని, అందుకు తను చనిపోవాలని తీవ్ర నిర్ణయం తీసుకుంది. రోడ్డు దాటుతున్నట్లు నటిస్తూ వేగంగా వస్తున్న బస్సుకు ఎదురువెళ్లింది. బస్సు ఢీ కొనడంతో రోడ్డు మీద ఎగిరిపడింది. తీవ్రగాయాల కారణంగా పాపాతి అక్కడికక్కడే చనిపోయింది. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. బస్సు కింద పడడానికి పాపాతి రెండుసార్లు ప్రయత్నించింది. మొదటిసారి బస్సు కింద పడేందుకు ప్రయత్నించగా ఓ ద్విచక్ర వాహనం ఆమెను ఢీ కొట్టింది. తర్వాత కాసేపటికి మళ్లీ బస్సుకు ఎదురువెళ్లింది. ఇదంతా అక్కడున్న సీసీ కెమెరాల్లో రికార్డు అయింది.

తొలిపోస్టింగ్ లోనే లంచం తీసుకుంటూ.. దొరికిపోయిన మహిళా అధికారి

రాయ్‌పూర్ : జార్ఖండ్ లో లంచం తీసుకుంటున్న ఓ మహిళా అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఎనిమిది నెలల క్రితం మిథాలి శర్మ కోడర్మ జిల్లాలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. అదే ఆమెకు తొలి పోస్టింగ్. కానీ, డబ్బులపై కక్కుర్తితో ఆమె అవినీతి నిరోధక శాఖ అధికారులకు జులై 7న అడ్డంగా దొరికిపోయారు. లంచం తీసుకుంటుండగా వారు ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల వివరణ ప్రకారం, మిథాలీ శర్మ తొలుత కోడర్మా జిల్లాలోని వ్యాపార్ సహెయ్యాగ్ సమితిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆ సందర్భంగా అక్కడి లావాదేవీలు పరిశీలించగా లెక్కల్లో రూ.20 వేల మేరకు తేడా కనిపించింది. దీంతో, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేశారు. అయితే, మిథాలీ డిమాండ్‌పై ఆ సంస్థ సిబ్బంది ఒకరు అవినీతి నిరోధక శాఖ డీజీకి ఫిర్యాదు చేశారు. దీంతో, కేసు నమోదు చేసుకున్న అధికారులు పక్కా ప్లాన్‌తో ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

అమెరికా ఆంక్షలపై క్యూబా జనాగ్రహం ఖండించిన సామాజిక కార్యకర్తలు

హవానా : దశాబ్దాల తరబడి క్యూబాపై విధిస్తున్న అమెరికా ఆంక్షలను జనాగ్రహం వ్యక్తమవుతోంది. మరోవైపు అంతర్జాతీయ సామాజిక కార్యకర్తలు ఖండించారు. 20కి పైగా లాటిన్ అమెరికా, కరేబియన్, యూరోపియన్ దేశాలకు చెందిన 150 మందికి పైగా సామాజిక కార్యకర్తలు క్యూబాపై అమెరికా విధిస్తున్న ఆంక్షలను తీవ్రంగా ఖండించారు. వారంతా.. క్యూబాలో రోడ్లపై పోస్టర్లు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొలీవియన్ శాసనసభ సభ్యుడు అమండా ఇరియార్టే ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ ప్రకటనలో 'అమెరికా ఆంక్షల వల్ల ఔషధాలు, శాస్త్ర, సాంకేతిక విషయాల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో క్యూబాపై తీవ్ర ప్రభావం పడుతుంది. అమెరికా విధిస్తున్న క్రిమినల్ విధానాలకు ముగింపు పలకాలి' అని ఆ ప్రకటన పేర్కొంది. ఈ నేపథ్యంలో స్పానిష్‌కు చెందిన సామాజిక కార్యకర్త పోల్ ఇగ్లేసియాస్ మాట్లాడుతూ.. 'అమెరికా ఆంక్షలకు వ్యతిరేకంగా శాంతి, న్యాయం కోసం ప్రపంచంలో ఓ చిన్న ద్వీపం పోరాడుతుందని క్యూబాను సంకేతంగా చూపొచ్చు' అని ఆయన అన్నారు.

కాగా, అధికారిక ప్రకటన ప్రకటరం జూలై 26వ తేదీన జరిగే మోన్‌కాడా గారిసన్‌పై దాడి (క్యూబా విప్లవానికి నాందిగా పరిగణించబడుతుంది) జరిగిన 70వ వార్షికోత్సవ వేడుకులకు ఈ సామాజిక కార్యకర్తలు హాజరుకానున్నారు.

వెనిజులాలో ప్రపంచ కవితోత్సవం

కారకాస్ : ప్రపంచ కవితోత్సవం యొక్క 17వ ఎడిషన్‌ని వెనిజులా ప్రభుత్వం సోమవారం ప్రారంభించింది. ఈ కవితోత్సవంలో ప్రపంచవ్యాప్తంగా 40 దేశాల నుంచి 70 మంది రచయితలు, 200 మంది స్థానిక కవులు పాల్గొన్నారు. వెనిజులా రాజధాని కారకాస్‌లో జులై 17 నుంచి 23వ తేదీ వరకు కొనసాగే ఈ కవితోత్సవాన్ని వెనిజులా సాంస్కృతిక శాఖామంత్రి ఎర్నెస్టో విల్లెగాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ... 'వెనిజులా రాజకీయ నాయకుడు, గాయకుడు, కవి ఫ్రెడ్డీ ఆనెజ్‌తో కలిసి ఈ కవితోత్సవంలో భాగస్వామ్యమవ్వడం ఎంతో ఆనందంగా వుందని' ఆయన అన్నారు. ఈ కవితోత్సవానికి హాజరైనవారు ముగింపు రోజున ఈ కార్యక్రమానికి సంబంధించి క్లుప్తంగా ఆరు లైన్లలో వివరించాలని అధికారులు సూచించారు. ఇక ఈ సందర్భంగా గ్రూపు చర్చల్లో పాల్గొన్న అంశాలపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కవి అనా మారియా ఒవిడో తెలిపారు. ఈ నేపథ్యంలో వెనిజులా దేశవ్యాప్తంగా ఉన్న 23 రాష్ట్రాల్లోని 12 రాష్ట్రాల్లో కవితా పఠనాలు, సాహిత్య వర్క్‌షాప్‌లు జరుగుతున్నాయి. వెనిజులా రచయిత పెడ్రో రూయిజ్ రాసిన 'కాన్ ఎల్ రియో ఎ లా ఎస్పాల్డా' పుస్తక ప్రదర్శనతో ఈ కవితోత్సవం ముగుస్తుంది.

యువ ఆవిష్కర్తలకు సామ్‌సంగ్ నగదు బహుమతి

గూర్‌గావ్ : తాము నిర్వహించిన 'సాల్వ్ ఫర్ టుమారో' నూతన ఆవిష్కర్తల పోటీలో టాప్ 10 బృందాలకు నగదు బహుమతిని అందించినట్లు సామ్‌సంగ్ ఇండియా తెలిపింది. ఈ యువత బృందాల్లో సముద్ర నీటిని తాగు నీరుగా మార్చడం, పంటలలో తెగుళ్ల, కీటకాలను గుర్తించడం, బీచ్‌లను శుభ్రం చేయడం, మరింత సుస్థిరమైన లెదర్ ట్యానింగ్ ప్రక్రియను అభివద్ధి చేయడం నుండి వినికిడి లోపం కలిగిన వారికి మరింత సదుపాయం కల్పించడం వంటి నిజ జీవితంలోని సమస్యలను పరిష్కరించిన యువ ఆవిష్కర్తలు ఉన్నారని పేర్కొంది. ప్రతీ బృందానికి రూ.20వేలు, సామ్‌సంగ్ గెలాక్సీ బుక్ 3 ప్రో 360 ల్యాప్‌టాప్, గెలాక్సీ బడ్స్2 ప్రోతో సర్టిఫికెట్ అందించడం జరిగిందని పేర్కొంది.

విజిలెన్స్ పత్రాలను అపహరించారు

కేజ్రీ ప్రభుత్వంపై కేంద్రం ఆరోపణ , ఆర్డినెన్సును సమర్థిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్

న్యూఢిల్లీ : రాజధాని ఢిల్లీలో సేవలపై లెఫ్టినెంట్ గవర్నర్‌కు విశేషాధికారాలు కట్టబెట్టేందుకు ఉద్దేశించిన ఆర్డినెన్సును కేంద్ర ప్రభుత్వం గట్టిగా సమర్థించుకుంది. జీ-20 దేశాల సమూహానికి భారత్ అధ్యక్షత వహిస్తున్నందున రాజధానిలో పెద్ద ఎత్తున అనేక అంతర్జాతీయ కార్యక్రమాలు జరుగుతాయని, ఆ సందర్భంగా పరిపాలన స్తంభించకుండా చూడడానికి ఈ ఆర్డినెన్స్ అవసరమని తెలిపింది. అంతేకాదు... కేజ్రీవాల్ ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు చేసింది. విజిలెన్స్ శాఖ అధికారి కార్యాలయంలోని కీలకమైన పత్రాలను అపహరించారని తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో కేంద్ర హోం శాఖ అఫిడవిట్ దాఖలు చేసింది.



'ప్రస్తుతం రాజధానిలో అధికార యంత్రాంగం గందరగోళంలో ఉంది. అక్కడ పరిపాలన స్తంభించింది. ప్రజల స్థానిక అవసరాలను, దేశీయ అవసరాలను సమతూకం చేయాల్సి ఉంటుంది. ఆ పరిస్థితులలో దేశ ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్ష రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ప్రతిబింబించింది' అని కేంద్రం తన అఫిడవిట్‌లో తెలియజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం తీవ్ర ఆరోపణలు చేసింది. 'విజిలెన్స్ శాఖలో పని చేసే అధికారులను రాష్ట్ర ప్రభుత్వం వేధిస్తోంది. ఆ శాఖకు చెందిన ప్రత్యేక కార్యదర్శి కార్యాలయంలో చొరబడి కొన్ని ఫైళ్లను చట్టవిరుద్ధంగా తీసుకుపోయారు. ఢిల్లీ ప్రభుత్వంలోని కొందరు ముఖ్యులైన సీనియర్ మంత్రుల ప్రమేయం ఉన్న ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన ఫైల్‌ను తీసుకున్నారు. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కోసం నూతనంగా నిర్మిస్తున్న భవనానికి సంబంధించిన ఖర్చుల ఫైల్‌ను కూడా ఎత్తికెళ్లారు. ఒక రాజకీయ పార్టీ కోసం ఢిల్లీ ప్రభుత్వం పెట్టిన ప్రకటనల ఖర్చుకు సంబంధించిన పత్రాలను కూడా అపహరించారు. ఫీడ్‌బ్యాక్ యూనిట్ పేరిట ఏర్పాటు చేసిన ఓ యూనిట్ పనితీరుకు సంబంధించిన ఫైలు కూడా కన్పించడం లేదు' అని ఆరోపించింది.

కాగా ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ ఢిల్లీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాల్సిన అవసరం ఉన్నదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఢిల్లీ ప్రభుత్వ అధీనంలో ఉన్న సేవలపై పెత్తనం చెలాయించేందుకు కేంద్రం ఈ ఆర్డినెన్సును తీసుకొచ్చిందని అంటూ దీనిని అనుమతించాలా అని ప్రశ్నించింది.

ఇ-కేవైసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ బోర్డు సమావేశంలో మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



లబ్దిదారుల ఇ-కెవైసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను రూపొందించి, స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్దిదారులకు అందజేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కరోనా సమయంలో రికార్డు స్థాయిలో 856 బ్లాక్ ఫంగస్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించిన కోఠిలోని ఈఎన్టీ ఆస్పత్రికి రూ.కోటి 30 లక్షల అదనపు ప్రోత్సాహాన్ని ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈఎన్టీ ఆస్పత్రిలో చేస్తున్న కాక్లియర్ సర్జరీలను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో కూడా అందుబాటులో తెచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. నిమ్స్ స్పెషలిస్టు డాక్టర్ల ద్వారా ఆరోగ్యశ్రీ కేసులకు సంబంధించి మెడికల్ ఆడిట్ చేయనున్నట్టు వెల్లడించారు. మరింత మెరుగ్గా డయాలిసిస్ సేవలు అందించేందుకు ఆన్‌లైన్ పర్యవేక్షణ చేసే విధంగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, వినియోగించడానికి బోర్డు అనుమతిచ్చినట్టు తెలిపారు. దీంతో పాటు ఆరోగ్యశ్రీ రోగులకు ఫేస్ రెకగ్నిషన్ సాఫ్ట్‌వెర్ వినియోగానికి అనుమతిచ్చినట్టు చెప్పారు.

బయోమెట్రిక్ విధానం వల్ల కొంత ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో మరింత పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించేందుకు ఈ విధానాన్ని తేవాలని నిర్ణయించినట్టు వివరించారు

రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

ఏఐసీసీకి బీఆర్ఎస్ నేత దాసోజుశ్రవణ్ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలకు బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ రాశారు. రేవంత్ కులాలను తక్కువ చేసి మాట్లాడుతున్నారని, ఇలాంటి బాధ్యతారహితమైన రాజకీయ నాయకుడిని సంఘం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. మూడెకరాల భూమి ఉన్న పేద రైతులకు మూడు గంటల కంటే ఎక్కువ కరెంట్ ఇచ్చే అవసరం లేదని చెప్పడం రైతులను అవమానించడమేనని పేర్కొన్నారు.

హెచ్1బీ వీసాదారులకు గుడ్‌న్యూస్ ఉద్యోగం చేసుకోవచ్చన్న కెనడా..

టోరంటో: హెచ్1బీ వీసాపై అమెరికాలో ఉద్యోగం చేస్తున్నవారికి కెనడా శుభవార్త చెప్పింది. హెచ్1బీ వీసాదారులు తమ దేశంలో ఉద్యోగం చేసుకోవచ్చని ప్రకటించింది. నిపుణులైన ఉద్యోగులను ఆకర్షించేందుకు కెనడా ఈ పథకాన్ని ప్రారంభించింది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పనిచేస్తున్నవారిలో 75 శాతం మంది భారతీయులే. ఈ నేపథ్యంలో కెనడా ప్రకటన భారతీయులకు ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. ఈ కొత్త పథకం ద్వారా కెనడా 10 వేల దరఖాస్తులను స్వీకరిస్తుంది. హెచ్1బీ వీసాదారులు మూడేండ్లపాటు తమ దేశంలో పనిచేసేందుకు అనుమతించనుంది. అలాగే వారి కుటుంబ సభ్యులు కూడా కెనడాలో నివసించేందుకు, విద్యనభ్యసించేందుకు, ఉద్యోగం చేసుకునేందుకు అవకాశం కల్పించనుంది. హెచ్1బీ అనేది నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా. అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు ఈ వీసా వీలు కల్పిస్తుంది. హెచ్1బీ వీసాదారుల్లో భారత్, చైనాకు చెందిన వారే అత్యధికం.

చెల్లిని తుపాకీతో కాల్చి చంపిన మూడేండ్ల చిన్నారి..!

న్యూయార్క్. అమెరికాలో తుపాకీ సంస్కతికి మరో చిన్నారి బలైంది. గన్ అంటే ఏంటో తెలియని ఓ మూడేండ్ల చిన్నారి దాంతో ఆటలాడుతూ పొరపాటున ట్రిగ్గర్ నొక్కింది. ప్రమాదవశాత్తూ జరిగిన ఈ ఘటనలో ఏడాదిన్నర చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శాన్ డియాగో కౌంటీ ఫాల్ బ్రూక్ లో మూడేండ్ల చిన్నారి తన ఏడాదిన్నర చెల్లితో కలిసి ఆడుకుంటోంది. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న గన్ తీసుకుని ట్రిగ్గర్ నొక్కింది. దీంతో ఎదురుగా కూర్చున్న పాప తలలోకి బుల్లెట్ దూసుకుపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు రక్తపు మడుగుల్లో పడి ఉన్న చిన్నారిని స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే, ఆ చిన్నారి అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.


పొలండ్‌లో కూలిన విమానం.. ఐదుగురు మతి

పొలండ్: పొలండ్ రాజధాని వార్సాకు సమీపంలో ఓ చిన్న విమానం కుప్పకూలింది. దీంతో పైలట్ సహా ఐదుగురు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. వార్సా నుంచి 47 కిలోమీటర్ల దూరంలోని ఎయిర్‌ఫీల్డ్ వద్ద విమానాలు నిలిపి ఉంచే హ్యాంగర్‌పై సెస్నా 208 అనే చిన్న విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో హాంగర్‌లో ఉన్న నలుగురు మతి చెందగా, ఎనిమిది మంది గాయపడ్డారని ఆ దేశ ఆరోగ్య శాఖ మంత్రి ఆడమ్ నిడ్జిల్స్కి ట్విట్టర్ ద్వారా తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం కూలినట్లు తెలుస్తున్నది. సహాయచర్యల కోసం ప్రమాద స్థలానికి నాలుగు హెలికాప్టర్లు, 10 అంబులెన్సులను పంపించామని అధికారులు తెలిపారు.

సీల్డ్‌కవర్‌లో వివరాలివ్వండి..

- వివేకా హత్య కేసులో చార్జిషీటు, పోలీసు రికార్డులు సమర్పించాలి : సీబీఐని ఆదేశించిన సుప్రీంకోర్టు
- అవినాష్ బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



మాజీ మంత్రి వైఎస్ వివేకా నంద రెడ్డి హత్య కేసులో తన చార్జిషీటు, పోలీసు రికార్డులను సమర్పించాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. వివేకా హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీత నర్రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం విచారించింది. సునీత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సీబీఐని ఆదేశించింది. నర్రెడ్డి సునీతా తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, న్యాయవాది జెసల్ వాహి వాదనలు వినిపిస్తూ విచారణకు హాజరుకావాలని పదే పదే నోటీసులు ఇచ్చినప్పటికీ అవినాశ్ రెడ్డి సీబీఐ విచారణలో చేరేందుకు నిరాకరించారని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు "మినీ ట్రయల్" నిర్వహించిందని, ప్రాసిక్యూషన్ కేసు మెరిట్‌లపై "సీబీఐ సేకరించిన సాక్ష్యాలను పట్టించుకోకుండా" అవినాశ్ రెడ్డి కథనాన్ని "వాస్తవంగా అంగీకరిస్తూ" వ్యాఖ్యలు చేసిందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని ఆయన వాదించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ బెయిల్ పిటిషన్‌ను విచారిస్తున్నప్పుడు కేసు మెరిట్‌లను చర్చించలేమని స్పష్టం చేసింది. "ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని మేము కోరుకుంటున్నాము" అని సిద్ధార్థ్ లూథ్రా వాదించారు. పిటిషన్‌లో " అవినాశ్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేయాలని కోరుకుంది. అయితే, సీబీఐ అలా చేయలేకపోయింది. ఎందుకంటే అవినాశ్ రెడ్డి, పెద్ద సంఖ్యలో ఆయన మద్దతుదారులు, గూండాలు ఆస్పత్రి వెలుపల సీబీఐ అధికారులను అడ్డుకున్నారు. ఆయన తల్లి ఆరోగ్య సమస్యల సాకుగా చూపి అరెస్టు కాకుండా ఉండటానికి ఆశ్రయం పొందారు" అని వాదించారు. రాష్ట్ర పోలీసుల సమక్షంలోనే నేరం జరిగిన స్థలాన్ని అవినాశ్ రెడ్డితో పాటు ఇతర నిందితులు ధ్వంసం చేశారని,వివేక గుండెపోటుతో మృతి చెందినట్టు కథనాన్ని ప్రచారం చేశారని సీబీఐ తెలిపిందని సిద్ధార్థ్ లూథ్రా పేర్కొన్నారు. ఈ నేరాన్ని "చల్లని రక్తపు హత్య" అని లూథ్రా అభివర్ణించారు.

సీబీఐ తరపున సీనియర్ న్యాయవాది రంజిత్ కుమార్ వాదనలు వినిపిస్తూ కేసు స్టేటస్ వివరించారు. అనంతరం ధర్మాసనం ఇప్పటికే ఉన్న ఉత్తర్వులు కొనసాగుతాయని పేర్కొంది. వెంటనే సునీత న్యాయవాది సిద్ధార్థ లూథ్రా జోక్యం చేసుకొని ఇప్పటి వరకు సీబీఐ చేసిన దర్యాప్తునకు సంబంధించిన కేసు డైరీ వివరాలను తమకు ఇవ్వాలంటూ కోరారు. దీనిపై ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే అవినాశ్ కేసులో కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని న్యాయస్థానాన్ని సీబీఐ కోరింది. దీంతో రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని, దానితోపాటు చార్జిషీట్, కేసు ఒరిజినల్ ఫైల్‌ను సీల్డ్ కవర్‌లో సమర్పించాలని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత మూడు వారాల్లో రిజాయిండర్‌ను దాఖలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. అలాగే ఈ కేసులు ప్రతివాదులందరికీ నోటీసులు ఇచ్చింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గంగిరెడ్డి, అవినాశ్ బెయిల్ పిటిషన్లు కలిపే వింటామని తెలిపింది. గంగిరెడ్డి బెయిల్ పిటిషన్ వేరుగా వినాలని గంగిరెడ్డి తరపు న్యాయవాది కోరగా.. అవినాశ్ రెడ్డి బెయిల్‌తో పాటు వింటామని సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 11కి వాయిదా పడింది.

టమాటా ధరలు ఆందోళనకరమే : ఆర్బీఐ



న్యూఢిల్లీ : దేశంలో విపరీతంగా పెరుగుతోన్న టమాటా ధరలు ఆందోళన కలిగిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తన మాస బులిటెన్‌లో పేర్కొంది. గత కొన్ని రోజులుగా భారీగా పెరుగుతోన్న టమాటా ధరల వల్ల ద్రవ్యోల్బణం ఎగిసిపడొచ్చని పేర్కొంది. టమాటా ధరల పెరుగుదల నుండి ఇతర వస్తువుల ధరలు హెచ్చు కావడంతో ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం సవాల్‌గా మారొచ్చని పేర్కొంది. సరఫరా చెయిన్‌లను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించింది. జూన్‌లో కిలో టమాటా రూ.40గా పలకగా.. జులై తొలి వారం నుంచి రూ.100 పైకి ఎగిసి.. కొన్ని ప్రాంతాల్లో రూ.200 చేరిన ఘటనలు ఉన్నాయి.

పోర్టర్ ఇంటర్‌సిటీ కోరియర్ సేవలు ప్రారంభం

ముంబయి : దేశంలోనే అతి పెద్ద సాంకేతిక ఆధారిత ఆన్ డిమాండ్ లాజిస్టిక్స్ కంపెనీలలో ఒకటైన పోర్టర్ కొత్తగా ఇంటర్ సిటి కొరియర్ సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. దీంతో దేశం అంతటా వస్తువులు రవాణా చేసే విధానాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. తొలుత హైదరాబాద్ సహా ఎంపిక చేసిన కీలక నగరాల్లో ఇంటి వద్దే పికప్, డోర్ డెలివరీ సేవలు అందించనున్నట్టు వెల్లడించింది. భవిష్యత్తులో ఇతర నగరాలకు విస్తరించనున్నట్లు పేర్కొంది. వినియోగదారులు పోర్టర్ మొబైల్ అప్లికేషన్ ద్వారా వస్తువుల రవాణాకు బుక్ చేసుకోవచ్చని తెలిపింది.

45 రోజుల్లో సహారా డిపాజిటర్లకు రిఫండ్ పోర్టల్‌ను ఆవిష్కరించిన మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ : సహారా గ్రూపునకు చెందిన నాలుగు సంస్థలు అక్రమంగా సమీకరించిన నిధులు ఎట్టకేలకు తిరిగి డిపాజిటర్లకు చెల్లించాలని కేంద్రం నిర్ణయించింది. సహారాలోని నాలుగు కోపరేటివ్ సొసైటీల్లో ప్రజలు దాచుకున్న సొమ్మును 45 రోజుల్లో తిరిగివ్వనున్నట్లు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వెల్లడించారు. దీనికి సంబంధించిన రిఫండ్ పోర్టల్ సీఆర్‌సీఎస్-సహారా రిఫండ్ పోర్టల్‌ను మంగళవారం అమిత్ షా ఆవిష్కరించారు. 2008, 2009 ఏడాదిలో సుబ్రతారాయ్‌కు చెందిన సహారా కోఆపరేటివ్ సొసైటీ, సహరయన్ యునివర్సల్ మల్టీపర్పస్ సొసైటీ, హుమారా ఇండియా క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ, స్టార్స్ మల్టీపర్పస్ కో ఆపరేటివ్ సొసైటీలు నిబంధనలకు విరుద్ధంగా 2.5 కోట్ల మంది వద్ద నుంచి రూ.30,000 కోట్ల మేర డిపాజిట్లను సమీకరించాయి. సహారా గ్రూప్ సంస్థ సెబీ వద్ద డిపాజిట్ చేసిన రూ.24,979 కోట్ల నుంచి రూ.5,000 కోట్లను సహారా గ్రూప్ కో-ఆపరేటివ్ సొసైటీస్ డిపాజిటర్లకు చెల్లించడానికి సుప్రీంకోర్ట్ ఈ ఏడాది మార్చిలో అనుమతిచ్చింది. ఆ మొత్తం సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ ఖాతాలో జమ అయ్యింది. ఈ మొత్తాన్ని రానున్న 9 నెలల్లో మదుపరులకు తిరిగి చెల్లిస్తామని కేంద్రం గత మార్చిలో తెలిపింది. ఈ క్రమంలోనే చెల్లింపులకు కొత్త పోర్టల్‌ను ఏర్పాటు చేశారు. రూ.10వేల వరకు డిపాజిట్లు చేసిన వారికి తొలుత చెల్లింపులు చేయనున్నామని అమిత్ షా తెలిపారు. తొలి దశలో ఈ మొత్తంతో 1.7 కోట్ల డిపాజిటర్లకు చెల్లింపులు చేయొచ్చని పేర్కొన్నారు. రూ.30 వేల వరకు డిపాజిట్ చేసిన వారు 2.5 కోట్ల మంది వరకు ఉన్నారని తెలిపారు. రూ.5వేల కోట్లు ఇచ్చిన తర్వాత మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామమన్నారు. మిగిలిన వారికి చెల్లింపులు చేస్తామన్నారు.


ఫోన్ పేలో నెల వాయిదాల్లో వైద్య బీమా

న్యూఢిల్లీ : ప్రముఖ చెల్లింపుల వేదిక ఫోన్ పే కొత్తగా బీమా సంస్థల భాగస్వామ్యంతో ఫోన్‌పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఇందులో నెలవారి చెల్లింపుల పద్దతిలోనూ వైద్య బీమా పొందడానికి వీలు కల్పించినట్లు ఆ సంస్థ పేర్కొంది. బీమా వినియోగాన్ని మరింత సులభతరం చేయడానికి ఇది దోహదం చేయనుందని పేర్కొంది. రూ.1 కోటి వరకు విలువ చేసే ప్లాన్లు అందుబాటులో ఉంచామని తెలిపింది.

కరూర్ వైశ్యా బ్యాంక్ లాభాల్లో 57 శాతం వృద్ధి

చెన్నయ్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) లాభాలు 57 శాతం పెరిగి రూ.359 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.229 కోట్ల లాభాలు ఆర్జించింది. క్రితం క్యూ1లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 20 శాతం పెరిగి రూ.897 కోట్లుగా చోటు చేసుకుంది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.99 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే సమయం నాటికి 5.28 ఎన్‌పీఏలు నమోదయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు 1.93 శాతం నుంచి 0.59 శాతానికి తగ్గాయి.

టాస్క్‌తో రత్నదీప్ రిటైల్ ఒప్పందం



హైదరాబాద్ : ప్రముఖ రిటైల్ చెయిన్ అయిన రత్నదీప్ తాజాగా తెలంగాణ ప్రభుత్వం, అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఏఐ)తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో కార్మిక శాఖ మంత్రి మల్లా రెడ్డి, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, రత్నదీప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యష్ అగర్వాల్ ఈ ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా చేసుకున్న భాగస్వామ్యంలో భాగంగా "రత్నదీప్ రిటైల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్"ను స్థాపించనునున్నట్టు పేర్కొంది. ఇది రిటైల్ పరిశ్రమలో యువ ఔత్సాహికులకు సమగ్ర నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందిస్తుందని తెలిపింది. వచ్చే ఏడాది కాలంలోనే రిటైల్ రంగంలో 10,000 మందికి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని యష్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రిటైల్ సెంటర్లున్నాయి.

నవతెలంగాణ

ప్రపంచ గమనం

క్రిమియా బ్రిడ్జిపైన ఉక్రెయిన్ దాడి

- రెచ్చిపోయి ప్రతిదాడి చేస్తున్న రష్యా



సోమవారం రాత్రి ఉక్రెయిన్ వాటర్ డ్రోన్లను ఉపయోగించి రష్యను క్రిమియాతో కలుపుతున్న కెర్చ్ బ్రిడ్జ్ పైన దాడి చేసింది. పర్యవసానంగా బ్రిడ్జ్ పైన ఒకవైపు ట్రాపిక్ నిలిచిపోయింది. అంతేకాకుండా 28 మిలిటరీ డ్రోన్లతో క్రిమియాపై చేసిన దాడులను తిప్పికొట్టినట్టు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఇందుకు ప్రతీకారంగా తమ బ్రిడ్జ్ పైన దాడికి ఉపయోగించిన డ్రోన్ల ఒడిస్సా ప్రాంతంలోని తయారీ కేంద్రంపైన రష్యా హై ప్రిసిషన్ మిసైల్లతో దాడి చేసి నాశనం చేసింది. అంతేకాకుండా ఒడిస్సా, నికోలేవ్ ప్రాంతంలోవున్న చమురు నిల్వ కేంద్రాలను నౌకా ఆయుధాలను ఉపయోగించి ధ్వంసం చేసింది.

క్రిమియాను రష్యాతో కలుపుతున్న కెర్చ్ బ్రిడ్జ్ ని 2018లో రష్యా ప్రారంభించింది. ఈ బ్రిడ్జ్ పైన రోడ్డు, రైలు రవాణాకు సదుపాయం ఉంటుంది. 2014లో రష్యా క్రిమియాను స్వాధీనం చేసుకున్న తరువాత ఈ బ్రిడ్జ్ ని నిర్మించారు. సోమవారం సాయంత్రం టీవీలో రష్యా అధ్యక్షుడు వ్లాడీమీర్ పుతిన్ మాట్లాడుతూ తమ బ్రిడ్జ్ మీద జరిగిన క్రూర టెర్రరిస్టు దాడికి రష్యా ప్రతీకారం తీర్చుకుంటుందని ప్రకటించాడు. ఈ దాడిలో సమాంతరంగావున్న రైలు మార్గం దెబ్బతిన లేదు. రోడ్డు ఒకవైపు దెబ్బదిన్నది. కెర్చ్ బ్రిడ్జ్ పైన ఉక్రెయిన్ చేసిన దాడిలో కారులో ప్రయాణం చేస్తున్న దంపతులిరువురూ మరణించారని, వారి 14ఏళ్ళ కూతురు గాయపడిందని ఉక్రెయిన్ సరిహద్దు ప్రాంతంలోని పశ్చిమ రష్యా ప్రాంతమైన బెల్గోరాడ్ గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ ఒక టెలిగ్రామ్ ప్రకటనలో పేర్కొన్నాడు. అమెరికా, బ్రిటన్ ల ప్రత్యక్ష ప్రమేయంతో ఈ దాడి జరిగిందని రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించింది.

గత సంవత్సరంలో కూడా కెర్చ్ బ్రిడ్జ్ పైన పెద్ద ఎత్తున్న దాడి జరిగింది. ఆ దాడి తరువాత 2022 అక్టోబర్ లో ఈ బ్రిడ్జ్ ని ఒకవైపు మూసివేశారు. ఆ తరువాత తిరిగి ఫిబ్రవరిలో కెర్చి బ్రిడ్జ్‌ని పూర్తిగా తెరిచారు.

దివాళా అంచున 50దేశాలు!



అభివృద్ధి చెందుతున్న దేశాల రుణభార దీనగాథను గురించి భారతదేశంలో జరుగుతున్న జి-20 దేశాల మంత్రుల సమావేశంలో ఐక్యరాజ్య సమితి డెవలప్మెంట్ ప్రోగ్రాం(యుఎన్ డిపి) వివరించింది. గతవారంలో ప్రపంచంలోని సగం దేశాలు ప్రభుత్వ రుణభారంతో ప్రమాదంలో పడ్డాయని ఐక్యరాజ్య సమితి ఒక నివేదికలో పేర్కొంది.

గుజరాత్ రాజధాని గాంధీనగర్ లో జరిగిన జి-20 దేశాల ప్రతినిధుల సమావేశంలో వర్ధమాన దేశాల రుణభారంపై చేసిన చర్చలో ఎటువంటి పురోగతి లేదని అసోషియేటెడ్ ప్రెస్ రిపోర్ట్ చేసింది. 2023 జులై వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల రుణభారాన్ని పున్ణనిర్మించటంపైన ఆశించిన పురోగతి లేదని, ఇది ఆందోళన కలిగించే విషయమని యుఎన్ డిపి అడ్మినిస్ట్రేటర్ అచిమ్ స్టైనర్ రాయిటర్స్ కి చెప్పాడు.

రుణభారాన్ని తగ్గించుకునే అవకాశంలేక 52దేశాలు దివాళా దిశగా పయనిస్తున్నాయని గతవారం ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటెర్రెస్ హెచ్చరించాడు. పెరుగుతున్న రుణ సమస్యపట్ల వాణిజ్యం, అభివృద్ధిపైన ఐక్యరాజ్య సమితి సమావేశం(యుఎన్ సి టి ఏడి) నివేదికలోని విషయాలను గురించి ఆయన మాట్లాడాడు. 330కోట్లమంది ప్రజలు నివసిస్తున్న దేశాలు తాము ఆరోగ్యంపైన లేక విద్యపైన చేస్తున్న వ్యయం కంటే చేసిన అప్పులపైన కడుతున్న వడ్డీ ఎక్కువగా ఉందని గ్యుటెర్రెస్ అన్నాడు. 'ఇది వ్యవస్థ ప్రమాదంలో పడటంకంటే ఎక్కువ. ఇది వ్యవస్థా వైఫల్యం' అని ఆయన అన్నాడు.

అఎన్ సిటిఏడి ప్రకారం కనీసం 19వర్ధమాన దేశాలు తాము విద్యమీద చేస్తున్న వ్యయం కంటే వడ్డీ ఎక్కువగా కడుతున్నాయి. మరో 45 దేశాలు ఆరోగ్య సంరక్షణ మీద చేసే వ్యయం కంటే వడ్డీ మీద ఎక్కువగా వ్యయం చేస్తున్నాయి. సదరు ఐక్యరాజ్య సమితి ఏజన్సీ ప్రకారం ప్రపంచం లో 40శాతం ఆందోళనకర స్థాయిలో అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అంతర్జాతీయ ఫైనాన్షియల్ వ్యవస్థలోనే అంతర్లీనంగా అసమానత్వం ఉండటం, అది వర్ధమాన దేశాలపైన అసమంగా భారం కావటం అన్నింటికంటే ఆందోళన కలిగించే అంశమని అఎన్ సిటిఏడి పేర్కొంది.

ఆఫ్రికా దేశాలు కడుతున్న వడ్డీ అమెరికా కంటే నాలుగు రెట్లు, సంపన్న ఐరోపా దేశాలకంటే ఎనిమిది రెట్లు ఎక్కువగా ఉంది. గత దశాబ్దంలో 47శాతంగావున్న ప్రయివేటు రుణ దాతలు నేడు 62శాతానికి పెరగటంవల్ల ఈ రుణాలను పున్ణనిర్మించటం కష్టంగా మారింది. 2022లో ప్రపంచంలోని ప్రభుత్వాల రుణం ఎన్నడూలేనంతగా 92ట్రిల్లియన్ డాలర్లుగా ఉంది. ఇది 2000సంవత్సరంతో పోల్చినప్పుడు ఐదు రెట్లు పెరిగింది. కోవిడ్-19 మహమ్మారి, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు పెరగటమే దీనికి కారణమని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. ప్రపంచ జనాభాలో 20శాతం లేక 165కోట్ల ప్రజలు రోజుకు 3.65డాలర్ల (292 రూపాయల) కంటే తక్కువ ఆదాయంతో బ్రతుకుతున్నారనే వాస్తవం ఆందోళన కలిగించే అంశమని ఐక్యరాజ్యసమితి తన ఆవేదనను వెలిబుచ్చింది.

సామ్రాజ్యవాద ధోరణిని ఖండించే మార్పు రావాలి !

బ్రస్సెల్స్ : బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ప్రజా సదస్సు (పీపుల్స్ సమ్మిట్) మంగళవారం ముగిసింది. లాటిన్ అమెరికా, యూరప్‌లకు చెందిన సామాజిక ఉద్యమాలు, ప్రగతిశీల శక్తులు ఈ సదస్సులో పాల్గొన్నాయి. ఒకపక్క సెలాక్, ఇయు దేశాల ప్రభుత్వాధినేతల మూడవ సమావేశం జరుగుతున్న సమయంలోనే మరోపక్క ఈ సామాజిక సదస్సు కూడా జరిగింది. సదస్సు చివరి రోజైన మంగళవారం జరిగిన చర్చలకు బ్రస్సెల్స్‌కి చెందిన ఫ్రీ యూనివర్శిటీ ఆతిధ్యమిచ్చింది. కొత్త కొత్త రూపాల్లో తలెత్తుతున్న యుద్ధం, నిరసన తెలిపే హక్కులపై చర్చలు జరిగాయి. ముగింపు సమావేశంలో తుది డిక్లరేషన్‌ను చదివి వినిపించారు.

రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాలి

- కేంద్ర మంత్రికి బీఆర్ఎస్ లోక్‌సభాపక్షనేత నామా నాగేశ్వరరావు లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డోర్నకల్ - మిర్యాలగూడ బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ అలైన్‌మెంట్‌ను మార్చాలని బీఆర్ఎస్ లోక్‌సభాపక్షనేత నామా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారంనాడాయన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు లేఖ రాసారు. ప్రతిపాదిత అలైన్‌మెంట్ వల్ల ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలు, రైతులకు తీవ్ర ఇబ్బంది, నష్టదాయకంగా ఉంటుందని ఆ లేఖలో పేర్కొన్నారు. దీనికి బదులు మోటమర్రి - విష్ణుపురం మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ప్రతిపాదిత డోర్నకల్ - మిర్యాలగూడ కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ వల్ల ఖమ్మం రూరల్ మండలం జాన్‌బాద్ తండా, బోడా వీరతండా, దారేడు, గుండాల తండా, గుడూరుపాడు, ఎం. వెంకటాయపాలెం, అరేకోడు, అరేంపుల, బారుగూడెం, పొన్నెకల్, మద్దులపల్లి, తెల్దారుపల్లి, ముదిగొండ మండలం లక్ష్మీగూడెం, మేడేపల్లి, ధనియాగూడెం, కట్టకూర్, నేలకొండపల్లి మండలం అరేగూడెం, ఆచర్లగూడెం, కోనాయిగూడెం, నేలకొండపల్లి, బోదులబండ, పైనంపల్లి గ్రామాలు ప్రభావితం అవుతాయని వివరించారు. కోట్ల రూపాయలు విలువైన భూములు, పేదల గహాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, ప్లాట్లు కోల్పోయి, ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు.

ఉమెన్‌చాందీ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

అమరావతి : కేరళ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉమెన్‌చాందీ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు.

తగ్గిన దుస్తుల ఎగుమతులు

ఆర్థిక ఇబ్బందులతో నూలు మిల్లులు సతమతం





న్యూఢిల్లీ : దేశం నుంచి వస్త్రాలు, దుస్తుల ఎగుమతులు తగ్గిపోయాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో 11.3 శాతం మేర తగ్గుదల కన్పించింది. అనేక మిల్లులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండడమే దీనికి కారణం. తగినంత డిమాండ్ లేకపోవడంతో దక్షిణాదిన కూడా పలు మిల్లులు ఉత్పత్తిని నిలిపివేశాయి. నూలు, బట్టలు, చేనేత ఉత్పత్తుల ఎగుమతులు 1.21శాతం మేర పడిపోయాయి. చేతి పనితో చేసే ఉత్పత్తుల రవాణా కూడా 17.22 శాతం తగ్గింది. జౌళి ఉత్పత్తులు 26.72 శాతం, కార్పెట్ల ఉత్పత్తి 15.43 శాతం తగ్గిందని భారత వస్త్ర పరిశ్రమ సమాఖ్య (సీఐటీఐ) తెలిపింది. గత సంవత్సరం జూన్‌లో 1,736 మిలియన్ డాలర్ల విలువ కలిగిన వస్త్రాలు ఎగుమతి కాగా ఈ సంవత్సరం అదే నెలలో 1,624 మిలియన్ డాలర్ల విలువైన వస్త్రాల ఎగుమతి మాత్రమే జరిగింది. అదే దుస్తుల ఎగుమతి విషయానికి వస్తే 1,501 మిలియన్ డాలర్ల నుండి 1,248 మిలియన్ డాలర్లకు తగ్గింది. రాబోయే రెండు నెలల్లో నూలు ఉత్పత్తుల ఎగుమతులు పెరుగుతాయని నూలు ఎగుమతుల అభివృద్ధి మండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిద్ధార్థ రాజగోపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇదిలావుండగా తమిళనాడులోని చిన్న చిన్న వస్త్ర మిల్లులు తగిన డిమాండ్ లేకపోవడంతో ఉత్పత్తిని నిలిపివేశాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలలో మాంద్యం కారణంగా వస్త్రాలు, దుస్తుల ఎగుమతులపై ప్రభావం పడిందని సీఐటీఐ అధ్యక్షుడు టి.రాజ్‌కుమార్ తెలిపారు. ఎగుమతి చేయాల్సిన నూలు దేశీయ మార్కెట్‌లో ప్రవేశించిందని, ఇప్పటికే దేశంలో అవసరమైన దాని కంటే ఎక్కువ సరుకు ఉన్నదని ఆయన వివరించారు. 3 శాతం నుంచి 6 శాతం వరకూ లాభాలు రావాల్సిన పరిశ్రమ ఇప్పుడు 5 శాతం నుంచి 10 శాతం వరకూ నష్టాలలో కూరుకుపోయిందని చెప్పారు. మిల్లులన్నీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, గత రెండు నెలల కాలంలో పరిస్థితి మరింత దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటే భారత వస్త్ర పరిశ్రమకు తక్షణమే ఊరట లభిస్తుందని దక్షిణభారత మిల్లుల సంఘం ఛైర్మన్ రవి శామ్ అభిప్రాయపడ్డారు. కాగా పత్తి దిగుమతులపై ప్రస్తుతం విధిస్తున్న 11% సుంకాన్ని తొలగించాలని, రుణాల చెల్లింపుపై మారటోరియం విధించాలని పరిశ్రమ కోరుతోంది.

టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పోటీ

- నాకు సీఎం పదవి ముఖ్యం కాదు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశ ఉందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఎన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు మంగళవారం ఢిల్లీ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని స్పష్టం చేశారు. కూటమిలో ముఖ్యమంత్రి ఎవరన్నది ఎన్నికల ఫలితాల బలాబలాలను బట్టి నిర్ణయిస్తామని అన్నారు. తమకు అండగా నిలిచేవారు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో విచ్చల విడిగా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఉద్యోగాలు లేవని, ఉద్యోగులకు 1న జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. డేటా చౌర్యం జరుగుతోందని ఆరోపించారు.

రోజుకి రూ.160 జీతం ఇచ్చి పెట్టుకున్న ప్రయివేటు వ్యక్తులతో ప్రజల డేటా అంతా చౌర్యం చేస్తున్నారని విమర్శించారు. ఆధార్, వేలిముద్రలు, ఐరిష్ డేటా అంతా తెలంగాణలో నిక్షిప్తం చేస్తున్నారన్నారు.

ఈ ప్రజా వ్యతిరేకతను ఎదురించే వారు కావాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అందుకే జనసేనకు ఏపీలో ప్రజల నుంచి మద్దతు వస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారన్నారు. మీడియాలో కనిపిస్తున్న దానికి వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని చెప్పారు. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించే పరిస్థితి లేదన్నారు. తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రం పది శాతం వడ్డీతో రుణాలు తీసుకొచ్చి రాష్ట్ర సొమ్మును ధారాదత్తం చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

20న ఓయూలో 'ఇన్‌స్పైర్-2023'

- సివిల్ సర్వీసెస్ విజేతలతో ముఖాముఖి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కుటుంబ నేపథ్యం ఏదైనా పట్టుదల, వ్యూహం ఉంటే సివిల్ సర్వీసెస్ సాధించడం సాధ్యమేనని నిరూపించిన సివిల్ సర్వీసెస్-2022 విజేతలతో ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) సహకారంతో బీసీ సంక్షేమ శాఖ టీఎస్‌బీసీ స్టడీసర్కిల్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ మేరకు ఆ స్టడీసర్కిల్ డైరెక్టర్ డి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 20న 'ఇన్‌స్పైర్-2023' పేరుతో ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ముఖ్యఅతిథిగా, ఓయూ వీసీ డి రవీందర్ గౌరవ అతిథిగా హాజరవుతారని తెలిపారు. సివిల్స్ సాధించే క్రమంలో ఎదురైన అనుభవాలను ఈ సందర్భంగా వారు విద్యార్థులతో పంచుకుంటారని పేర్కొన్నారు. పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న వారందరితోపాటు ఓయూ విద్యార్థులంతా వినియోగించుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు బీసీ స్టడీసర్కిల్ అండగా ఉంటుందని తెలిపారు. వారి కోసం సివిల్ సర్వీసెస్ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయని వివరించారు.

బీఆర్ఎస్‌కు హైకోర్టు నోటీసు

- కోకాపేట భూమి కేటాయింపుపై

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటలోని 11 ఎకరాలను బీఆర్ఎస్‌కు కేటాయించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలంటూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, హెచ్ఎండీఏ, బీఆర్ఎస్ పార్టీలకు నోటీసులు జారీ చేసింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ నామారపు రాజేశ్వర్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. భూమి కేటాయింపు ఏకపక్షంగా జరిగిందనీ, ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా తక్కువ ధరకు భూమి ఇచ్చిందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిల్ తరపు లాయర్ వాదిస్తూ, భూమి కేటాయింపు జీవో బయటకు రాలేదన్నారు. ఎకరం ధర రూ.3.4 కోట్లుగా ప్రభుత్వం నిర్ణయించి అధికార పార్టీకి 11 ఎకరాలిచ్చిందన్నారు. ఆ భూమి మొత్తం విలువ 500 కోట్ల వరకు ఉంటుందన్నారు. కౌంటర్ దాఖలుకు సమయం కావాలని ప్రభుత్వం కోరింది. దీంతో విచారణను ఆగస్టుకు వాయిదా వేసిన హైకోర్టు, ఈలోగా ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలంది. జీవోను ఎందుకు బయట పెట్టలేదని ప్రభుత్వాన్ని అడిగింది. ఈ వ్యవహారం ప్రభుత్వం వద్దనే ఉందనీ, ఊహాజనిత లెక్కలతో పిటిషనర్ వాదిస్తున్నారని ప్రభుత్వం జవాబు చెప్పింది. జీవో బయటకు రాలేదుగానీ, పార్టీ ఆఫీసు కట్టేందుకు భూమిపూజ కూడా జరిగిందని పిటిషనర్ లాయర్ చెప్పారు. విచారణ ఆగస్టు మూడో వారానికి వాయిదా పడింది.



పొంగులేటి కుటుంబం 30 గుంటల స్థలంపై సర్వే రిపోర్టు ఇవ్వండి

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో మాజీ ఎంపీ పొంగులేటి కుటుంబానికి చెందిన 30 గుంటల స్థలాన్ని సర్వే చేయాలని అధికారులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేసిన కేసులో హైకోర్టు స్పందించింది. తదుపరి విచారణ నాటికి సర్వే రిపోర్టు అందజేయాలంది. ఆ స్థలం విషయంలో స్టేటస్‌కో (యథాతథస్థితి) అమలు చేయాలంది. ఈ మేరకు అధికారులకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి మంగళవారం ఆదేశాలిచ్చారు. తమ కుటుంబానికి చెందిన 30 గుంటల స్థలాన్ని ప్రభుత్వం తీసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డి హైకోర్టులో రిట్ వేశారు. స్టేటస్ కో ఆర్డర్ ఇచ్చిన హైకోర్టు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలంది. విచారణను ఆగస్టుకు వాయిదా వేసింది.

ఏజెన్సీ ఏరియాల్లో అన్ని పదవులు స్థానిక గిరిజనులకే ఇవ్వాలి హైకోర్టులో పిల్ దాఖలు

ఏజెన్సీ ఏరియాల్లో అన్ని పదవులు స్థానిక గిరిజనులకే చెందుతాయని పేర్కొంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. లంబాడి హక్కుల పోరాట సమితి నగర భేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా దేవనాయక్ వేసిన పిల్‌ను మంగళవారం యాక్టింగ్ చీఫ్ జస్టిస్ అభినంద్ కుమార్ సావిలి, జస్టిస్ నామవరపు రాజేశ్వర్వర్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సహకార సంఘాల డైరెక్టర్, ఛైర్మన్, నీటి సంఘాల పదవులన్నీ స్థానిక గిరిజనులకే ఇవ్వాలని గిరిజన సలహా మండలి సిఫార్సుల్ని అమలు జరిగేలా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ వాదించారు. కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. విచారణను ఆగస్టుకి వాయిదా వేసింది.

డిపిటి 3 వ్యాక్సినేషన్‌లో భారత్ ఆల్‌టైమ్ రికార్డు

- డబ్ల్యూహెచ్ఓ అభినందనలు

న్యూఢిల్లీ : డిఫ్తీరియా, పెర్టుసిస్, టెటానస్ వ్యాక్సిన్ల మూడో డోసు (డిపిటి 3) వ్యాక్సినేషన్‌లో భారత్ కొత్త రికార్డు నమోదు చేసింది. గత ఏడాది 2022లో ఈ వ్యాక్సినేషన్ కవరేజ్ 93 శాతానికి పెరిగింది. 2019లో నమోదు చేసిన రికార్డు 91 శాతం కవరేజ్‌ను ఇది అధిగమించింది. 2022 జాతీయ ఇమ్యునైజేషన్ కవరేజీని మంగళవారం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), యూనిసెఫ్‌లు విడుదల చేసింది. మొత్తంగా ఆగ్నేసియా ప్రాంతంలో డిపిటి3 కవరేజ్ రేటు 91 శాతంగా నమోదయింది. వ్యాక్సినేషన్ కవరేజ్ కరోనా మహమ్మారి ముందు స్థాయికి చేరుకోవడంపై హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యంగా భారత్, ఇండోనేషియాలకు అభినందనలు తెలిపింది. ఈ ప్రాంతంలో డిపిడి డోసు ఒక్కటి కూడా తీసుకొని చిన్నారుల సంఖ్య 2021లో 4.6 మిలియన్లగా ఉండగా, 2022లో ఈ సంఖ్య సగానికి అంటే 2.3 మిలియన్లకు తగ్గడంపై భారత్, ఇండోనేషియాల కృషి ఎంతో ఉందని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. డబ్ల్యూహెచ్ఓ ఆగ్నేయాసియా ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్ సింగ్ ఈ విషయంపై మాట్లాడుతూ భూమి మీదకు వచ్చే ప్రతీ బిడ్డ సాధారణ రోగనిరోధకతతో ఉండి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించబడాలని అన్నారు. ఇండోనేషియాలో డిపిడి3 వ్యాక్సినేషన్ కవరేజ్ 2022లో 85 శాతంగా నమోదయిందని చెప్పారు.

కారు దిగనున్న తీగల కృష్ణారెడ్డి?

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి కారు దిగనున్నారు. బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్న తీగల కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం కొద్దికాలంగా జరుగుతున్నది. మంగళవారం హైదరాబాద్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డితో తీగల భేటీ అయినట్టు సమాచారం. త్వరలో ఆయన, తమ కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్ గూటికి చేరనున్నారని తెలిసింది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో తీగల కష్ణారెడ్డి కోడలు అనితారెడ్డి మహేశ్వరం జడ్పీటీసీగా గెలిచి రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ అయ్యారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తీగల కష్ణారెడ్డి ఇద్దరూ బీఆర్ఎస్ తరుపున మహేశ్వరం నియోజకవర్గం నుంచే ఉండటంతో వీరి మధ్య ఆధిపత్య పోరు నెలకొంది. ఈ క్రమంలో పార్టీలో తనకు ప్రాధాన్యత తగ్గుతూ వస్తోందని తీగల అసంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి టికెట్ వస్తుందో, లేదో అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

పలురైల్వే స్టేషన్లలో ఆగనున్న ముఖ్యమైన రైళ్లు

పెండింగ్‌లో ఉన్న రిక్వెస్ట్‌లకు రైల్వే శాఖ అంగీకారం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సూదూర ప్రాంతాలకు వెళ్లే పలు ముఖ్యమైన రైళ్లను తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ముఖ్యమైన స్టేషన్లలో ఆపాలంటూ దీర్ఘకాలంగా తెలంగాణతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేస్తున్న డిమాండ్లపై కేంద్రమంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి చేసిన సూచనకు రైల్వే మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించింది. రైల్వే మంత్రి అశ్విణీవైష్ణవ్ సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చించిన తర్వాత ఈ నిర్ణయాన్ని రైల్వే శాఖ వెల్లడించింది. తెలంగాణలో బెల్లంపల్లి, సిర్పూర్-కాగజ్‌నగర్, మహబూబ్‌నగర్, షాద్‌నగర్, గద్వాల్ రైల్వే స్టేషన్లలో, ఆంధ్రపదేశ్‌లోని పిడుగురాళ్ల, నడికుడి, సత్తెనపల్లి, డోర్నకల్, బొబ్బిలి, దువ్వాడ, పీలేరు స్టేషన్లలో వివిధ రైళ్లను ఆపనున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. ఈ మార్పులు త్వరలోనే అమల్లోకి రానున్నాయి.

నిరుద్యోగులను మోసగించిన బీజేపీ

- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామనీ, నిరుద్యోగ భతిగా రూ.9,000 చెల్లిస్తామని హామీనిచ్చిన బీజేపీ నిరుద్యోగులను మోసం చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. మంగళవారం హైదరాబాద్ లిబర్టీలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో యువజన విభాగం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ చెప్పిన అచ్ఛేదిన్ రానే రావనీ, నిరుద్యోగం, నిత్యావసర ధరలు అమాంతం పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆప్ నిజాయితీ, ప్రత్యామ్నాయ రాజకీయాల ఆలోచనలను ఇంటింటికి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆప్ యువజన విభాగం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. సర్దార్ రణధీర్ సింగ్ రానా నూతన అధ్యక్షులుగా, ఆకుల సంతోష్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి ప్రభుత్వ పరిశోధనల వివరాలు

- ఎన్ఆర్ఎఫ్ బిల్లుపై ఎఐపిఎస్ఎన్ ఆందోళన
- సమగ్ర అంచనాకై స్థాయీ సంఘానికి నివేదించాలని సూచన

ఢిల్లీ : నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) బిల్లు-2023పై ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ (ఎఐపిఎస్ఎన్) ఆందోళన వ్యక్తం చేసింది. సమగ్ర అంచనా కోసం ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్ స్థాయీ సంఘానికి (ఎస్ అండ్ టి, పర్యావరణం, అడవులు) పంపాలని ఎఐపిఎస్ఎన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. ఎన్ఆర్ఎఫ్ బిల్లు 2023ను కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదించింది. త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం కోసం బిల్లును ప్రవేశపెట్టనుంది. సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బోర్డ్ (ఎస్ఇఆర్‌బి) చట్టం-2008 స్థానంలో ఈ ఎన్ఆర్ఎఫ్ బిల్లును కేంద్రం తీసుకుని రానుంది. ఎన్ఆర్ఎఫ్ బిల్లుపై ఎఐపిఎస్ఎన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఎఐపిఎస్ఎన్ అనేది 25 రాష్ట్రాల్లో పనిచేసే 40 ప్రజా సైన్స్ సంఘాల ఐక్యవేదిక. పబ్లిక్ ఫండింగ్, కార్పొరేట్లు, దాతృత్వ సంస్థలు, అంతర్జాతీయ సహకారంపై అధారపడే ఒక సంస్థను స్థాపించడమే లక్ష్యంగా కేంద్రం ఈ బిల్లును తీసుకుని వచ్చిందని ఎఐపిఎస్ఎన్ విమర్శించింది. ఎన్ఆర్ఎఫ్ బిల్లు ప్రకారం కొత్తగా ఏర్పాటు చేసే సంస్థకు ప్రభుత్వం నుంచి 28 శాతం నిధులు మాత్రమే వస్తాయని, మిగిలిన 72 శాతం నిధులు ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల నుంచి లభ్యమవుతాయని, కాబట్టి ఇటువంటి సంస్థ నిర్మాణంతో ప్రభుత్వ పరిశోధనలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళతాయని ఎఐపిఎస్ఎన్ తన వాదన వినిపించింది.

ఈ నేపథ్యంలో ఎన్ఆర్ఎఫ్ బిల్లును పున్ణపరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరింది. అలాగే, ఈ బిల్లును సమగ్ర అంచనా కోసం ఎస్ అండ్ టి, పర్యావరణం, అటవీ శాఖకు చెందిన పార్లమెంట్ స్థాయీ సంఘానికి పంపాలని కోరింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సైన్స్ సంస్థల ప్రతినిధులు బిల్లుపై తమ అభిప్రాయాలను అందచేయాలని కోరింది.

ప్రపంచంలో ఇతర దేశాలతో పోల్చితే పరిశోధన-అభివృద్ధిపై భారతదేశం పెట్టే ఖర్చు చాలా తక్కువగా ఉందని ఎఐపిఎస్ఎన్ గుర్తుచేసింది. 2022లో పరిశోధన-అభివృద్ధి కోసం దేశ జిడిపిలో కేవలం 0.65 శాతాన్ని మాత్రమే కేంద్రం కేటాయించింది. ఈ సంఖ్య ప్రపంచ సగటు 1.8 శాతం కంటే చాలా తక్కువగా ఉందని తెలిపింది. అమెరికా (2.9 శాతం), చైనా (2.2 శాతం), ఇజ్రాయల్ (4.9 శాతం) వంటి దేశాల కంటే చాలా తక్కువగా ఉందని తెలిపింది. దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో పరిశోధనలు చాలా తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. భారతదేశంలో ఉన్న దాదాపు 40,000 ఉన్నత విద్యా సంస్థలలో కేవలం 1% మాత్రమే పరిశోధనల్లో చురుకుగా పాల్గొంటున్నాయని తెలిపింది. ఈ పరిస్థితిని పరిష్కరించడానికి గానూ, శాశ్వత పోస్టుల కోసం సరైన అర్హత కలిగిన ఉపాధ్యాయులు, పరిశోధకులను నియమించడం ద్వారా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని ఎఐపిఎస్ఎన్ తెలిపింది. టెక్నాలజీలో భారత్ స్వావలంబన సాధించడానికి, గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా మారడానికి పరిశోధనలు- అభివృద్ధి రంగంలో తగినన్ని పెట్టుబడులు చాలా కీలకమని తెలిపింది. ప్రభుత్వం సరైన రీతిలో పెట్టుబడులు పెట్టాలని ఎఐపిఎస్ఎన్ డిమాండ్ చేసింది.